RNI.No.TELTEL/2013/52694

Estd.: 2000

www.voodayam.com /voodayam /Voodayam




# వుదయం

Simultaneously published from Adilabad, Hyderabad, Khammam, Karimnagar,Guntur & Warangal

**రిపోర్టర్లు కావలెను...**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో
వుదయం తెలుగు దిన పత్రికకు రిపోర్టర్లుగా
పని చేయుటకు ఆసక్తిగల,
అనుభవజ్ఞులైన అభ్యర్థులు కావలెను.

- సిరికొండ అగస్టిన్
BA. L.L.B., M.C.J.
వుదయం ఎడిటర్

సెల్: 9247698676

సంపుటి : 13 | సంచిక : 160 | ఆదిలాబాద్ | శుక్రవారం, అక్టోబర్ 17, 2025 | VOODAYAM Telugu Daily | వెల : రూ. 3.00 | పేజీలు : 12



# ఎస్.పీ.సీ.ఏ లోగో, వెబ్‌సైట్‌ను ఆవిష్కరించిన సీఎం

హైదరాబాద్,అక్టోబర్ 16 (వుదయం ప్రతినిధి): సచివాలయంలో "తెలంగాణ స్టేట్ పోలీస్ కంప్లైంట్స్ అథారిటీ (ఎస్.పీ.సీ.ఏ)" వెబ్ సైట్, లోగోను ఆవిష్కరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. హాజరైన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ శివధర్ రెడ్డి, హెూం శాఖ స్పెషల్ సీఎస్ సీవీ ఆనంద్, సీజీజీ డీజీ రవి గుప్త, ఇంటలిజెన్స్ ఏడీజీ విజయ్ కుమార్, ఎస్.పీ.సీ.ఏ.చైర్మన్ రిటైర్డ్ జస్టిస్ శివ శంకర్ రావు, సభ్యులు, ఉన్నతాధికారులు.



# సదర్ సమ్మేళనానికి రండి..

## సీఎం రేవంత్‌ను ఆహ్వానించిన ఉత్సవ కమిటీ

సదర్ సమ్మేళనానికి రావాలంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని శ్రీకృష్ణ సదర్ సమ్మేళన్ ఉత్సవ కమిటీ ప్రతినిధులు ఆహ్వానించారు. మంత్రి పొన్నం ప్రభాకర్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, ఉత్సవ కమిటీ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.
ఈ నెల 19 న ఎన్టీఆర్ స్టేడియంలో సదర్ సమ్మేళన్ నిర్వహించనున్నారు.



# ప్రధాని కర్నూలు సభ 'సూపర్' సక్సెస్

కర్నూలు: కర్నూలు శివారులోని నన్నూరు వద్ద 'సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్' పేరుతో ఏర్పాటు చేసిన బహిరంగసభ 'సూపర్' సక్సెస్ అయింది. వివిధ ప్రాంతాల నుంచి భారీగా తరలివచ్చిన కూటమి కార్యకర్తలతో కర్నూలు నగరం జనసంద్రంగా మారింది. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ఐటీ మంత్రి నారా లోకేశ్ తదితరులు హాజరయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల నిర్మించిన, నిర్మించబోతున్న రూ.13,429 కోట్ల విలువైన ప్రాజెక్టులకు ప్రధాని మోదీ వర్చువల్‌గా ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు.

# బీసీ రిజర్వేషన్లపై బీజేపీ నాటకాలు

- ఆర్డినెన్సును అడ్డుకుంటూ రేపటి బంద్‌కు మద్దతా?
- ఆ పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడితేనే మేం బంద్‌లో పాల్గొంటాం
- నేడు చలో రాజ్‌భవన్ నిర్వహిస్తాం
- సీపీఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ వెల్లడి




హైదరాబాద్ : బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నాటకమాడుతున్నదని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ విమర్శించారు. ఒకవైపు కేంద్రంలో బీసీ రిజర్వేషన్ల బిల్లును, ఆర్డినెన్స్‌ను అడ్డుకుంటూ ఇంకోవైపు రాష్ట్రంలో ఈనెల 18న బీసీ జేఏసీ రాష్ట్ర బంద్‌కు బీజేపీ మద్దతు ఇచ్చిందని అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేసే పూర్తి బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తీరుకు వ్యతిరేకంగా పోరాడితేనే ఈనెల 18న బీసీ జేఏసీ తలపెట్టిన రాష్ట్రబంద్‌లో పాల్గంటామనీ, లేదంటే స్వతంత్రంగా ఉద్యమిస్తామని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిగే ఈ పోరాటంలో బీసీ సంఘాలు, అభ్యుదయవాదులు, ప్రజాతంత్రవాదులు భాగస్వాములు కావాలని కోరారు. బీసీ రిజర్వేషన్లపై కేంద్ర ప్రభుత్వ తీరుకు నిరసనగా శుక్రవారం చలో రాజ్‌భవన్ కార్యక్రమాన్ని చేపడుతున్నామని ఆయన పిలుపునిచ్చారు. గురువారం హైదరాబాద్‌లోని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యాలయం ఎంబీ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వం కులగణన చేసిందన్నారు. అసెంబ్లీలో అన్ని రాజకీయ పార్టీల మద్దతుతో ఏకగ్రీవంగా ఆమోదించి బిల్లును కేంద్ర ప్రభుత్వానికి పంపించిందని వివరించారు. ఆర్నెల్లైనా ఆమోదించలేదని చెప్పారు. రాష్ట్ర మంత్రివర్గం ఆర్డినెన్స్‌ను ఆమోదించి గవర్నర్‌కు పంపిస్తే దాన్ని కూడా కేంద్రానికి పంపించారని గుర్తు చేశారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లకు సంబంధించి జీవో నెంబర్ తొమ్మిదిని విడుదల చేసిందన్నారు. ఆ జీవోపై హైకోర్టు స్టే విధించిందని చెప్పారు. ఆ స్టేను సవాల్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టును ఆశ్రయిస్తే ఆ పిటిషన్‌ను తిరస్కరించిందని వివరించారు. పాత రిజర్వేషన్ల ప్రకారమే స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించుకోవాలంటూ సూచించిందని అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే పూర్తి బాధ్యత కేంద్ర ప్రభుత్వంపైనే ఉందన్నారు. ఈనెల 18న బీసీ జేఏసీ రాష్ట్ర బంద్‌కు పిలుపునిచ్చిందనీ, అన్ని రాజకీయ పార్టీల మద్దతునూ కోరిందని చెప్పారు. ఈ బంద్‌కు బీజేపీ కూడా మద్దతు ప్రకటించిందని గుర్తు చేశారు. కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉందనీ, బీసీ రిజర్వేషన్లను అమలు చేయాల్సిన బాధ్యత ఆ పార్టీపైనే ఉందని అన్నారు. కాంగ్రెస్ కూడా బంద్‌కు మద్దతు ఇచ్చిందన్నారు. ఇప్పుడు రాష్ట్రబంద్ ఎవరికి వ్యతిరేకంగా జరుగుతున్నదని ప్రశ్నించారు. రాష్ట్రంలో బీజేపీకి ఎనిమిది మంది ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రులు, ఎనిమిది మంది ఎమ్మెల్యేలు, ముగ్గురు ఎమ్మెల్సీలున్నారని వివరించారు. బీసీ రిజర్వేషన్లను అడ్డుకుంటున్న కేంద్ర ప్రభుత్వాన్ని బీజేపీ ప్రజాప్రతినిధులు అడుగుతారా? అని ప్రశ్నించారు. బీసీ జేఏసీ నేతలు ఆలోచించాలనీ, కేంద్రం తీరుకు వ్యతిరేకంగా బంద్ నిర్వహించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్షం నిర్వహించాలనీ, కేంద్రంపై పోరాడాలని సూచించారు. అప్పుడే రాష్ట్ర ప్రభుత్వానికి ఈ అంశంలో సీపీఐ(ఎం) మద్దతునిస్తుందని చెప్పారు. బంద్‌కు బీజేపీ మద్దతు ఇవ్వడంతో ప్రజలకు సరైన దిశ ఉండబోదని అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించాలని కోరుతూ కేంద్రంపై ఒత్తిడి పెంచేందుకు శుక్రవారం చలో రాజ్‌భవన్ కార్యక్రమానికి ఆయన పిలుపునిచ్చారు. ఈనెల 18న బీజేపీకి వ్యతిరేకంగా బంద్ చేపడితే పాల్గంటామనీ, లేదంటే అదేరోజు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో మండలాలు, పట్టణాల్లో ప్రదర్శనలు, ధర్నాలు, బైక్ యాత్రలు నిర్వహిస్తామనీ, కేంద్రం తీరును నిరసిస్తామని అన్నారు. ఇందులో బీసీ సంఘాలు, అభ్యుదయ సంఘాలు, ప్రజాతంత్రవాదులు పాల్గనాలని కోరారు.

**బీసీ రిజర్వేషన్లకు ప్రధాన అవరోధం బీజేపీ : తమ్మినేని**

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కేంద్రం అడ్డుకునే రాజకీయ పార్టీని అందరూ గుర్తించాలని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం అన్నారు. ఈ రిజర్వేషన్లకు ప్రధాన అవరోధం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వమేనని విమర్శించారు. ఆ పార్టీకి, ఆ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఈనెల 18న బీసీ జేఏసీ తలపెట్టిన రాష్ట్ర బంద్ జరగాలన్నారు. బీజేపీ ఉన్న వేదికల్లో తాము పాల్గనేది లేదని స్పష్టం చేశారు. తాము స్వతంత్రంగా ఉద్యమాలను చేపడతామని అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు కోసం కేంద్రంపై పోరాడాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు. అఖిలపక్షం సహకారంతో ఢిల్లీ కేంద్రంగా ఉద్యమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు టి జ్యోతి, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు టి సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఓటర్లకు సకాలంలో గుర్తింపు కార్డులు

## -రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి




హైదరాబాద్ : నూతన ఓటర్లకు గుర్తింపు కార్డులను తపాలా శాఖ ద్వారా సకాలంలో అందించే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. గురువారం హైదరాబాద్ నుండి ఇతర అధికారులతో కలిసి సీఈఓ సుదర్శన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్రంలోని అన్ని జిల్లాల జిల్లా ఎన్నికల అధికారులు, సహాయ ఎన్నికల అధికారులు, తహసిల్దార్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీ ఈ ఓ మాట్లాడుతూ.. నూతనంగా ఓటర్లుగా నమోదైన ప్రతి ఒక్కరికి తపాలా శాఖ ద్వారా ఓటర్ గుర్తింపు కార్డులను చేరవేయాలని సూచించారు. ఓటరు జాబితాలో 100 సంవత్సరాల వయసు కలిగిన ఓటర్లను గుర్తించి వారి వయసును తగిన ఆధారాలతో సమర్పించాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులకు గుర్తింపు కార్డులు పంపిణీ చేయాలని, ఫారం 6, 7, 8 దరఖాస్తులను వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.
వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి, అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, ఏ ఓ ప్రశాంత్, ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్లపై రేవంత్ సర్కార్‌కు సుప్రీం షాక్

## స్పెషల్ పిటిషన్‌ను కొట్టేసిన న్యాయస్థానం



హైదరాబాద్ : బీసీ రిజర్వేషన్లపై సర్వోన్నత న్యాయస్థానంలో తెలంగాణ ప్రభుత్వానికి నిరాశ ఎదురైంది.ప్రభుత్వం వేసిన స్పెషల్ పిటిషన్‌ను సుప్రీంకోర్టు మంగళవారం కొట్టివేసింది.పాత రిజర్వేషన్లతోనే ఎన్నికలను నిర్వహించాలని సుప్రీం కోర్టు ఆదేశించింది. లోకల్ బాడీ ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన తెలిసిందే. ఆ మేరకు కులగణన సర్వే ఆధారంగా ఈ నిర్ణయం తీసుకొనున్నట్లు పేర్కొంది. అసెంబ్లీలో ఆమోదించి కేంద్ర ప్రభుత్వానికి పంపించారు. ఆ తర్వాత మోడీ ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన రాకపోవడంతో జీవో నెంబర్ 9ని విడుదల చేసి..స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం అమలైతున్నట్లు రేవంత్ ప్రభుత్వం పేర్కొంది. దీంతో ప్రభుత్వ నిర్ణయంపై, జీవో నెంబర్ 9పై పలువురు రాష్ట్ర హైకోర్టులో పిటిషన్ వేశారు. ఈ పిటిషన్ పై విచారణ చేపట్టిన న్యాయస్థానం..42శాతం బీసీ రిజర్వేషన్లను నిలిపివేస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ రేవంత్ సర్కార్ సుప్రీం కోర్టును ఆశ్రయించగా..ప్రభుత్వం వేసిన స్పెషల్ పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది.

# మీడియా అకాడమీ పాలకమండలి

## సభ్యుల ఎంపిక కోసం దరఖాస్తులకు ఆహ్వానం

హైదరాబాద్, : మీడియా అకాడమి పాలకమండలి కమిటీ సభ్యుల ఎంపిక కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలంగాణ మీడియా అకాడమి కార్యదర్శి నాగులపల్లి వెంకటేశ్వరరావు నేడు ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ మీడియా అకాడమి పాలక మండలి యొక్క సభ్యుల ఎంపిక కోసం దరఖాస్తుల ఆహ్వానిస్తూ ప్రముఖ తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ దినపత్రికలలో ప్రకటన జారీ చేసినట్లు మీడియా అకాడమి కార్యదర్శి తెలిపారు. ఈ కమిటీలో సభ్యులుగా పని చేయడానికి ఆసక్తి, అర్హత కలిగిన అభ్యర్థులను జర్నలిస్టు సంఘాలు తమ ప్రతినిధులుగా ప్రతిపాదించుటకు దరఖాస్తులను మీడియా అకాడమి వెబ్ సైట్ website: https // mediaacademy.telangana.gov.in / నుండి డౌన్ లోడ్ చేసుకోవాలని లేదా నాంపల్లిలోని అకాడమి కార్యాలయంలో దరఖాస్తులను పొందవచ్చని కార్యదర్శి అట్టి ప్రకటనలో తెలిపారు.
ఈ నెల 16వ తేదీ నుండి 30వ తేదీ సాయింత్రం 5-00 గంటల వరకు స్వయంగా కానీ లేదా అకాడమి కార్యాలయ చిరునామాకు పోస్టు ద్వారా కాని సమర్పించవలసిందిగా తెలిపారు. ఇతర వివరాలకు మీడియా అకాడమి వెబ్ సైట్ website: https://mediaacademy.

# జాతీయం – అంతర్జాతీయం

## లోయర్ ఎర్త్ ఆర్బిట్‌లో పేరుకుపోతున్న ఉపగ్రహాల వ్యర్థాలు



ఇంటర్నెట్ సేవల్లో సంచలనం సృష్టించిన స్టార్ లింక్‌పై శాస్త్రవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ సంస్థ అంతరిక్షంలోకి పంపిస్తున్న ఉపగ్రహాలు భూమిపై పడిపోతున్నాయని చెబుతున్నారు. రోజుకు రెండు మూడు శాటిలైట్లు ఇలా నేల రాలుతున్నాయని, ఈ ఉపగ్రహాల వల్ల లోయర్ ఎర్త్ ఆర్బిట్ లో చెత్త పేరుకుపోతోందని అమెరికాకు చెందిన అంతరిక్ష పరిశోధకుడు జోనాథన్ మెక్ డోవెల్ వివరించారు. భవిష్యత్తులో లోయర్ ఎర్త్ ఆర్బిట్ లో కొత్త ఉపగ్రహాలకు చోటే లేకుండా పోతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ప్రస్తుతం భూమి చుట్టూ 8 వేలకు పైగా స్టార్ లింక్ సంస్థకు చెందిన శాటిలైట్లు తిరుగుతున్నాయని అంతరిక్ష నిపుణులు తెలిపారు. తన సేవలను విస్తరించే క్రమంలో స్టార్ లింక్ మరిన్ని ఉప గ్రహాలను అంతరిక్షంలోకి పంపించేందుకు ఏర్పాట్లు చేస్తోందన్నారు. దీంతో భూమి చుట్టూ లోయర్ ఎర్త్ ఆర్బిట్ లో తిరిగే స్టార్ లింక్ శాటిలైట్ల సంఖ్య 30 వేలకు చేరనుందని, వీటికి 20 వేల చైనా శాటిలైట్లు కూడా తోడవుతాయని చెప్పారు.స్టార్ లింక్ పంపించే ఉప గ్రహాల జీవిత కాలం సుమారు 5 నుంచి 7 సంవత్సరాలని గుర్తుచేశారు. కాలంచెల్లిన తర్వాత ఆ ఉపగ్రహాలు లోయర్ ఎర్త్ ఆర్బిట్ లోనే తిరుగుతుంటాయని, కొన్ని భూ వాతావరణంలోకి ప్రవేశించి కాలిపోతూ నేల రాలుతాయని చెప్పారు. ఈ ఉపగ్రహాల వల్ల లోయర్ ఎర్త్ ఆర్బిట్‌లో చెత్త పేరుకుపోతుందని, భవిష్యత్తులో కొత్త ఉపగ్రహాలకు చోటులేకుండా పోతుందని హెచ్చరించారు.

## ప్రధాని మోడీ ట్రంప్‌కు భయపడుతున్నారు



న్యూఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోడీ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు భయపడుతున్నారని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఘాటుగా విమర్శించారు. ఆయన చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. ట్రంప్ తాజాగా చేసిన వ్యాఖ్యలపై రాహుల్ ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. రాహుల్ మోడీపై కొత్త ఆరోపణలు చేశారు. "ట్రంప్ భారతదేశం రష్యా చమురును కొనుగోలు చేయదని ప్రకటించేంత వరకు మోడీ ప్రభుత్వం మౌనం వహిస్తోందని రాహుల్ అన్నారు. ట్రంప్ పునరావృతంగా అవమానకర వ్యాఖ్యలు చేసినప్పటికీ, ప్రధాని ఆయనకు అభినందనలు పంపుతూనే ఉన్నారని ఆయన వ్యాఖ్యానించారు. అలాగే ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అమెరికా పర్యటన రద్దు చేయడం, షర్మ్ ఎల్–షేక్ సమావేశాన్ని ప్రధాని దాటవేయడం వంటి పరిణామాలు కూడా మోడీ ప్రభుత్వ విదేశాంగ విధానంపై అనేక సందేహాలు రేకెత్తిస్తున్నాయని ఆయన అన్నారు. అదే సమయంలో, ట్రంప్ చేసిన "ఆపరేషన్ సిందూర్" వ్యాఖ్యలపై కూడా ప్రధాని ఎలాంటి స్పందన ఇవ్వకపోవడం దేశ గౌరవానికి భంగం కలిగిస్తుందని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. "దేశ గౌరవం దెబ్బ తింటున్నప్పుడు మోడీ ఎందుకు మౌనం వహిస్తున్నారు?" అని ఆయన ప్రశ్నించారు. రాహుల్ చేసిన ఈ వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో పెద్ద చర్చకు దారితీశాయి.


## ఐపీఎస్ ఆత్మహత్యపై న్యాయవిచారణ చేయాలి

న్యూఢిల్లీ : హర్యానాకు చెందిన ఐపీఎస్ అధికారి వై.పూరన్ కుమార్ ఆత్మహత్య ఘటనపై జ్యుడీషియల్ విచారణ జరిపించాలని కోరుతూ ప్రధాని నరేంద్ర మోడీకి సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ ఎం.ఎ.బేబీ ఒక లేఖ రాశారు. కొంతమంది అధికారుల చేతుల్లో కుల వివక్షను, వేధింపులను ఎదుర్కొన్నానని పేర్కొంటూ పోలీసు అధికారి పూరన్ కుమార్ ఆత్మహత్య చేసుకున్న విషాద ఘటనపై తాము తీవ్రంగా ఆవేదన, ఆందోళన చెందుతున్నామని, అందుకే ఈ లేఖ రాస్తున్నామని బేబీ ఆ లేఖలో పేర్కొన్నారు. హర్యానా ఏడీజీపీ పూరన్ కుమార్ ఆత్మహత్య చేసుకున్న నేపథ్యంలో ఆయన కుటుంబ సభ్యులను కామ్రేడ్ బేబీ నేతృత్వంలోని సీపీఐ(ఎం) ప్రతినిధి బృందం కలుసుకుంది, వారిని పరామర్శించింది. ఈ ప్రతినిధి బృందంలో కామ్రేడ్స్ బీవీ రాఘవులు (పొలిట్‌బ్యూరో సభ్యులు), ప్రేమ్‌చంద్ (హర్యానా రాష్ట్ర కమిటీ కార్యదర్శి), ఇందర్‌జిత్ సింగ్ (హర్యానా రాష్ట్ర మాజీ కార్యదర్శి), ఆర్.ఎల్.మౌద్గిల్ (పంజాబ్ రాష్ట్ర కమిటీ సభ్యులు) వున్నారు. ఆ పర్యటన ముగిసిన వెంటనే బేబీ ప్రధాని మోడీకి లేఖ రాశారు. పూరణ్ కుమార్ ఆత్మహత్య ఘటన దేశవ్యాప్తంగా సంచలనం రేకెత్తించింది. పైగా సమాజంలో వెనుకబడిన వర్గాలకు చెందిన అధికారులకు పోలీసు సర్వీస్‌లో అందుబాటులో వున్న రక్షణ యంత్రాంగాలు, జవాబుదారీతనం, పని పరిస్థితుల గురించి తీవ్రమైన ప్రశ్నలను లేవనెత్తిందని ఆ లేఖ పేర్కొంది. ముఖ్యంగా అద్భుతమైన సర్వీసు రికార్డు కలిగిన దళిత అధికారి పూరణ్ కుమార్ ఇటువంటి తీవ్రమైన చర్యకు పాల్పడే పరిస్థితులు తలెత్తడం విచారకరమని ఆ లేఖ పేర్కొంది. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ దళిత విద్యార్థి రోహిత్ వేముల ఆత్మహత్య ఇంకా అనేకమంది దళిత విద్యార్థులు, అధికారులు భరించనలవికాని కుల వివక్ష, వ్యవస్థాగతమైన వేధింపులు కారణంగా తమ ప్రాణాలను బలవంతంగా తీసుకుంటున్న ఘటనలు చూస్తుంటే మన వ్యవస్థలను పట్టి పీడిస్తున్న వ్యవస్థాగత అణచివేత ఎలా వుందో తెలుస్తోందని ఆ లేఖ పేర్కొంది.

## కేరళలో తొలి మహిళా పారిశ్రామిక పార్కు

తిరువనంతపురం: మహిళా పారిశ్రామికవేత్తల వృద్ధి కోసం కేరళ ప్రభుత్వం ఆ రాష్ట్రంలో తొలి పారిశ్రామిక పార్కును ఏర్పాటు చేయనుంది. ఈ ప్రాజెక్టు ద్వారా మహిళలు నాయకత్వం వహించే సంస్థలకు మద్దతు ఇవ్వడం, వారు తదుపరి స్థాయికి ఎదగడానికి సహాయపడటం లక్ష్యంగా పెట్టుకున్నట్టు కేరళ పరిశ్రమల మంత్రి పి. రాజీవ్ తెలిపారు. గత సంవత్సరాలతో పోలిస్తే ఇప్పుడు మహిళా పారిశ్రామికవేత్తలు ఎక్కువ సంఖ్యలో ముందుకు వస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ 'వ్యవస్థాపక సంవత్సరం' చొరవలో భాగంగా, రాష్ట్రంలో కొత్తగా నమోదు చేసుకున్న పారిశ్రామికవేత్తల లో 31 శాతం మంది మహిళలే. వ్యాపారంలో మహిళల భాగస్వామ్యాన్ని మరింత ప్రోత్సహించడానికి, ప్రభుత్వం ప్రస్తుత నిబంధనలకు కీలక సవరణలు చేసింది. సవరించిన నిబంధనల ప్రకారం, పంచాయతీ ప్రాంతాల్లోని 50 శాతం నివాస గృహాలలో మహిళలు ప్రస్తుతం సంస్థలు ప్రారంభించ డానికి అనుమతించబడతారు. ఎటువంటి పరిమితులు లేకుండా ఖాళీగా ఉన్న నివాస భవనాలలో కూడా వ్యాపారాలను ఏర్పాటు చేసుకోవచ్చు. ఈ రంగంలోకి ప్రవేశించే మహిళలకు అవసరమైన నైపుణ్యాభివృద్ధి శిక్షణను ప్రభుత్వం నిర్ధారిస్తుంది. అంతర్జాతీయ వాణిజ్య ప్రదర్శనలు, ప్రదర్శనలలో పాల్గొనడానికి మహిళా వ్యవస్థాపకులకు పరిశ్రమల శాఖ ఆర్థిక సహాయం అందిస్తుంది. తద్వారా వారు ప్రపంచవ్యాప్తంగా తమ ఉత్పత్తులను ప్రోత్సహించుకోవచ్చు. మహిళలు ఈ–కామర్స్ ప్లాట్‌ఫామ్‌లను ఉపయోగించుకోవడానికి, ఆన్‌లైన్ మార్కెట్లలో తమ ఉనికిని బలోపేతం చేసుకోవడానికి చర్యలు తీసుకుంటున్నట్టు మంత్రి తెలిపారు.

## ఢిల్లీలో బాణాసంచాకు సుప్రీంకోర్టు అనుమతి




న్యూఢిల్లీ : దీపావళి నేపథ్యంలో ఢిల్లీ, దేశరాజధాని ప్రాంతం (ఎన్‌సిఆర్)లో బాణాసంచాకు సుప్రీంకోర్టు బుధవారం అనుమతించింది. నేషనల్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీరింగ్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ (ఎన్ఇఇఆర్ఐ), పెట్రోలియం–పేలుడు పదార్థాల భద్రతా సంస్థ (పిఇఎస్ఇ)లు ఆమోదించిన గ్రీన్ కాకర్స్ అమ్మకాలు, వినియోగానికి ఈ నెల 18 నుంచి 20 వరకూ సుప్రీంకోర్టు అనుమతించింది. అయితే ఈ నెల 19, 20 తేదీల్లో బాణాసంచా వినియోగాన్ని ఉదయం 6 నుంచి 7 గంటల వరకూ, రాత్రి సమయంలో 8 నుంచి 10 గంటల వరకూ మాత్రమే సిజెఐ బిఆర్ గవాయ్, జస్టిస్ కె. వినోద్ చంద్రన్ ధర్మాసనం పరిమితం చేసింది. అలాగే, షరతులతో ఇచ్చిన ఈ అనుమతి వాయు కాలుష్యాన్ని తగ్గించే ప్రయత్నాలతో భాగస్వామ్యం కాగలదా అనే విషయాన్ని పరిశీలించడానికి ఒక పరీక్షా సమయంగా ధర్మాసనం వర్ణించింది. అదేవిధంగా ఈ నెల 14 నుంచి 25 వరకూ ప్రతీరోజూ వాయు నాణ్యతా సూచిక(ఎక్యూఐ) వివరాలతో నివేదికను సమర్పించాలని కేంద్ర కాలుష్య నియంత్రణ బోర్డు (సిపిసిబి), సంబంధిత రాష్ట్రాల కాలుష్య నియంత్రణ బోర్డులను సుప్రీంకోర్టు ఆదేశించింది. కాగా, ఐదు నెలల క్రితం ఢిల్లీలో యావత్తూ బాణాసంచాను నిషేధాన్ని సమర్థిస్తూ సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది.

## కెన్యా మాజీ ప్రధాని రైలా ఒడింగా గుండెపోటుతో హఠాన్మరణం



కెన్యా మాజీ ప్రధాని రైలా ఒడింగా (80) కేరళలోని కొచ్చి సమీపంలో విషాదకరంగా మరణించారు. ఆయుర్వేద నేత్ర చికిత్స కోసం భారత్‌కు వచ్చిన ఒడింగా, బుధవారం ఉదయం ఆసుపత్రి ప్రాంగణంలో వాకింగ్ చేస్తుండగా గుండెపోటుకు గురయ్యారు. ఉదయం 9.52 గంటలకు ఆయన మరణించినట్లు సమీపంలోని ఆసుపత్రి వర్గాలు ధృవీకరించాయి. ఆఫ్రికా రాజకీయాల్లో సుదీర్ఘ అనుభవం ఉన్న, సుప్రసిద్ధ నాయకుడైన ఒడింగా మృతి.. కేవలం కెన్యాకే కాక, అంతర్జాతీయ రాజకీయ వర్గాలకు కూడా దిగ్భ్రాంతికరం. కొచ్చిలోని ఆయుర్వేద కంటి ఆసుపత్రిలో గత కొన్ని రోజులుగా ఆయన చికిత్స పొందుతున్నారు. బుధవారం ఉదయం నిత్యకృత్యంలో భాగంగా ఆసుపత్రి ఆవరణలో వాకింగ్ చేస్తుండగా ఆయన గుండెపోటుతో కుప్పకూలిపోయారు. వెంటనే అప్రమత్తమైన సిబ్బంది అత్యవసర చికిత్స నిమిత్తం సమీపంలోని ఆసుపత్రికి తరలించినప్పటికీ, ప్రయోజనం లేకపోయింది. ఆయన మరణించినట్లు వైద్యులు ప్రకటించారు. ఈ హఠాత్ మరణంపై స్థానిక పోలీసులు ఫారెన్ రీజినల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ (%ఖీ==ూ%)కు సమాచారం అందించారు. రైలా ఒడింగా కెన్యా రాజకీయాలపై చెరగని ముద్ర వేశారు. 2008 నుంచి 2013 వరకు ఆయన కెన్యా ప్రధానమంత్రిగా పనిచేశారు. ప్రజాస్వామ్య, రాజ్యాంగ సంస్కరణల కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయం. ఆయన అనేకసార్లు అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేసి ఓటమి పాలైనప్పటికీ, ప్రతిపక్ష నాయకుడిగా ఆయన పాత్ర, ప్రభావం కెన్యా చరిత్రలో కీలకమైనవి. నాలుగు దశాబ్దాలకు పైగా సుదీర్ఘ రాజకీయ ప్రస్థానం ఆయన సొంతం. ఒడింగా మరణంపై కెన్యాలో తీవ్ర విషాద ఛాయలు అలముకున్నాయి. ఆయన మృతి కెన్యాకు తీరని లోటని పలువురు రాజకీయ నాయకులు, ప్రముఖులు సంతాపం వ్యక్తం చేశారు. ఆయన మృతదేహాన్ని స్వదేశానికి తరలించేందుకు సంబంధించిన ఏర్పాట్లను కెన్యా అధికారులు, భారత్‌లోని రాయబార కార్యాలయం సమన్వయంతో పర్యవేక్షిస్తున్నాయి. అగ్రశ్రేణి నేత ఆయుర్వేద చికిత్స కోసం వచ్చి, కేరళలో తుది శ్వాస విడవడం అంతర్జాతీయ వార్తాంశంగా మారింది.

## ట్రంప్ శాంతికాముకుడన్న షెహబాజ్ షరీఫ్



అంతర్జాతీయ వేదికపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై పాకిస్థాన్ ప్రధానమంత్రి షెహబాజ్ షరీఫ్ పొగడ్తల వర్షం కురిపించారు. ట్రంప్‌ను "నిజమైన శాంతికాముకుడు" అని అభివర్ణించిన ఆయన, భారత్–పాకిస్థాన్ మధ్య యుద్ధాన్ని నివారించారని కితాబిచ్చారు. ఈజిప్టులోని షర్మ్ ఎల్–షేక్‌లో జరిగిన గాజా సదస్సులో ఈ ఆసక్తికర ఘటన చోటుచేసుకుంది. అయితే, షరీఫ్ వ్యాఖ్యలపై పాకిస్థాన్‌లోనే తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది.గాజా సదస్సులో ప్రపంచ నాయకులను ఉద్దేశించి షెహబాజ్ షరీఫ్ ఐదు నిమిషాల పాటు ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన ఇజ్రాయెల్–హమాస్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందంలో ట్రంప్ పోషించిన పాత్రను కొనియాడారు. "అధ్యక్షుడు ట్రంప్ నేతృత్వంలో జరిగిన అవిశ్రాంత ప్రయత్నాల వల్ల శాంతి సాధ్యమైంది. ఇది సమకాలీన చరిత్రలో ఒక గొప్ప రోజు. ఆయన నిజంగా శాంతికాముకుడు" అని షరీఫ్ అన్నారు. అంతటితో ఆగకుండా, "ఒకవేళ ట్రంప్ జోక్యం చేసుకోకపోయి ఉంటే, భారత్–పాకిస్థాన్ మధ్య సైనిక ఘర్షణ తీవ్రస్థాయికి చేరేది. ఏం జరిగిందో చెప్పడానికి కూడా ఎవరూ మిగిలి ఉండేవారు కాదు" అని ఆయన పేర్కొన్నారు. మధ్య ఆసియాలో శాంతిని ప్రోత్సహించడంలో ట్రంప్ చేసిన అద్భుతమైన కృషికి గుర్తింపుగా, పాకిస్థాన్ ఆయన పేరును నోబెల్ శాంతి బహుమతికి ప్రతిపాదించిందని షరీఫ్ గుర్తుచేశారు."ఆయన శాంతిని ప్రేమించేతీరుకు మనం చేయగలిగిన కనీస గౌరవం ఇదే" అని ఆయన తన ప్రసంగంలో తెలిపారు.

## గాజాపై విరుచుకుపడ్డ హమాస్ సాయుధ గ్రూపు

ఇజ్రాయెల్‌తో కాల్పుల విరమణ ఒప్పందం గాజా ప్రజలకు ఊరటనిస్తుందనుకుంటే, అంతలోనే మరో కొత్త సంక్షోభం మొదలైంది. హమాస్ సాయుధ గ్రూపు ఇప్పుడు తన దృష్టిని అంతర్గత శత్రువులపైకి మళ్లించింది. గాజాపై తిరిగి పూర్తి పట్టు సాధించేందుకు ప్రత్యర్థి వర్గాలను ఏరివేసే పనికి పూనుకుంది. ఈ పరిణామం అమెరికా మధ్యవర్తిత్వంతో కుదిరిన శాంతి ఒప్పందం భవిష్యత్తుపై తీవ్ర ఆందోళన కలిగిస్తోంది.ఇజ్రాయెల్‌కు సహకరించారనే ఆరోపణలతో హమాస్ ఫైరింగ్ స్క్వాడ్లు ప్రత్యర్థి గ్రూపులకు చెందిన వారిని బహిరంగంగా కాల్చి చంపుతున్నాయి. ఇప్పటివరకు సుమారు 50 మందిని హమాస్ హతమార్చినట్లు 'వైనెట్' అనే వార్తా సంస్థ నివేదించింది. కళ్లకు గంతలు కట్టి, చేతులు విరిచికట్టిన వారిని ముసుగు ధరించిన హమాస్ సభ్యులు కాల్చి చంపుతున్న వీడియో ఒకటి స్థానిక మీడియాలో ప్రసారం కావడం గాజాలో భయాందోళనలు కలిగిస్తోంది. అయితే, తాము శిక్షించింది ఇజ్రాయెల్ గూఢచారులను, నేరస్థులనేనని హమాస్ ప్రకటించింది. ఈ క్రమంలోనే గాజాలోని అత్యంత శక్తిమంతమైన వర్గాల్లో ఒకటైన డొగ్‌ముష్ గ్రూపుతో హమాస్‌కు తీవ్రస్థాయిలో ఘర్షణలు జరుగుతున్నాయి. ఈ దాడుల్లో డొగ్‌ముష్ వర్గానికి చెందిన 52 మంది మరణించగా, 12 మంది హమాస్ సభ్యులు కూడా ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో హమాస్ సీనియర్ నేత బస్సెమ్ నయీమ్ కుమారుడు కూడా ఉన్నట్లు తెలిసింది. ప్రత్యర్థులపై దాడుల కోసం హమాస్ శ్రేణులు అంబులెన్సులను కూడా ఉపయోగిస్తున్నాయని, ఇది పౌరుల భద్రతకు పెను ముప్పుగా మారిందని విమర్శలు వస్తున్నాయి.

## తమిళనాడు సర్కారు సంచలన నిర్ణయం



చెన్నై: త్రిభాషా సూత్రం అమలు విషయంలో కేంద్ర ప్రభుత్వం, తమిళనాడు ప్రభుత్వం మధ్య నెలకొన్న విభేదాలు మరింత తీవ్రం అవుతున్నాయి. ఈ వివాదాల నేపథ్యంలోనే.. విద్యా విధానంలో మార్పులు చేసిన ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ నేతృత్వంలోని డీఎంకే ప్రభుత్వం తాజాగా రాష్ట్రంలో హిందీ భాషకు వ్యతిరేకంగా ఒక కీలకమైన నిర్ణయం తీసుకునేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా రాష్ట్రంలో హిందీ భాషను నిషేధించే లక్ష్యంతో తమిళనాడు అసెంబ్లీలో ఒక బిల్లును ప్రవేశపెట్టనున్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడిస్తున్నాయి. ఈ ప్రతిపాదిత చట్టం రూపకల్పన, న్యాయపరమైన అంశాలపై చర్చించడానికి గాను మంగళవారం రోజు రాత్రి న్యాయ నిపుణులు, ప్రభుత్వ ఉన్నతాధికారుల మధ్య అత్యవసర సమావేశం జరిగినట్లు సమాచారం. జాతీయ మీడియాలో వచ్చిన కథనాల ప్రకారం.. ఈ బిల్లు రాష్ట్రం మొత్తం హిందీ హోర్డింగులు, సినిమాలు పాటలపై నిషేధం విధించబోతున్నట్లు తెలుస్తోంది. అయితే ఈ బిల్లును భారత రాజ్యాంగ నిబంధనలకు లోబడే రూపొందించినట్లు ప్రభుత్వ వర్గాలు తెలియజేస్తున్నాయి. మరోవైపు తమిళనాడుపై హిందీ భాషను బలవంతంగా రుద్దడానికి బీజేపీ తీవ్రంగా ప్రయత్నిస్తోందని డీఎంకేతో సహా అనేక రాజకీయ పార్టీలు గత కొంతకాలంగా ఆరోపణలు చేస్తున్నాయి. దీనిని అడ్డుకోవడంలో భాగంగానే డీఎంకే ప్రభుత్వం చట్టపరమైన చర్యలకు సిద్ధం అవుతోంది. హిందీ భాషను బలవంతంగా రుద్దడానికి వ్యతిరేకంగా తమిళనాడు శాసనసభ ఇటీవల ఒక కీలకమైన తీర్మానాన్ని ఆమోదించింది. అధికార భాషలపై ఏర్పాటు చేసిన పార్లమెంటరీ కమిటీ నివేదికలోని సిఫారసులను అమలు చేయవద్దని ఆ తీర్మానంలో కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ ఈ తీర్మానాన్ని అసెంబ్లీలో ప్రవేశపెడుతూ.. సెప్టెంబర్ 9వ తేదీన రాష్ట్రపతికి పార్లమెంటరీ కమిటీ నివేదించిన సిఫారసులు తమిళం సహా ఇతర రాష్ట్రాల భాషలకు, వాటిని మాట్లాడే ప్రజల ప్రయోజనాలకు విరుద్ధంగా ఉన్నాయని స్పష్టం చేశారు. ఆ తీర్మానంలో మరో ముఖ్యమైన అంశాన్ని కూడా ఆయన ప్రస్తావించారు.

## యూపీలో 8 ఏళ్లలో 15 వేల ఎన్‌కౌంటర్లు.. 256 మంది మోస్ట్ వాంటెడ్ క్రిమినల్స్ హతం

లక్నో: లక్నో జోన్ (కమిషనరేట్)జోన్ పేరుఉత్తర్‌ప్రదేశ్‌లో యోగి ఆదిత్యనాథ్ అధికారంలోకి వచ్చి దాదాపు 8.5 ఏళ్లు పూర్తి అవుతోంది. అయితే ముఖ్యమంత్రి పీఠంపై కూర్చున్నప్పటి నుంచి యూపీలో గ్యాంగ్‌స్టర్లు, కరుడు గట్టిన నేరస్థుల గుండెల్లో యోగి ఆదిత్యనాథ్ రైళ్లు పరిగెత్తిస్తున్నారు.యోగి దెబ్బకు.. చాలా మంది నేరగాళ్లు.. పోలీసులకు లొంగిపోతున్నారు. మరికొందరు రాష్ట్రం వదిలేసి పారిపోతున్నారు. ఇంకొందరు అన్ని దందాలు మూసేసి.. సాధారణ జీవితం బతుకుతున్నారు. ఇక యూపీలో ఒకప్పుడు గూండా రాజ్యం నడవగా.. ఇప్పుడు మాత్రం నేరాలు బాగా తగ్గిపోయాయని లెక్కలు చెబుతున్నాయి. ఇందుకు కారణం.. ఉత్తర్‌ప్రదేశ్‌లో నేరాలపై జీరో టాలరెన్స్ విధానం అనుసరిస్తున్న యోగి ఆదిత్యనాథ్ సర్కార్.. గ్యాంగ్‌స్టర్లకు చుక్కలు చూపిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే యోగి ఆదిత్యనాథ్ సీఎం కుర్చీలో కూర్చున్నప్పటి నుంచి ఇప్పటివరకు యూపీలో జరిగిన ఎన్‌కౌంటర్లకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఒక రిపోర్ట్‌ను తాజాగా విడుదల చేసింది.యూపీలో నేరాలపై జీరో టాలరెన్స్ విధానం కింద 15,726 ఎన్‌కౌంటర్లు జరిగాయని ఆ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈ ఆపరేషన్లలో ఇప్పటివరకు 256 మంది కరడుగట్టిన నేరస్థులు హతమైనట్లు తెలిపింది. మొత్తంగా 31,960 మందిని అరెస్ట్ చేశారు. అత్యధికంగా మీరట్ జోన్‌లో 4,453 ఎన్‌కౌంటర్లు జరిగినట్లు లెక్కలు చెబుతున్నాయి. ఇక మీరట్ జోన్‌లో 85 మంది చనిపోయారు. నేరస్థులను అరికట్టేందుకు యోగి సర్కార్ తీసుకుంటున్న చర్యల కారణంగా.. వారు రాష్ట్రం విడిచి పారిపోతున్నారని.. ఉత్తర్‌ప్రదేశ్ ఇప్పుడు సురక్షితమైన రాష్ట్రంగా గుర్తింపు పొందుతోందని ప్రభుత్వం పేర్కొంది. ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఉత్తర్‌ప్రదేశ్‌లో అధికారంలోకి వచ్చిన తర్వాత నేరాలపై జీరో టాలరెన్స్ విధానాన్ని కఠినంగా అమలు చేస్తున్నామని.. అధికార వర్గాలు అక్టోబర్ 14వ తేదీన ఒక ప్రకటన విడుదల చేశాయి. యోగి ప్రభుత్వం ఉత్తర్‌ప్రదేశ్‌లో శాంతి భద్రతలను పరిరక్షించడానికి కట్టుబడి ఉందనడానికి ఈ ఆపరేషన్లే నిదర్శనమని.. ప్రభుత్వం ఆ ప్రకటనలో వెల్లడించింది.

## లండన్‌లో భారీ ఎత్తున దీపావళి సంబరాలు

దీపావళి పండుగ సందర్భంగా యునైటెడ్ కింగ్‌డమ్ రాజధాని లండన్ నగరం భారతీయ సాంస్కృతిక శోభతో వెలిగిపోయింది. నగరంలోని చారిత్రక ట్రాఫాల్గర్ స్క్వేర్‌లో అక్టోబర్ 12న నిర్వహించిన 'దివాలీ ఆన్ ది స్క్వేర్ 2025' వేడుకలు అంబరాన్నంటాయి. ఈ కార్యక్రమంలో వేలాది మంది పాల్గొని దీపావళి స్ఫూర్తిని చాటారు. ఈ వేడుకలు 200 మంది కళాకారులు ప్రదర్శించిన అద్భుతమైన నృత్య ప్రదర్శనతో ప్రారంభమయ్యాయి. భారతీయ సంప్రదాయ దుస్తుల్లో వారు చేసిన శాస్త్రీయ, జానపద, బాలీవుడ్ నృత్యాలు అక్కడి ప్రేక్షకులను ఉర్రూతలూగించాయి. అనంతరం హిందూ, సిక్కు, జైన్ కమ్యూనిటీలకు చెందిన కళాకారులు తమ సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. దీపావళి పండుగలోని భాగస్వామ్య విలువలను, గొప్ప సాంస్కృతిక సంప్రదాయాలను ఈ ప్రదర్శనలు ప్రతిబింబించాయి.ఈ కార్యక్రమానికి హాజరైన సందర్శకుల కోసం ప్రత్యేకంగా చీర కట్టడం, తలపాగా చుట్టడం, యోగా, పిల్లల కోసం తోలుబొమ్మలాటలు వంటి ఎన్నో ఆసక్తికరమైన అంశాలను ఏర్పాటు చేశారు. 'ఎ గ్లింప్స్ ఆఫ్ గాడెసెస్' పేరుతో నిర్వహించిన ఆధ్యాత్మిక కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రాంగణంలోని ఫుడ్ స్టాల్స్‌లో ఏర్పాటు చేసిన శాకాహార, వీగన్ వంటకాలను ప్రజలు ఆస్వాదించారు.ఈ వేడుకల గురించి యూట్యూబర్ నయీమ్ కౌసర్ తన ఇన్‌స్టాగ్రామ్‌లో స్పందిస్తూ, "లండన్‌లో జరిగే అత్యంత ఉత్సాహభరితమైన పండుగల్లో ఇది ఒకటి. భారత సంప్రదాయం, బ్రిటిష్ వేడుకల అద్భుతమైన కలయిక ఇక్కడ కనిపిస్తుంది" అని పేర్కొన్నారు.

## వ్యోమమిత్ర అనే రోబోను అంతరిక్షంలోకి పంపిస్తామన్న ఇస్రో చీఫ్



న్యూఢిల్లీ: వికసిత భారత్‌కు సూచికగా 2040 లో భారతీయ వ్యోమగామి చంద్రుడిపై అడుగు పెట్టనున్నారని ఇస్రో ఛీఫ్ నారాయణన్ పేర్కొన్నారు. అంతరిక్ష రంగ అభివృద్ధికి ప్రస్తుతం అనేక ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులు చేపట్టినట్లు ఆయన వెల్లడించారు. వాటిలో 80వేల కేజీలనుమోసుకెళ్లే రాకెట్ల తయారీ, 2026లో వ్యోమమిత్ర అనే రోబో ను అంతరిక్షంలోకి పంపడం, 2035 నాటికి జాతీ య అంతరిక్ష కేంద్రం, చంద్రుడిపై అధ్యయనానికి వీనస్ ఆర్బిటర్ మిషన్ ఏర్పాటు వంటి లక్ష్యాలను నిర్దేశించుకున్నట్లు తెలిపారు.2027లో చేపట్టబోయే మానవసహిత గగనయాత్ర మిషన్ ప్రణాళికా బద్ధంగా సాగుతోందని వెల్లడించారు. 2040 నాటికి తొలి మానవ సహిత చంద్రయాత్ర చేపట్టాలని ప్రధాన మంత్రి నిర్దేశించారని, అందుకు అనుగుణంగా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. 2047 నాటికి భారత్ అభివృద్ధి చెందిన దేశంగా ఈ అంతరిక్ష యాత్ర కీలకమని ఆయన అన్నారు. కొన్నేళ్ల క్రితం అంతరిక్ష రంగంలో రెండు లేదా మూడు స్టార్టప్‌లు మాత్రమే ఉండేవని, ప్రస్తుతం ఉపగ్రహ తయారీ, ప్రయోగ సేవలు, అంతరిక్ష ఆధారిత డేటా విశ్లేషణపై అధ్యయనం కోసం 300 కంటే ఎక్కువ స్టార్టప్‌లు పనిచేస్తున్నాయని ఇస్రో చీఫ్ వెల్లడించారు. వ్యవసాయం మొదలు వాహన పర్యవేక్షణ వరకు ఉపగ్రహ ఆధారిత అనువర్తనాల అధ్యయనానికి ఈ ప్రయోగాలు ఉపయోగ పడుతున్నాయని తెలిపారు.

## అలీనగర్ నుంచి బరిలోకి ఫోక్ సింగర్ మైథిలీ



పాట్నా: బిహార్ శాసనసభ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల రెండో జాబితాను బీజేపీ బుధవారం విడుదల చేసింది. మొత్తం 12 మందితో రెండో జాబితా విడుదల చేయగా.. వీరిలో ప్రముఖ జానపద గాయని మైథిలీ ఠాకూర్, మాజీ ఐపీఎస్ అధికారి ఆనంద్ మిశ్రాలకు అవకాశం కల్పించింది. సింగర్ మైథిలీ అలీనగర్ నుంచి, ఆనంద్ మిశ్రా బక్సార్ నుంచి పోటీచేయనున్నారు. ఈ జాబితాలోని 12 మందిలో 9మంది కొత్త ముఖాలు కావడం విశేషం. మధుబని జిల్లా బేనిపట్టికి చెందిన మైథిలీ ఠాకూర్ ఇటీవల బీజేపీలో చేరారు. యువతలో ఆమెకున్న పాపులారిటీని ఉపయోగించుకోడానికి బీజేపీ వ్యూహా త్మకంగా వ్యవహరిస్తోంది. మిథిలాంచల్ ప్రాంతం లో కీలకమైన అలీనగర్ స్థానం నుంచి ఆమెను బరిలోకి దించింది.బీజేపీలో చేరిన సమయంలో అవకాశం వస్తే బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయాలని ఉందని మైథిలీ తన మనసులో మాటను బయటపెట్టారు. గతంలో ఎన్నికల కమిషన్ బిహార్ 'స్టేట్ ఐకాన్'గా మైథిలీ నియమితులయ్యారు. బిహార్ సాంస్కృతిక అంబాసిడర్‌గా కూడా ఆమె గుర్తింపు పొందారు. సంప్రదాయ, జానపద సంగీ తంలో శిక్షణ పొందిన మైథిలి బిహార్ జానపద సంగీతానికి చేసిన సేవలకుగానూ 2021లో ఉస్తాద్ బిస్మిల్లా ఖాన్ యువ పురస్కారంతో సంగీత నాటక అకాడమీ సత్కరించింది. కాగా, సింగర్ మైథిలీతో పాటు చాప్రా నుంచి మరో మహిళ ఛోటీ కుమారికి బీజేపీ అవకాశం కల్పించింది. రోస్రా నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యే వీరేంద్ర కుమార్, హయఘాట్ నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యే రామచంద్ర ప్రసాద్‌కు మళ్లీ టిక్కెట్లు ఇచ్చింది.

# తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ

• జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్



జగిత్యాల అక్టోబర్ 16 (వుదయం ప్రతినిధి) జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండల తహసిల్దార్ కార్యాలయాన్ని గురువారం జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ ఆకస్మిక తనిఖీ చేశారు నూతనంగా ప్రవేశపెట్టిన భూ భారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన భూ సమస్యలపై ప్రతి దరఖాస్తు ను శూన్యంగా పరిశీలించి పూర్తి చేయాలని అధికారులకు సూచించారు మీ సేవా సర్టిఫికెట్లను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని సర్టిఫికెట్లు ప్రజలకు అందించవలసిందిగా అధికారులకు ఆదేశించారు అనంతరం పలు రికార్డులను జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ పరిశీలించారు ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ తో పాటు జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్ గొల్లపెల్లి మండల తహసిల్దార్ ఎండి మాజీద్ రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు

# పేద ప్రజలకు అండగా నిలుస్తున్న రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

♦ అనారోగ్య బాధితులకు మంత్రి శ్రీధర్ బాబు భరోసా



మంథని అక్టోబర్ 17 (వుదయం ప్రతినిధి): తెలంగాణ ఐటి, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేద ప్రజలకు అండగా నిలుస్తూ, అనారోగ్య బాధితులకు భరోసా కల్పిస్తున్నారు. మంథని మున్సిపల్ పరిధి కూచిరాజ్ పల్లి కి చెందిన దూడపాక ప్రణీత అనారోగ్య వైద్య చికిత్సకు సంబంధించిన నిమ్స్ ఆసుపత్రి లో అనారోగ్యంతో చికిత్స పొందుతూ సహాయం కొరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సంప్రదించగా మంత్రి శ్రీధర్ బాబు వైద్య ఖర్చుల నిమిత్తం బాధితురాలికి 2 లక్షల 50 వేల ఎల్ వో సి మంజూరు చేయించారు. ఆస్పత్రి సహాయకులు హైదరాబాద్ లోని క్యాంపు కార్యాలయంలో బాధిత కుటుంబ సభ్యులకి అందజేశారు. అండగా నిలిచినా మంత్రి శ్రీధర్ బాబుకు వారి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

# నూతన భవన నిర్మాణాల కోసం భూమి పూజ



జయశంకర్ భూపాలపల్లి అక్టోబర్ 16(వుదయం ప్రతినిధి): మహాదేవపూర్ మండలంలోని బేగ్లూర్ గ్రామంలో నూతన భవనాల నిర్మాణం కోసం భూమి పూజ నిర్వహించినట్లు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కట్కూ0 అశోక్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు రాష్ట్ర ఐటీ బారి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు బేగ్లూర్ గ్రామ అభివృద్ధి కోసం ఎం, జి,ఎన్, ఆర్, జి,ఈ, ఎస్ పథకంలో నిధులు మంజూరు చేశారు అన్నారు దానిలో భాగంగా గ్రామపంచాయతీ భవనానికి 20 లక్షల రూపాయలు అంగన్వాడి(1) అంగన్వాడి(2) ఒకదానికి 8 లక్షలు రెండిటి కలిపి 16 లక్షల నిధులు మంజూరు చేశారని తెలిపారు నిర్మాణ పనులు చేపట్టడానికి భూమి పూజ కార్యక్రమం నిర్వహించినట్టు తెలిపారు. గ్రామ అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయించిన మంత్రి శ్రీధర్ బాబుకు గ్రామ ప్రజల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో నాయకులు ఆకుల సమ్మక్క, సల్ల పద్మ ఓదెలు, ఆకుల రాజయ్య,ములుకల పోచమల్లు, బుర్రి శివరాజ్, ఆకుల శ్రీనివాస్, కాంట్రాక్టర్లు పోటు మల్లారెడ్డి, అంకిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# జిల్లా స్థాయి ఖోఖో పోటీల్లో సత్తా చాటిన గురుకుల విద్యార్థినీలు



రాయపర్తి అక్టోబర్ 16 (వుదయం ప్రతినిధి): 69వ ఫెడరేషన్ నిర్వహించిన జిల్లా స్థాయి ఖో ఖో క్రీడా పోటీలలో రాయపర్తి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులు మొదటి స్థానంలో నిలిచి సత్తా చాటారు. ఈ సందర్భంగా గెలుపొందిన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ అభినందనలుతెలియజేశారు. అండర్ 14 విభాగంలో ఏడవ తరగతి చదువుతున్న లాస్య నందిని, శ్రీమాన్య, సలోమి, లాస్య, లక్ష్మీ ప్రసన్న విద్యార్థినిలు ఈ క్రీడా పోటీల్లో పాల్గొని విజయం సాధించారు ఈ సందర్భంగా గెలుపొందిన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్ సరిత,ఉపాధ్యాయ బృందం మెమొంటో అందజేసి ఘనంగా సత్కరించారు.

# కెజిబీవీ ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



మహబూబాబాద్, అక్టోబర్ 16(వుదయం ప్రతినిధి) : కురవి మండలం నేరేడ గ్రామంలోని కేజీబీవీ, మోడల్ స్కూల్ లను ఆకస్మికంగా జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణంలోని కిచెన్ షెడ్, డైనింగ్ హాల్, టాయిలెట్స్, స్టడీ రూమ్స్, తరగతి గదులు, స్టోర్ రూమ్, పరిసరాలను పరిశీలించారు.తరగతి గదిలో జరుగుతున్న విద్యా బోధనలను స్వయంగా పిల్లల విద్యా సామర్థ్యాలను అడిగి తెలుసుకున్నారు. ఏఐ డిజిటల్ తరగతులు, ద్వారా ప్రతీ సబ్జెక్టు మీద పిల్లవిద్యా సామర్థ్యాలను పెంపొంది%శీ%చాలని, అందుకు అనుగుణంగా సంబంధిత టీచర్స్, పిల్లల హాజరు శాతం పెంచాలని సూచించారు,. డైట్ మెనూ ప్రకారం రుచికరమైన, నాణ్యమైన, ఆహారాన్ని అందించాలని, తాజా కూరగాయలు, స్వచ్ఛమైన ఆహార పదార్థాలతోనే బ్రేక్ ఫాస్ట్, లంచ్, డిన్నర్, సిద్ధం చేయాలని సూచించారు.షెడ్యూల్ ప్రకారం పిల్లల యొక్క హెల్త్ ప్రొఫైల్ ను మెయింటైన్ చేస్తూ వైద్య పరీక్షలు నిర్వహించాలని వారి యొక్క ఆరోగ్య మానసిక సమస్యలపై కౌన్సిలింగ్ ఇవ్వాలని, వసతి గృహంలో వైద్య సిబ్బంది నిత్యం అందుబాటులో ఉండే చర్యలు తీసుకోవాలని సూచించారు. వసతి గృహాల పరిసరాలు తరగతి గదులు మరుగుదొడ్లు తదితర ప్రదేశాలలో క్రమం తప్పకుండా పక్కాగా సానిటేషన్ నిర్వహించాలని తద్వారా ఎలాంటి అనారోగ్య సమస్యలు రాకుండా ఉంటుందని అన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని సంక్షేమ వసతి గృహాలు,అంగన్వాడి కేంద్రాలు,పాఠశాలల్లో మండల ప్రత్యేక అధికారులు తహసిల్దారులు, ఎంపీడీవోలు, సంబంధిత అధికారులు ఇప్పటికే ప్రత్యేక డ్రైవ్ ద్వారా మూడు రోజులు అన్ని వసతి గృహాలను తనిఖీలు పరిశీలనలు చేశారని, హెల్త్ ఎడ్యుకేషన్, న్యూట్రిషన్, సానిటేషన్, లపై నిర్లక్ష్యం వహిస్తే శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా కలెక్టర్ వెంట స్థానిక వసతి గృహం స్పెషలాఫీసర్, సంబంధిత సిబ్బంది ఉన్నారు.

# రైతుల శ్రేయస్సు కోసం మంత్రి శ్రీధర్ బాబు అహర్నిశలు కృషి

♦ మహాదేవపూర్ పిఏసిఎస్ చైర్మన్ చల్ల తిరుపతిరెడ్డి



జయశంకర్ భూపాలపల్లి అక్టోబర్ 16(వుదయం ప్రతినిధి): రైతుల శ్రేయస్సు కోసమే రాష్ట్ర ఐటీ పరిశ్రమ శాఖ మంత్రి శ్రీధర్ బాబు అహర్నిశలు కృషి చేస్తారని దానిలో భాగంగానే మహాదేవపూర్ మండలంలోని రైతులకు యూరియా కష్టాలు లేకుండా యూరియా సరఫరా చేసే విధంగా చర్యలు చేపట్టారని మహాదేవపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ చల్లా తిరుపతిరెడ్డి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు సకాలంలో రైతులకు యూరియా అందించి ఆదుకున్న రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం,తోపాటు రైతుల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. యూరియా కోసం రైతులు పడుతున్న ఇబ్బందులను రాష్ట్ర మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి మహాదేవపూర్, పలిమెల మండల రైతులకు సకాలంలో యూరియా అందించి ఆదుకున్నారని తెలిపారు. యూరియా అందాక రైతులు ఇబ్బందులు పడుతున్నారని కోరగానే స్పందించి అధికారులను ఆదేశించి సకాలములో రైతులకు యూరియా అందించారని అన్నారు. రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సహకారంతో మహాదేవపూర్ ఉమ్మడి మండలానికి వచ్చిన 909 మెట్రిక్ టన్నులు (20207 బస్తాలు) యూరియాను దాదాపు 3000 మంది రైతులకు వేల ఎకరాలకు సంబంధించి మిర్చి, వరి, పత్తి, పంటలకు సరిపడే విధంగా యూరియాను పంపిణీ చేయడం జరిగిందని వెల్లడించారు. రైతులకు యూరియా పంపిణి చేయడంలో సహకరించిన వ్యవసాయ శాఖా, పోలీస్ అధికారులు సమన్వయముతో సమయానికి మించి విధులు నిర్వహించి సహకరించిన అధికారులకు సహకార సంఘం సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. అదే కాక ఇటీవల కురిసిన ఆకాల వర్షాలకు ఈ ప్రాంతంలో పంట నష్టం జరిగిన విషయం రైతులు తమ దృష్టికి తీసుకువచ్చానని ఈ విషయాన్ని రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకువెళ్లి రైతులకు ప్రభుత్వం నుండి నష్టపరిహారం కలిగే విధంగా కృషి చేస్తానని వెల్లడించారు.

# మహా రుద్ర యాగ సకల నదీ తీర్థ సంగ్రహణ యాగశాల సంప్రోక్షణ కార్యక్రమం



పరకాల అక్టోబర్ 16 (వుదయం ప్రతినిధి): పరకాల పట్టణంలోని ప్రసిద్ధ శైవ క్షేత్రము శ్రీ కుంకుమేశ్వర స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో బ్రహ్మశ్రీ కోమాళ్ళపల్లి సంపత్ కుమార్ శర్మ పర్యవేక్షణలో నిర్వహించదలచిన కార్తీక మాస మహా రుద్రయాగం ను పురస్కరించుకొని యాగశాల సంప్రోక్షణ కార్యక్రమమును ఘనంగా నిర్వహించదలచినట్లు అర్చకులు కోమాళ్ళపల్లి సంపత్ కుమార్ శర్మ, ఆలయ చైర్మన్ కొలుగూరి రాజేశ్వరరావు మహా రుద్రయాగ సమితి అధ్యక్షులు ఎర్రం లక్ష్మణ్, కన్వీనర్ గందె రవి. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... పరకాల పట్టణంలోనే గతంలో ఎన్నడూ లేని విధంగా సకల జనులంతా ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో విద్యా ఉద్యోగ ప్రాప్తితో సౌఖ్యంగా ఉండాలనే నేపథ్యంతో కార్తీక మాస మహా రుద్ర యాగమును నవంబరు మూడవ తేదీ సోమవారం రోజున నిర్వహించుటకుగాను ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో భాగంగానే నేడు శుక్రవారం రోజున ఉదయము 6:35 నిమిషాలకు వేదమంత్రోచరణలతో నూట ఎనిమిది కలశములతో సకల నదీ తీర్థ సంగ్రహణ పూర్వక యాగశాల సంప్రోక్షణ కార్యక్రమమును అత్యంత వైభవంగా నిర్వహించుటకుగాను భక్తులు సహకరించి అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి అనుగ్రహము పొందాలని కార్తీక మాస మహా రుద్రయాద సమితి కోరడమైనది.

# పరకాల మండలంలో ముమ్మరంగా కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు

పరకాల అక్టోబర్ 16 (వుదయం ప్రతినిధి):తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పరకాల శాసనసభ్యులు గారి చొరవతో పరకాల మండలంలో ముమ్మరంగా సాగుతోందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు అన్నారు. గురువారం రోజున పరకాల మండల పరిధిలోని వెల్లంపల్లి గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇండ్లను పరిశీలించి నిర్మాణం పూర్తి చేసిన వరకు డబ్బులు ఖాతాలో జమ అయునవా లేదా అని లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే ఇసుక ఇటుక కంకర మొదలగు సామాగ్రి విషయంలో ఏదైనా ఇబ్బంది ఉంటే చెప్పాలని అడిగారు. ఈ నెల చివరి వరకు సాదరమైనంత ఎక్కువ మొత్తం గృహ ప్రవేశాలు చేయాలని సూచించారు. మండలంలోని 10 గ్రామాలలో శాసనసభ్యులు 285 కెటాయించగా ఇప్పటి వరకు వివిద



దశలలో పనులు పూర్తి చేసిన 169 లబ్ధిదారులకు వారి ఖాతాల్లో డబ్బులు జమ అయినట్లు తెలిపారు మిగిలిన వారు కూడా త్వరితగతిన పనులు పూర్తి చేయాలని కోరారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ గ్రామ పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

# సౌభాగ్య డిపాజిట్ పథకంతో సౌభాగ్యం మీ ఇంటికి

♦ సహకార బ్యాంకులో మహిళలకు ప్రత్యేక డిపాజిట్ పథకం

♦ 333 రోజులకు 8.5శాతం అత్యధిక వడ్డీ రేటు



మంథని అక్టోబర్ 16 (వుదయం ప్రతినిధి ): ది కరీంనగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ద్వారా దీపావళి కానుకగా మహిళలకు అందిస్తున్న సౌభాగ్యలక్ష్మీ ప్రత్యేక డిపాజిట్ పథకంతో మహిళల ఇంటికి సౌభాగ్యం చేకూరుతుందని మంథని బ్రాంచ్ మేనేజర్ ఉదయశ్రీ అన్నారు. డిపాజిట్ సేకరణలో భాగంగా గురువారం మంథని పట్టణంలోని పలు వీధుల్లో సహకార బ్యాంకు మేనేజర్ ఉదయశ్రీ, బ్యాంకు, సహకార సంఘం సిబ్బంది ఇంటింటికి తిరుగుతూ డిపాజిట్ల పై ప్రచారం చేస్తూ డిపాజిట్ల సేకరణ చేశారు. ఈ సందర్భంగా సహకార బ్యాంకు మేనేజర్ ఉదయశ్రీ మాట్లాడుతూ సహకార బ్యాంకులో సాధారణ పౌరులకు 8శాతం వడ్డీ రేటు, సీనియర్ సిటిజెన్లు, మహిళలకు 8.5శాతం వడ్డీ రేటు కల్పిస్తున్నామని తెలిపారు. పరిమిత కాలం ఉండే ఈ సదా అవకాశాన్ని బ్యాంకు ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు డీఈ సందెబోయిన శ్రీనివాస్, అసిస్టెంట్ మేనేజర్లు పోతరాజు సతీష్ కుమార్, బూడిద వసంత, సహకార సంఘం కార్యదర్శి మామిడాల అశోక్ కుమార్, బ్యాంకు సిబ్బంది అమరేందర్, మహేందర్, మహేశ్వరి, సాయి, సంఘ సిబ్బంది దుబ్బాక సదాశివ్, నారమల్ల విద్యాసాగర్, బొద్దుల సమ్మయ్య, కొత్త స్వప్న, సంగినవేని నరేష్, పైడాకుల రాకేష్, గుడెల్లి మధుమోహన్, రాగం అశోక్, మోత్కూరి సాగర్,తదితరులు పాల్గొన్నారు.

# 18న బంద్ ను విజయవంతం చేయండి



జన్నారం, అక్టోబర్ 16(వుదయం విలేకరి) బీసీ జేఏసీ ఆధ్వర్యంలో ఈనెల 18న తలపెట్టిన బంద్ ను విజయవంతం చేయాలని మున్నూరు కాపు సంఘం గౌరవ అధ్యక్షుడు కొంతం శంకరయ్య, అధ్యక్షుడు కాశెట్టి లక్ష్మణ్ లు కోరారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ సాధన లక్ష్యంగా బీసీ జేఏసీ శనివారం రోజున తెలంగాణ రాష్ట్ర బంద్ కు పిలుపునిచ్చింది. ఈ బందుకు జన్నారం మండలంలోని వర్తక వాణిజ్య సంఘాల వారు, ప్రైవేటు పాఠశాలలు,చిరు వ్యాపారులు తమ వ్యాపార సంస్థలను మూసి ఉంచి తమకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గోపి సత్యనారాయణ, నోముల రాజకుమార్, సలహాదారుడు సీపతి ఆనందం, మండల ఉపాధ్యక్షుడు ఆంద్ర పురుషోత్తం, పట్టణ ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, సహాయ కార్యదర్శి పూదరి నాగన్న, ఆర్గనైజింగ్ సెక్రటరీ మారుతి సతీష్, ప్రచార కార్యదర్శి మహేష్ తదితరులు ఉన్నారు.

# ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి



కరీంనగర్,అక్టోబర్16(వుదయం ప్రతినిధి) ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. గురువారం మానకొండూర్ మండలం నిజాయితీగూడెం గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో జాప్యం జరగకూడదన్నారు. నిర్ణీత గడువులోగా ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకోవాలన్నారు. ఇళ్ల నిర్మాణాలు చేపట్టని వారి ఇళ్లను రద్దు చేసిన అర్హులైన ఇతరులకు ఇస్తామని ఆయన స్పష్టం చేశారు. బిల్లుల చెల్లింపుల్లో ఎలాంటి జాప్యానికి తావులేదని, ఈ విషయంలో ఎవరూ ఆందోళన చెందవద్దన్నారు. పరామర్శ ఇటీవల రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందిన నిజాయితీగూడెం గ్రామానికి చెందిన సామంతుల శ్రీనివాస్ కుటుంబాన్ని గురువారం ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. శ్రీనివాస్ కరీంనగర్ నుంచి స్వగ్రామం నిజాయతీ గూడానికి బైక్ పై వస్తుండగా, చెంజర్ల వద్ద ఫ్లైవర్ పై ఎదురుగా వస్తున్న కారు ఢీకొనడంతో ఫ్లైఓవర్ పై నుంచి ఎగిరి కింద పడటంతో అక్కడికక్కడే మరణించారని తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి చలించిపోయారు. ధైర్యంగా ఉండాలని, అన్ని విధాలుగా తోడుంటామని ఎమ్మెల్యే వారికి భరోసనిస్తూ ఓదార్చారు. ఎమ్మెల్యే వెంట మానకొండూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు కుంబం చిరంజీవి, గ్రామ తాజా మాజీ సర్పంచ్ బోళ్ల మురళీధర్, పార్టీ నాయకులు రామిడి తిరుమల్ రెడ్డి తదితరులు ఉన్నారు.


# సంపాదకీయం

## సముద్రతీరంలో సాంకేతిక అద్భుతం..

కృత్రిమ మేధస్సు (ఏఐ) ప్రపంచాన్ని చాలా వేగంగా మారుస్తోంది. మనిషిలా ఆలోచించి నేర్చుకోవడమే కాదు.. మనిషిలానే తర్కించడం, సామర్థ్యం పెంచుకోవడం వంటి ఎన్నో ప్రత్యేకతలు కలిగి ఉంది. అలుపు, విరామం అన్నది లేకుండా పనిచేసే ఈ సాంకేతిక పరిజ్ఞానం మనిషి సృష్టించిన మరో అద్భుతం. ఈ సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చేయడంలో, వినియోగంలో భారతదేశం కూడా దూసుకెళుతోంది. ప్రస్తుతం కృత్రిమ మేధస్సు వినియోగం అన్ని రంగాల్లోనూ తప్పనిసరి అవసరంగా మారిపోయింది. ఇప్పటికే దేశంలోని కీలక రంగాల్లో దాదాపు 48 శాతం పని కృత్రిమ మేధతోనే నిర్వహిస్తున్నారు. ఇది 55 శాతానికి పెరుగుతుందని అంచనా. చాలా రంగాలు 75 శాతం పైగా కార్యకలాపాలు ఏఐ సాయంతోనే నిర్వహిస్తున్నారని సమాచార సాంకేతిక నిపుణులు అంచనా వేస్తున్నారు. కృత్రిమ మేధస్సు వినియోగంలో ప్రస్తుతం భారతదేశం అభివృద్ధి చెందుతున్న దశలో ఉంది. అనేక రంగాలు ఇప్పుడిప్పుడే ఏఐ సామర్థ్యాన్ని వినియోగించుకునే మార్గాలను అన్వేషించడం ప్రారంభించాయి. రోబోటిక్స్, మెషిన్ లెర్నింగ్, నేచురల్ లాంగ్వేజ్ ప్రాసెసింగ్ వంటి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) టెక్నాలజీ ప్లాట్‌ఫారాలు రోజురోజుకూ వేగంగా అభి వృద్ధి చెందుతున్నాయి. పెరుగుతున్న వినియోగం.. అవగాహన ఓ పక్క ఆరోగ్య సంరక్షణ, విద్య, బ్యాంకింగ్, వ్యవసాయంతో సహా అనేక పరిశ్రమలలో ఏఐ ఉపయోగిస్తుంటే ప్రపంచం నేడు నాలుగో పారిశ్రామిక విప్లవ దశలో ప్రవేశించింది. ఈ దశకు వెన్నుదన్నుగా నిలవడంలో కృత్రిమ మేధస్సు కీలక పాత్ర పోషిస్తోంది. విశాఖ ఈ సాంకేతిక విజ్ఞాన వికాసానికి వేదికై కృత్రిమ మేధస్సుకు పట్టం కట్టే విశాఖపట్నం ఇప్పుడు ప్రపంచ యవనికపై ఓ ప్రముఖ పాత్ర పోషించనుంది. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని విశాఖపట్నం, ఈ సాంకేతిక విప్ల వానికి ప్రధాన కేంద్రంగా ఎదగబోతోంది. గూగుల్ సంస్థ ఇక్కడ భారీ పెట్టుబడితో కృత్రిమ మేధస్సు కేంద్రాన్ని నిర్మించబోతుంది. ఈ ప్రాజెక్టు ద్వారా సుమారు 10 బిలియన్ అమెరికన్ డాలర్ల పెట్టుబడితో దేశంలో ఇప్పటి వరకు వచ్చిన అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి ప్రాజెక్ట్‌గా నిలబడనుంది. దీని ఫలితంగా రాష్ట్రానికి భారీ ఆర్థిక లాభాలు, సుమారు 1.88 లక్షల ఉద్యోగావకాశాలు కలుగనున్నాయి. విశాఖపట్నం కేవలం ఒక తీరప్రాంత నగరం మాత్రమే కాకుండా, గూగుల్ గ్లోబల్ నెట్‌వర్క్‌తో అనుసంధానమైన అంత ర్జాతీయ కృత్రిమ మేధస్సు, సాంకేతిక పరిజ్ఞానం కేంద్రంగా ఎదగబోతోంది. సముద్రగర్భ సబ్‌సీ కేబుల్స్ ద్వారా సింగపూర్, మలేసియా, ఆస్ట్రేలియా వంటి దేశాలతో ఈ కేంద్రం నేరుగా సముద్ర గర్భం నుంచి అనుసంధానించ బడుతుంది. ఇది అంతర్జాతీయ డిజిటల్ మార్కెట్లో స్థానాన్ని మరింత బలోపేతం చేస్తుంది. ఈ కృత్రిమ మేధస్సు కేంద్రం ద్వారా విశాఖ, సమీప ప్రాంత యువతకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం నేర్చుకునే, కొత్త నైపుణ్యాలను అభివృద్ధి చేసుకునే విస్తృత అవకాశాలు లభిస్తాయి. కృత్రిమ మేధస్సు, డేటా సైన్స్, క్లౌడ్ కంప్యూటింగ్ వంటి రంగాల్లో నైపుణ్యాలు సాధించడం ద్వారా యువత ప్రపంచవ్యాప్తంగా సాంకేతిక రంగంలో పోటీ పడగలుగుతుంది. ప్రాంతీయ విద్యాసంస్థలతో భాగస్వామ్యం చేసి, వర్క్‌షాప్‌లు, శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ఈ కేంద్రం నైపుణ్య అభివృద్ధికి దోహదపడుతుంది. చిన్న మధ్య తరహా ఐటీ సంస్థలు అదనంగా, స్థానిక అంకుర సంస్థలు కూడా కృత్రిమ మేధస్సు సేవలను ఉపయోగించి తమ వ్యాపారాలను విస్తరించుకోవచ్చు. కృత్రిమ మేధస్సు కేంద్రం ఏర్పాటుతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సాంకేతిక పరిజ్ఞాన రంగంలో ముందంజ వేసి, దేశ ఆర్థికాభివృద్ధికి కీలక పాత్ర పోషిస్తుంది. విశాఖపట్నం క్షేత్రంలో ఈ ప్రాజెక్టు నిర్మాణం, నిర్వహణలో సృష్టించే ఉద్యోగాలు, నైపుణ్యాల అభివృద్ధి రాష్ట్ర యువతకు సుదీర్ఘ ప్రయోజనాలు కలిగిస్తాయి. సముద్ర తీర నగరం కావడంతో విశాఖ ప్రత్యేకతను సంతరించుకుంది. కేంద్ర రాష్ట్ర విధానాల వల్ల ఇప్పటికే ప్రముఖ దిగ్గజ సంస్థలు విశాఖను పెట్టుబడుల గమ్యస్థానంగా ఎంచుకున్నారు. పర్యావరణహిత ఆధారంగా రూపొం దిన ఈ కేంద్రం పర్యావరణ పరిరక్షణకు కూడా ముఖ్య భాగస్వామ్యం అవుతుంది. దేశం అంతటా డిజిటల్ వృద్ధిని ప్రేరేపించడంతోపాటు, విశాఖను ప్రపంచ కృత్రిమ మేధస్సు మ్యాప్‌లో కీలక కేంద్రంగా నిలబెట్టడంలో ఇది కీలక పాత్ర పోషిస్తుంది. మొత్తం మీద, విశాఖలో ఏర్పడనున్న ఈ కృత్రిమ మేధస్సు కేంద్రం రాష్ట్ర యువతకు నైపుణ్య వికాసానికి వేదికగా నిలవడం ద్వారా ఆంధ్ర ప్రదేశ్ భవిష్యత్తును కొత్త తీరాలకు తీసుకెళ్తుంది.

# దారిద్ర్య నిర్మూలనలో పాలకుల వైఫల్యాలు

పేదరిక నిర్మూలన పేరిట ప్రత్యేకంగా ఏటా ఓ రోజును కేటాయించి జరుపుకొంటూనే ఉన్నాం. అదే అక్టోబర్ 17 అంతర్జాతీయ పేదరిక నిర్మూలన దినం. 'అంతర్జాతీయ పేదరికనిర్మూలన దినోత్సవం' ప్రతి ఏటా అక్టోబర్ 17న నిర్వహించ బడుతోంది. ప్రపంచ వ్యాప్తంగా పేదరికంలో మగ్గుతున్న వారి స్థితిగతులను అర్థం చేసుకుని, పేదరిక నిర్మూలనకోసం కృషి చేసేందుకు ఐక్యరాజ్య సమితి 1990అక్టోబర్ 17న అంతర్జాతీయ పేదరిక నిర్మూలన దినోత్సవం నిర్వహించాలని అధికారికంగాప్రకటించింది. హింసకు అత్యంత హీనరూపం పేదరికం అనేది మహాత్మాగాంధీ మాట. దారిద్ర్యం ఒక సామాజిక, ఆర్థిక సమస్య. ఇది దీర్ఘకాలిక సామాజిక సమస్యగా ఉంది. సమాజంలో ఒక వర్గం కనీస అవసరాలైన ఆహారం, గృహవసతి, దుస్తులు పొందలేని పరిస్థితిని పేదరికం లేదా దారిద్ర్యంఅంటారు. పేదరికంతో బాధపడుతున్న వారిని "పేదలు" అంటారు. పేదలకు ప్రధాన ఆదాయ వనరు ఉపాధి. కాబట్టి, ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించాలి. సరైన ఉపాధి అవ కాశాలు లేని ప్రాంతాల్లో పేదరిక నిర్మూలన కష్టమైన పని. పేదరిక నిర్మూలన, సామాజిక పురోగతి కోసం చేపడుతున్న కార్యక్రమాలకు, పెరుగుతున్న ఆర్థిక అసమానతలు అతిపెద్ద సవాలుగా మారు తున్నాయి". ప్రజల చేతుల్లో డబ్బు ఉన్నంత మాత్రాన ఆర్థిక వ్యవస్థ వృద్ధి చెందినట్లు కాదు, వారికి విద్య, వైద్యం, రుణ సదుపాయం, మెరుగైన మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండాలి. అవన్నీ లేవంటే సమగ్ర అభివృద్ధి జరగడం లేదని భావించాలి. ఐక్యరాజ్య సమితి సుస్థిరాభివృద్ధి లక్ష్యాలలో 2030 నాటికి పేదరికాన్ని నిర్మూలించాలన్నది ఒకటి. కానీ, ఆ గడువు పూర్తయ్యే నాటికి కూడా ప్రపంచ జనాభాలో ఆరు శాతం మంది అంతర్జాతీయ దారిద్ర్య రేఖకు దిగువనే ఉంటారని 2019 జూలైలో ఆ సంస్థ విడుదల చేసిన నివేదిక పేర్కొంది. ప్రస్తుత అభివృద్ధి కార్యక్రమాల ప్రయోజనాలు "పేదలకు బాగానే అందు తున్నాయి. కానీ, నిరుపేదలకు అందడం లేదు". కొందరి గుప్పిట్లోనే సంపద 'దారిద్యానికి అంతం పలికి సంపదను సమానంగా పంపిణీ చేద్దాం' పేరిట ప్రపంచ బ్యాంకు ఇటీవల విడుదల చేసిన నివేదిక ఆసక్తికర అంశాలను వెల్లడించింది. 101 దేశాల్లో 23.1 శాతం మంది పేదరికంలో ఉన్నట్లు తేలింది. ఇందులో సగం 18 ఏళ్లలోపువారే. అధ్యయనం జరిపిన దేశాల్లో 17.5 శాతం వయోజనులు పేదరికంలో మగ్గుతుండగా, 33.8 శాతం చిన్నారులు ఆ దురవస్థలో కూరుకుపోయి ఉన్నారు. 1990 నుంచి 2015 వరకు ప్రపంచంలో అంతర్జాతీయ ప్రమాణాల ప్రకారం దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న (రోజుకు 1.90 డాలర్లు (దాదాపు రూ.135) లేదా అంతకంటే తక్కువ ఆదాయం) వారి సంఖ్య 190 కోట్ల నుంచి 73.5 కోట్లకు తగ్గింది. అంటే, 1990లో మొత్తం జనాభాలో 36 శాతం మంది పేదరికంలో ఉంటే, 2015 నాటికి అది 10 శాతానికి తగ్గింది. 2015 నాటికి అసమానతల వల్ల వృద్ధిలో వెనకబాటు, దారిద్ర్య నిర్మూలనలో సాను కూలంగా పెరిగేటట్లు




చేయడం తొలి లక్ష్యం, వయసు, లింగం వైకల్యం, జాతి, పుట్టుక, మతం, ఆర్థిక వంటి వైరు ధ్యాలతో నిమిత్తం లేకుండా 2030 నాటికి ప్రపంచంలోని ప్రతి ఒక్కరికీ ఆదాయం కనీస అవస రానికి అనుగుణంగా ఉండాలనేది భావన. 2012లో అంతర్జాతీయంగా 90 కోట్ల మంది రోజుకు 1.90 డాలర్ల కంటే తక్కువ కోట్లకు పడి పోయింది. ఈ గణాంకాలు ఎలా ఉన్నా, దుర్భర దారిద్యం ప్రపంచ మానవాళిని దారుణంగా వేధిస్తోంది. 'క్రెడిట్ న్యూస్' నివేదిక ప్రకారం కేవలం ఒక శాతం సంపన్నుల చేతిలో ప్రపంచం లోని సగానికిపైగా సంపద కేంద్రీకృతమై ఉంది. శాస్త్ర, సాంకేతిక విజ్ఞాన రంగాల్లో మానవ మేధ గగన సీమలను చుంబిస్తున్నా సర్వకాల సర్వావస్థల్లో విస్తరిస్తున్న పేదరి కానికి అడ్డుకట్ట వేయడంలో దారుణ వైఫల్యం వెక్కిరిస్తోంది. నేటికీ లక్షల మంది చిన్నారుల బాల్యం దోపిడికి గురవుతోంది. పేదరికంలో మగ్గుతున్న చిన్నారులు తమ హక్కుల్ని, ఆరోగ్యాన్ని, పోషకాల్ని, విద్యావకాశాలను కోల్పోతున్నారు. ఇవాళ అంతర్జాతీయ దారిద్ర్య నిర్మూలన దినోత్సవం జరుపు కొంటున్నాం. ప్రపంచం నుంచి పేదరికాన్ని తరిమి కొట్టడం సహస్రాబ్ది, సుస్థిరాభివృద్ధి లక్ష్యాల్లో కీలకంగా చెప్పుకొన్నారు. కానీ, ఆ లక్ష్యాలు సాకారమయ్యే అవకాశం కనుచూపు మేరలో కనిపించక పోవడమే బాధాకరం. అవమానాల నుంచి, వెలివేతల నుంచి బాధా సర్పదష్టులనూ విముక్తి కలిగించి, అందరి భాగస్వామ్యంతో పేదరికాన్ని పునాదుల నుంచి పరిమార్చడమే నినాదంగా పేదరిక నిర్మూలన దినోత్సవం జరుపుతున్నారు. సర్వత్రా పెనువేగంతో విస్తరిస్తున్న అసమానతలు ఇప్పుడు ప్రపంచానికి అతిపెద్ద సవాలుగా నిలుస్తున్నాయి. దేశాల మధ్య యుద్ధం కాదు, పేదరికంపై సమరం చేయాలని ఆ మధ్య భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇచ్చిన పిలుపును ఈ నేపథ్యంలోనే అర్థం చేసుకోవాల్సి ఉంది. అందరికీ ఉపాధి కల్పించినట్లయితే పేదరికం, ఆదాయ అసమానతలను తగ్గించవచ్చు. ప్రభుత్వం, నీతి ఆయోగ్ ప్రధాన మంత్రి ఆర్థిక సలహా మండలి ఈ అంశంపై దృష్టి కేంద్రీకరించాలి. భారత దేశంలో వ్యవసాయం 50 శాతం శ్రామికులకు జీవనాధారం కల్పిస్తోంది. ఈ రంగం అనుబంధ వృత్తి, వ్యాపారాలు, ఉద్యోగాలను పెద్ద సంఖ్యలో అందించ గలదు. 2022 కల్లా రైతుల ఆదాయాలను సమయాల్లోనే కాదు, పంటలు విరగ పండిన సంవత్సరాల్లోనూ రైతులకు అరకొర ధరలైనా దక్కడం లేదు. అన్నదాతల ఆదాయాలు పెరగనంత వరకు పేదరికాన్ని నిర్మూలించలేం. ఇక భారతీయ శ్రామికుల్లో 92 శాతం అసంఘటిత రంగాల్లోనే పని చేస్తున్నారు. వారికి వేతనాలు బహు తక్కువ. పింఛన్ల వంటి సామాజిక భద్రత భృతులేవీ లభించవు. పైగా పని పరిస్థితులు దుర్భరం. సాంకేతిక పరిజ్ఞానం వేగంగా మారిపోతున్న దృష్ట్యా సంఘటిత రంగ కార్మికులు సరికొత్త ఉద్యోగాల్లో మహిళల వాటా సైతం పెరగాలి. ఇతర దేశాల్లో 50 నుంచి శాతం మంది మహిళలు ఉద్యోగాలు చేస్తుంటే, భారత దేశంలో వారి సంఖ్య కేవలం 24 శాతం. స్థూలంగా చూస్తే భారత్, చైనాలు రెండింటిలో అసమానత ఒకేరకంగా ఉన్నట్లు కనిపించినా భారతీయ పేదలు కనీస అవసరాలు కూడా తీరని దుస్థితిలో ఉన్నారు. విద్య, వైద్యం, ఇతర సేవలూ సరిగ్గా అందడం లేదు. స్వాతంత్ర్యం వచ్చి ఏడు దశాబ్దాలు దాటినా... ఏళ్లయినా రైతులకు ఇప్పటికీ గిట్టుబాటు ధరలను అందించ లేక పోవడం విచారకరం. అనావృష్టి పీడిత ప్రతి పౌరుడికి కొంత ఆదాయం అందించడానికి సార్వజన కనీస ఆదాయ పథకం పెట్టాలని ప్రపంచ మంతటా ప్రతిపాదనలు వస్తున్నాయి. ఈ పథకాన్ని మొదట వృద్ధుల సంక్షేమం కోసం అమలు చేయవచ్చు. దేశ జనాభాలో ఎనిమిది శాతంగా ఉన్న వృద్ధులకు దీనివల్ల ఎంతో ఊరట కలుగుతుంది. తరవాత మిగతా లబ్ధిదారులకు క్రమంగా ఈ పథకాన్ని వర్తింప జేయవచ్చు. అనారోగ్యం ఉపాధి కోల్పోవడం, పంట నష్టం వంటి అనూహ్య విపత్తులతో అతలా కుతలమయ్యే పేదలకు కనీసాదాయ పథకం ఎంతో కొంత ఆసరా ఇస్తుంది. అదే సమయంలో పేదలకు సరైన ఉపాధి కల్పించడం ఎంతో ముఖ్యం.


రామ కిష్టయ్య సంగన భట్ల...

# సత్యాన్వేషణే ఆయన ధర్మం చరిత్ర రచన ఆయన తపస్సు.



ఆంధ్రుల చరిత్రను శాస్త్రీయ పద్ధతిలో ఆవిష్కరించిన ప్రథమ చరిత్రకారుడు, నిర్భయ పత్రికా సంపాదకుడు, సమగ్ర రచయితగా ప్రసిద్ధి పొందిన చిలుకూరి వీరభద్రరావు తెలుగు జాతి ఆత్మగౌరవ చరిత్రలో ఒక శాశ్వత స్తంభం. ఆయన చరిత్ర పరిశోధన కేవలం శాస్త్రీయ కృషి మాత్రమే కాకుండా, ఒక జాతి ఆత్మను మేల్కొలిపిన పునాదిగా నిలిచింది. ఆంధ్రుల మూలాలు, సంస్కృతి, సాహిత్యం, రాజకీయం అన్నింటినీ సమగ్రంగా ఆవిష్కరించడానికి తన జీవితాన్ని అంకితం చేసినందుకే ఆయనను "ఆంధ్ర చరిత్ర చతురానన"గా గౌరవించారు. 1872 అక్టోబర్ 17న పశ్చిమ గోదావరి జిల్లాలోని రేలంగి గ్రామంలో ఒక పేద కుటుంబంలో జన్మించిన వీరభద్రరావు చిన్నతనం నుంచే అసాధారణ మేధస్సును ప్రదర్శించారు. ఆ కాలంలో ఇంగ్లిష్ విద్య ఒక కొత్త దారిని చూపిస్తున్నప్పుడు, ఆయన పాశ్చాత్య విద్యతో పాటు భారతీయ సంస్కృతిని గుండెల్లో దాచుకున్నారు. విద్యార్జనతో పాటు ఆయనలో దేశభక్తి భావం మేల్కొంది. కష్టసాధ్యమైన పరిస్థితుల్లోనూ విద్యపై అపారమైన ఆసక్తితో సంస్కృతం, ఆంధ్ర భాషల్లో ప్రావీణ్యం సాధించారు. ఆయన విద్యార్జన కేవలం పుస్తక పరిధిలో మాత్రమే కాకుండా చుట్టూ ఉన్న సమాజాన్ని పరిశీలించి అర్థం చేసుకునే లోతైన జ్ఞానాన్వేషణగా మారింది. వీరభద్రరావు వృత్తి ప్రారంభం పత్రికా సంపాదకత్వంలో జరిగింది. ఆ కాలంలో పత్రికలు ప్రజల్లో చైతన్యం కలిగించడంలో ప్రధాన పాత్ర పోషించేవి. ఆయన పనిచేసిన దేశోపకారి, ఆంధ్ర దేశాభిమాని, విబుధ రంజని, ఆంధ్రకేసరి, సత్యవాది వంటి పత్రికలు జాతీయోద్యమానికి, ఆత్మగౌరవ ఉద్యమానికి వేదికలుగా నిలిచాయి. ఆయన రచనలు నిష్పక్షపాతంగా, నిర్భయంగా ఉండేవి. ఏదైనా సామాజిక అన్యాయం, రాజకీయ మోసం, విద్యా వెనుకబాటు గమనించినప్పుడు ఆయన కలం ధర్మ యోధునిలా స్పందించేది. ఆ కాలంలో తెలుగునాట పత్రికా సంపాదకత్వం అంటే కేవలం వ్యాసరచన కాదు ం ప్రజా చైతన్యానికి దిశానిర్దేశం. ఆ పాత్రను ఆయన అత్యంత సమర్థంగా నిర్వర్తించారు. అయితే ఆయన ఖ్యాతికి మూలం పత్రికా రంగం కాక, చరిత్ర పరిశోధనే. ఆంధ్రుల చరిత్ర రచనకు ఆయన చేసిన కృషి అసమానము. 1909 నుండి 1912 వరకు మద్రాసు (చెన్నై)లో నివసిస్తూ ఆయన ఐదు సంపుటాల ఆంధ్రుల చరిత్ర గ్రంథాన్ని రచించారు. విజ్ఞాన చంద్రికా మండలి ప్రచురించిన ఈ గ్రంథాలు తెలుగువారి జాతీయ చైతన్యానికి మూల స్తంభాలయ్యాయి. చరిత్రను కేవలం వృత్తాంతాల సమాహారంగా కాకుండా, ఆంధ్రుల ఆవిర్భావం, వలసలు, రాజకీయ వ్యవస్థ, సంస్కృతి, భాష, సాహిత్యం, సామాజిక నిర్మాణం వంటి అన్ని కోణాల నుండి విశ్లేషించిన ఆయన కృషి ఆధునిక చరిత్రా రచనకు మార్గదర్శకం అయింది. ఆయన పరిశోధనా వైఖరి పూర్తిగా స్వతంత్రంగా ఉండేది. నిజాన్ని నిర్భయంగా చెప్పడం ఆయన ధర్మంగా భావించేవారు. తన సిద్ధాంతాలను నిరూపించడానికి ఆరోగ్యం, ఆస్తి, సమాజ ఒత్తిడిని కూడా లెక్క చేయకుండా పరిశోధనలో తలమునకలయ్యారు. "సత్యమే సత్పరిశోధన లక్షణం" అనే నమ్మకంతో ఏ మూలాధారాన్నీ అనవసరంగా తిరస్కరించకుండా శాస్త్రీయ పద్ధతిలో అధ్యయనం చేశారు. ఆంధ్రుల చరిత్ర ప్రచురణ అనంతరం ఆయన సిద్ధాంతాలు విస్తృత చర్చలకు దారితీశాయి. ఆ కాలంలో చరిత్రా గ్రంథాల సంఖ్య తక్కువగా ఉండటంతో ఆయన పద్ధతి కొత్తదిగా, కొందరికి వివాదాస్పదంగా అనిపించింది. కొంతమంది పండితులు ఆయన నిర్ధారణలపై విమర్శలు చేశారుబీ కొంతమంది పుస్తక రూపంలో ప్రతివాదాలు కూడా రాశారు. అయినప్పటికీ, ఆంధ్ర చరిత్రను శాస్త్రీయ పద్ధతిలో స్థాపించడానికి మొదటి అడుగు ఆయనదే. అందుకే 1928లో నంద్యాలలో జరిగిన ఆంధ్ర మహాసభలో సర్వేపల్లి రాధాకృష్ణన్ అధ్యక్షతన ఆయనను "ఆంధ్ర చరిత్ర చతురానన" అనే బిరుదుతో సత్కరించారు. ఈ బిరుదు ఆయన కీర్తికి మకుటం ధరింప చేసినట్లయింది. వీరభద్రరావు రచనా ప్రస్థానం విస్తృతమైనది. ఆంధ్రుల చరిత్రతో పాటు ఆయన రాజమహేంద్రపుర చరిత్రము, జీర్ణ కర్ణాట రాజ్య చరిత్రము, తిక్కన సోమయాజి, తిమ్మరుసు మంత్రి, శ్రీనాథ కవి, శివాజీ చరిత్ర, వరలక్ష్మీ విలాసము, హిందూ సంసారము వంటి అనేక గ్రంథాలను రచించారు. ఆయన రచనలు వాస్తవాధారితమైనవి, చరిత్రలో వ్యక్తుల ప్రాముఖ్యతను నిష్పాక్షికంగా చిత్రించినవి. ఆయన చరిత్రను కేవలం రాజుల వృత్తాంతంగా కాకుండా ప్రజల జీవన స్రవంతిగా చూపారు. ప్రజల్లో చైతన్యం కలిగించేందుకు ప్రసంగాలు, వ్యాసాలు, పాఠశాలల్లో సదస్సులు నిర్వహించారు. ఆయన ప్రేరణతో అనేక గ్రామాల్లో విద్యా కేంద్రాలు, గ్రంథాలయాలు స్థాపించ బడ్డాయి. ఆయన సాహిత్య విమర్శకుడిగానూ పేరుపొందారు. కట్టమంచి రామలింగారెడ్డి వంటి ప్రముఖ విమర్శకులు వీరభద్రరావు గారి విమర్శన దృష్టిని ప్రశంసించారు. ఆయన వాక్యనిర్మాణం, భాషా పటిమ, విశ్లేషణా గాంభీర్యం తెలుగు శాస్త్రీయ రచనలో ఒక కొత్త దారిని చూపించాయి. వీరభద్రరావు అధికార, పదవుల పట్ల అసక్తి చూపలేదు. తన కృషి విలువను కాలం గుర్తించక పోయినా, సత్యాన్వేషణలో తగ్గలేదు. పేదరికం, అనారోగ్యం, విమర్శలు ఆయనను కదిలించలేక పోయాయి. ఆయన జీవితం ఒక యజ్ఞం ం ఆంధ్రుల చరిత్ర యజ్ఞం. 1939లో ఆయన కన్ను మూశారు. కానీ ఆయన సృష్టించిన ఆంధ్రుల చరిత్ర గ్రంథం ఆంధ్ర భూమికి శాశ్వత వారసత్వంగా నిలిచింది. చిలుకూరి వీరభద్రరావు కృషి తరం తరాలకు ఆదర్శంగా నిలిచింది. విద్య, చైతన్యం, దేశభక్తి అనే మూడు స్తంభాలపై ఆయన జీవితం నిర్మించ బడింది. ఆంధ్ర చరిత్ర ఉన్నంతకాలం చిలుకూరి వీరభద్రరావు పేరు నిలిచి ఉంటుంది. ఆయన పరిశోధనా పద్ధతి, రచనా ధోరణి, జ్ఞాన నిబద్ధత ఇవన్నీ నేటి చరిత్రకారులకు మార్గదర్శకంగా, ఆదర్శంగా నిలుస్తున్నాయి. ఆంధ్రుల ఆత్మగౌరవ గాథకు ప్రాణం పోసిన చరిత్రకారుడు చిలుకూరి వీరభద్రరావే.

# అసమాన కలం యోధుడు షహీద్ షోయబుల్లా ఖాన్

పెన్నును గన్నుగా మార్చి, అక్షరాలను బుల్లెట్లుగా ప్రయోగించి, నాటి నిరంకుశ నిజాం పాలనకు వ్యతిరేకంగా రాజీలేని రచనలతో నిజాం ప్రభుత్వానికి నిద్దుర పట్టనీయకుండా వణికించిన షోయబ్ ఉల్లా ఖాన్ అక్షర వీరుడు. ప్రజల కోసం కలం పట్టి ప్రాణాలను తృణప్రాయంగా వదలిన ధీరుడు. పాత్రికేయ వృత్తికే వన్నె తెచ్చిన నిజాయితీ పరుడు. తన రచనలతో తెలంగాణ పాత్రికేయ చరిత్రలో సుస్థిర స్థానం పొందిన కలం యోధుడు. లక్ష్య సాధనలో ప్రాణ త్యాగం చేసిన అమరుడు. నిఖార్సైన వాడి వేడితో కూడిన తన రచనల ద్వారా నిజాం ప్రభుత్వ విధానాలను, రజాకార్ల దుశ్చర్యలను ఎండగట్టిన నిబద్ధత కలిగిన పాత్రికేయుడు. తన స్వేచ్ఛా రచన జీవితానికి చరమగీతం పాడుతుందని తెలిసినా వెనుకంజ వేయని మేరు నగ ధీరుడు. అపూర్వ త్యాగ ధనుడు. షోయబ్ ఉల్లాఖాన్ 1920, అక్టోబరు 17 న ఖమ్మం జిల్లా సుబ్రవేడులో జన్మించాడు. తండ్రి హబీబుల్లా ఖాన్. తల్లి లాయహున్నీసా బేగం. వారి కుటుంబం ఉత్తర ప్రదేశ్ నుంచి నిజాం ప్రాంతానికి వలస వచ్చి ఇక్కడ స్థిరపడింది. షోయబ్ ఉస్మానియా విశ్వ విద్యాలయం నుండి బిఎ, జర్నలిజం డిగ్రీ పూర్తి చేశాడు. బొంబాయిలో ఇంటర్మీడియట్ గ్రేడ్ డ్రాయింగ్ పరీక్ష కూడా ఉత్తీర్ణుడైనాడు. తన కుమారునిలో గాంధీ మహాత్ముని పోలికలున్నాయని భావించి హబీబుల్లాఖాన్... 'షోయబుల్లా గాంధీ' అని ముద్దుగా పిలుచుకునే వాడు. గాంధీ లాగానే షోయబ్ కూడా తాను నమ్మిన మార్గంలో ప్రయాణించడంలో నిబద్ధతను, మొండితనాన్ని ప్రదర్శించాడు. తెలంగాణ అగ్నిగోళంలా మండుతున్న కాలమది. నిరంకుశ పాలన, దోపిడీ, దౌర్జన్యాలు సాగదంటూ సామాన్యుడు సమరం సాగిస్తున్న సమయమది. అది పత్రికలపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతున్న కాలం. ప్రభుత్వానికి వ్యతిరేకంగా వార్తా ప్రచురణ చేయడానికి సాహసించని గడ్డుకాలం. ఉస్మానియా యూనివర్సిటీలో గ్రాడ్యుయేషన్ పూర్తిచేసి, ప్రజాస్వామ్య కాంక్షతో దుర్మార్గ పాలనను ఎదురించే చైతన్యంతో క్యాంపస్ నుంది షోయబుల్లా ఖాన్ బయట కొచ్చాడు. సమ సమాజం కోసం, అణగారిన అమాయక ప్రజల కోసం ఏదో చేయాలన్న తపన బలంగా ఉన్న షోయబ్ జాతీయోద్యమ స్ఫూర్తితో జర్నలిజాన్ని వృత్తిగా ఎంచు కున్నాడు. చిత్తశుద్ధి, అంకితభావం, నిబద్ధత కలిగిన జర్నలిస్ట్ గా జీవితం ప్రారంభించాడు. మొదట షోయబ్ 'తేజ్ 'అనే ఉర్దూ పత్రికలో ఉప సంపాదకుడిగా చేరాడు. నిరంకుశ నిజాం ప్రభుత్వం, ఆయన తాబేదార్లయిన రజాకార్ల దౌర్జన్యాలు, అరాచ కాలను తీవ్ర స్థాయిలో విమర్శిస్తూ వార్తలనే అస్త్రాలను సంధించాడు. ప్రజా సమస్యలపై పాలకులను నిలదీస్తూ ప్రజల్లో చైతన్యం తెచ్చే ప్రయత్నం చేశాడు. చివరకు 'తేజ్' పత్రికను నిషేధించారు. కణకణ మండుతున్న నిప్పుకణికల్లాంటి షోయబుల్లాఖాన్ అక్షరాలకు ప్రచురణ అవకాశం అప్పటికే ముందుముల నర్సింగ రావు నిర్వహణ లోని రయ్యత్ పత్రిక కల్పించింది. ఆయన స్వతంత్ర భావ ప్రకటనలకు ఆ పత్రిక వేదిక అయింది. కొంత కాలానికి నిజాం ప్రభుత్వం 'రయ్యత్' పత్రికను మూసి వేయించింది. నిజాం దౌర్జన్యాన్ని ఎదిరించడానికి సొంత పత్రిక ఉంటేనే మంచిదను కున్నాడు షోయబుల్లా ఖాన్. మాజీ ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణా రావు సహాయంతో భార్య, తల్లి నగలను అమ్మి ఇమ్రోజ్ ను స్థాపించాడు. 1947 నవంబర్ 17న మొదటి సంచిక వెలువడింది. బూర్గుల రామకృష్ణారావు ఇంట్లో ఇమ్రోజ్ ఆఫీస్ ఉండేది. ఉర్దూలో ఇమ్రోజ్ అంటే ఈ రోజు. పాలక వర్గాల దౌర్జన్యాలను, దోపిడీని చీల్చి చెండాడాడు. 'ఇమ్రోజ్' దిన పత్రిక తొలి సంచిక 1947 నవంబరు 17 వ తేదీన వెలువ డింది. నిజాం సంస్థానాన్ని ఇండియన్ యూనియన్ లో విలీనం చేయాల్సిందేనని ఖరాఖండిగా చెబుతూ సంపాదకీయాలు రాశాడు. విశాల దేశ ప్రయోజనాల దృష్ట్యా విలీనం తప్పనిసరి అని పేర్కొన్నాడు. పదునైన విమర్శనాస్త్రాలు సంధించాడు. ఎక్కడ ఏ మూలన నిజాం ఏలుబడిలో ఆగడాలు చెలరేగుతున్నా, ఎక్కడ ఆర్మీ క్యాంప్స్ ఉన్నా వాటి గురించి నిర్భయంగా రాసేవాడు. హైదరాబాద్ ఇండియాలో విలీనం కావాల్సిందేనని తన రాతలతో స్పష్టం చేసేవాడు. నిజాంకు వ్యతిరేకంగా ఉన్న ముస్లిం విద్యావంతుల అభిప్రాయాలను ప్రచురించే వాడు. నిజాం మొండి తనానికి, రజాకార్ల ఉన్మాదానికి ఎక్కువ బలవుతోంది పేద ముస్లిం కుటుంబాలు, యువకులేనని ఎన్నో సార్లు ఆవేదన చెందాడు. రచనల ద్వారా బహిర్గతం చేశాడు.

# జనహితమే లక్ష్యంగా కాంగ్రెస్ పాలన

♦ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ



కరీంనగర్, అక్టోబర్16( వృదయం ప్రతినిధి) ప్రజాహితమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తున్నదని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. గురువారం ఎల్ఎండీ కాలనీలో ప్రజాభవన్ లో తిమ్మాపూర్ మండలానికి చెందిన 72 మందికి సీఎంఆర్ఎఫ్ కింద మంజూరైన 19 లక్షల 51వేల రూపాయల విలువ చేసే చెక్కులు ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని అనేక పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పేదలకు అన్యాయం జరిగిందన్నారు. కొత్త రేషన్ కార్డులు, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇవ్వకుండా ప్రజలను దగా చేశారని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక అనతికాలంలోనే కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు,ఉచిత విద్యుత్ అందిస్తున్నదని, ఉచిత బస్సు ప్రయాణం వల్ల నగటు మహిళలకు వేలు జరుగుతోందని,ప్రతిరోజూ పట్టణాలకు వెళ్లి షాపుల్లో పని చేసే మహిళలకు నెలకు కనీసం వెయ్యి రూపాయల మేరకు బస్ చార్జీల ఖర్చు తప్పుతున్నాయన్నారు. రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యం పంపిణీ చేయడం ప్రజల నుంచి సర్వత్రా హర్షం వ్యక్తమవుతున్నదని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అలాగే ప్రజల ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నదని, అందులో భాగంగానే ప్రభుత్వ ఆస్పత్రులు, ఆరోగ్య కేంద్రాల్లో మందులను అందుబాటులో ఉంచడమే కాకుండా వాటిలో మౌలిక సదుపాయాలు కల్పిస్తోందన్నారు. ప్రైవేటు ఆస్పత్రులను వెళ్లకుండా ప్రభుత్వ ఆస్పత్రుల్లో చికిత్సలు చేయించుకోవాలన్నారు. ప్రైవేటు ఆస్పత్రుల్లో చికిత్సలు చేయించుకున్న నిరుపేదలకు ప్రభుత్వ పరంగా కొంత మేరకు ఆదుకోవాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి సహాయ నిధి(సీఎంఆర్ఎఫ్) ద్వారా సాయం అందజేస్తున్నామన్నారు. నిమ్స్ ఆస్పత్రుల్లో లక్షల్లో ఖర్చయ్యే వైద్య చికిత్సల కోసం ఎల్వోసీ ఇప్పిస్తున్నామన్నారు. దీని వల్ల పేదలకు పెద్ద మొత్తంలో ఆర్థిక ప్రయోజనం చేకూరుతుందని ఆయన తెలిపారు. సీఎంఆర్ఎఫ్ కింద తిమ్మాపూర్ మండలానికి ఇప్పటి వరకు 20 విడుతలుగా 1364 మందికి 3,50,32,900 రూపాయలు మంజూరు కాగా, వాటిని చెక్కుల రూపంలో లబ్ధిదారులకు పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మినారాయణగౌడ్, మండల పార్టీ మాజీ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, పార్టీ నాయకులు గోపు మల్లారెడ్డి, తుమ్మనపల్లి శ్రీనివాసరావు, కుంట రాజేందర్ రెడ్డి, గంకిడి లక్ష్మారెడ్డి, పోలు రాము, రమేశ్, చింతల లక్ష్మారెడ్డి, గొట్టెముక్కుల సంపత్ రెడ్డి, కొత్త తిరుపతిరెడ్డి, చింతల తిరుపతిరెడ్డి, డాక్టర్ లక్ష్మణ్, రాయమల్లు తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక రవాణాలో పర్యవేక్షణ లోపం రాకుండా కఠినంగా వ్యవహరించాలి



జయశంకర్ భూపాలపల్లి అక్టోబర్ 16(వృదయం ప్రతినిధి): ఇసుక రవాణాలో పర్యవేక్షణ లోపం రావొద్దని కఠినంగా వ్యవహరించాలని భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలో ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక సరఫరాపై రెవెన్యూ, పోలీస్, అటవీ, మైనింగ్, గృహ నిర్మాణ, పంచాయతి రాజ్ తదితర శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నంబర్ ప్లేట్లు లేని వాహనాలను తక్షణం సీజ్ చేయాలని, అలాగే అక్రమ ఇసుక రవాణాను అరికట్టేందుకు ఏర్పాటు చేసిన స్పెషల్ టాస్క్ ఫోర్స్ బృందాలు నిరంతర పర్యవేక్షణ చేయాలని సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన రీచ్ ల నుండి మాత్రమే ఇసుక రవాణా చేయాలని స్పష్టం చేశారు. లబ్ధిదారుల జాభితా, ఇతర ప్రభుత్వ పనులు పూర్తి అయిన వివరాలు ఎంపిడిఓ కు ఇవ్వాలని, పూర్తి అయిన పనులకు ఇసుక రవాణాను అరికట్టాలని తెలిపారు. మన జిల్లా ప్రజలకు మాత్రమే ఇసుక సరఫరా చేయాలని, ఇతర జిల్లాలకు లేదా ప్రాంతాలకు రవాణా పూర్తిగా నిషేధమని స్పష్టం చేశారు. సరిహద్దుల్లో సిసి కెమెరాలు ఏర్పాటు ద్వారా పటిష్ట పర్యవేక్షణ చేయాలని తెలిపారు. అక్రమ ఇసుక నిల్వలు ఉంచితే అవి సీజ్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు మాత్రమే ఇసుక రవాణాకు అనుమతి ఉంటుందని తెలిపారు. ఒక రోజుకు ఒక వాహనానికి మాత్రమే జారీ చేసిన కూపన్ ఆధారంగా ఒక ట్రిప్పు రవాణాకు అనుమతి ఉంటుందని, కూపన్ లేని వాహనాలను సీజ్ చేయాలని ఆదేశించారు. అధిక లోడు వేసే వాహనాలపై సీజ్ చేయడంతో పాటు జరిమానాలు విధించడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ గృహ నిర్మాణదారులు ఇసుక కొరకు తమ గ్రామపంచాయతీ కార్యదర్శి ద్వారా కూపన్ పొందాలని, గుర్తించిన రీచ్‌ల నుండి మాత్రమే రవాణా చేయాలని సూచించారు. ఆదివారాలు మరియు ప్రభుత్వ సెలవు దినాల్లో ఇసుక రవాణాకు అనుమతి ఉండదని ఆయన స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ విధుల నిర్వహణ లో నిర్లక్ష్యం వహిస్తే విధుల నుండి సస్పెండ్ చేస్తామని హెచ్చరించారు. మండలాల్లో తహసిల్దార్, ఎంపీడీవో, ఎంపీవోలు సంయుక్తంగా జిపివోలకు అవగాహన సమావేశం నిర్వహించాలని తెలిపారు. మండలం, మున్సిపల్ స్థాయిలో ఏర్పాటు చేసిన టాస్క్ ఫోర్స్ టీము అధికారులు, జిపివోలు, పోలీస్, టి ఎస్ ఎమ్డిసి అధికారులు నిరంతర తనిఖీలు చేయాలని ఆదేశించారు. నిర్దేశించిన సమయపాలన పాటించాలని రీచ్ లలో రెండు షిఫ్ట్ లు పర్యవేక్షణ చేసేలా అధికారులను నియమించాలని తెలిపారు. ఇసుక రవాణాలో జిల్లాకు ఎలాంటి చెడ్డ పేరు తెవొద్దని పారదర్శకంగా, నిస్పక్షపాతంగా, కఠినంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. ఎస్పి కిరణ్ ఖరే మాట్లాడుతూ అక్రమ ఇసుక రవాణాను కంట్రోల్ చేయాల్సిన బాధ్యత అన్ని శాఖల అధికారులపై ఉందని తెలిపారు. పటిష్ట పర్యవేక్షణ వల్ల ఫలితాలు ఉంటాయని తెలిపారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తే క్రమబద్ధీకరణ జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రతిరోజు జారీ చేసిన కూపన్ల నివేదిక అందజేయాలని తెలిపారు. తక్షణ సమాచారాన్ని వాట్సప్ గ్రూపులో పెట్టాలని తెలిపారు. ప్రతి పోలీస్ స్టేషన్ లో ట్రాక్టర్ల జాబితా అందుబాటులో ఉండాలని తెలిపారు. ఈ సమావేశంలో అటవీ శాఖ అధికారి నవీన్ రెడ్డి, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, మైనింగ్ ఏడి జయరాజు, డిపిఓ శ్రీలత,భూపాలపల్లి నియోజకవర్గ మండలాల తహసిల్దార్లు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

# అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ లో ముందస్తు దీపావళి సంబరాలు



కరీంనగర్,అక్టోబర్16(వృదయం ప్రతినిధి): దీపావళి పండుగ వెలుగులు నింపే పండుగ అని మరియు ఆనందోత్సవాల మధ్య వేడుకగా నిర్వహించుకునేటువంటి గొప్ప పండుగని, చీకటిపై వెలుగు మరియు చెడుపై మంచి సాధించిన విజయం ఈ పండుగను సూచిస్తుందని మరియు నరకాసురుడిని శ్రీకృష్ణుడు సంహరించిన సందర్భంగా ఈ వేడుకలను చాలా గొప్పగా జరుపుకుంటారని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో ముందస్తుగా నిర్వహించినటువంటి దీపావళి సంబరాలకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు ప్రారంభానికి ముందు ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి శ్రీ మహాలక్ష్మి మాత విగ్రహానికి పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు ప్రజలు ఇళ్ళకు, వీధులకు దీపాలను అలంకరిస్తారని మరియు అన్ని మతాలవారు ఈ పండుగను జరుపుకోవడం ప్రత్యేకత అని వారు గుర్తు చేశారు. ప్రజలందరూ బాణాసంచా కాల్చి వేడుకలు జరుపుకోవడం ఒక ఆనమయితిగా వస్తున్నదని నేటికీ ఆ ఆనవాయితి కొనసాగించడం హర్షించదగ్గ విషయం అయినప్పటికీ ప్రకృతి పరంగా కాలుష్యం చోటు చేసుకుంటుందని తెలిపారు. మిఠాయిలు పంచుకుంటారని గృహాలను దీపాలతో అలంకరించుకొని ఆనంద కోలహాలంతో భారతీయ సంస్కృతి ప్రతిబింబించేలా జగతిని జాగృతం చేసే విధంగా ఈ పండుగను చాలా గొప్పగా జరుపుకుంటారని చెప్పారు. ప్రజలందరూ ముఖ్యమైన విషయాన్ని దృష్టిలో పెట్టుకోవాలని టపాసులను కాల్చడానికి దూరంగా ఉండాలని మరియు బాణాసంచాను కాల్చడంతో ప్రకృతిలో కాలుష్యం ఏర్పడుతుందని మరియు ప్రకృతి యొక్క విశిష్టత కోల్పోవడం జరుగుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం శ్రీ మహాలక్ష్మి మాతను పూజిస్తారని తెలుపుతూ చూడ చక్కటి దీపావళి వచ్చింది – ఆనందాన్ని తెచ్చింది దీపావళి, దీపావళి – శుభ దీపావళి నృత్యాలు ప్రధానంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి నరకాసుని వద నాటిక అద్యంతం ఆకట్టుకున్నది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు

# బీసీ బంద్ పోస్టర్ ఆవిష్కరణ!

♦ జెసి చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్

హనుమకొండ, అక్టోబర్ 16(వృదయం జిల్లా ప్రతినిధి) : హన్మకొండ నక్కలగుట్ట కాకతీయ హరిత హెూటల్ నందు ఈ నేల 18న బీసీ జేఏసీ ఆధ్వర్యంలో జరిగే బీసీ బంద్ విజయవంతం చెయ్యాలని బంద్ పోస్టర్ ను బీసీ జేఏసీ ఆవిష్కరించారు. ఈ సందర్బంగా బీసీ జేఏసీ వరంగల్ ఉమ్మడి జిల్లా చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ మాట్లాడుతూ, ఈ రాష్ట్రములో విద్య, కార్పొరేట్ రంగాలు అన్ని అగ్రవర్ణాల గుప్పిట్లో ఉన్నాయిని, ఈ బంద్ ను విఫలం చెయ్యాలని కుట్రలు చేస్తున్నారని, బంద్ కు సహకరించకపోతే ఖాబర్దార్ అని అన్నారు. ఈ నేల 18 న జరుగుతున్న బంద్ కు వరంగల్ ఉమ్మడి జిల్లాలోని విద్యాసంస్థలు, వాణిజ్య సంస్థలు, పెట్రోల్ బంకులు, సినిమా హల్ లు, హెూటల్, బస్సులు, ఆటోలు, షాపింగ్ మాల్ లు,ఇంకా మిగితా అన్ని సంస్థలు స్వచ్ఛందంగా బంద్ లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఓబీసీ చైర్మన్ సంగం రెడ్డి సుందర్ రాజ్ మాట్లాడుతూ బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించాలని ఆర్డినెన్స్ తీసుకొచ్చిన ప్రభుత్వం దాన్ని కాపాడుకోవడం కోసం చేస్తున్న ప్రయత్నాలు హాస్యాస్పదంగా ఉన్నాయని అన్నారు. బీసీలకు రిజర్వేషన్లు కాపాడుకోలేని ప్రభుత్వం అసలు కులగణన ఎందుకు చేసిందని ప్రశ్నించారు. కేంద్రంలో ఉన్న బిజెపి పార్టీ బీసీ రిజర్వేషన్ విషయంలో నిర్లక్ష్యంగా ఉందన్నారు. ఇడబ్ల్యూఎస్ రిజర్వేషన్ విషయంలో ఇలాంటి డిమాండ్ లేకున్నా చట్టం తక్షణమే రూపొందించారు. కాని బీసీ వర్గాల సమస్యలు దశాబ్దాలుగా ఉన్నప్పటికీ ప్రాధాన్యత ఇవ్వకపోవడం బీసీల పట్ల బిజెపి వైఖరి తెలియజేస్తుందన్నారు. రిటైర్డ్ ప్రొఫెసర్ కూర కూరపాటి వెంకట్ నారాయణ మాట్లాడుతూ రిజర్వేషన్ల కోసం చేసే పోరాటాలను, రాజ్యాధికార పోరాటాలు మిళితం చేసి సరికొత్త ఉద్యమాలను నిర్మించాల్సిన అవసరం బీసీ సమాజం గుర్తించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ మాజీ చైర్మన్ సాంబారి సమ్మరావు బీసీ జేఏసీ నాయకులు దొడ్డపల్లి రఘుపతి, దాడి మల్లయ్య యాదవ్, బోనగాని యాదగిరి గౌడ్, వైద్యం రాజగోపాల్, తమ్మేలా శోభరాణి, గడ్డం భాస్కర్, పెరిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు డా. సంగాని మల్లేశ్వర్, కుమ్మరి సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆకారపు మోహన్, వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు పల్లెపు సమ్మయ్య, పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు బచ్చు ఆనందం, మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షులు ఆడెపు రవీందర్, యాదవ్ సంఘం జిల్లా అధ్యక్షులు గిరిబోయిన రాజయ్య యాదవ్, నాయి బ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షులు నాగవెల్లి సురేష్, రజక సంఘం జిల్లా అధ్యక్షులు సాంబరాజు అంకయ్య, గోపా జిల్లా అధ్యక్షులు కాకతీయ యూనివర్సిటీ ఈసీ మెంబర్ డా. చిర్ర రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



బీసీ బంద్ పోస్టర్ ను ఆవిష్కరించిన బీసీ జేఏసీ

# నవంబర్ 16న కమ్మ సంఘం వనసమారాధన



ఖమ్మం అక్టోబర్ 16 (వృదయం ప్రతినిధి): కమ్మ మహాజన సంఘం ఆధ్వర్యంలో నవంబర్ 16న జరగబోయే కార్తీక మాస వనసమారాధన ఏర్పాట్లపై గురువారం స్వర్ణ భారతి కమ్మ వారి కళ్యాణ మండపంలో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వేదిక అలంకరణ, అతిథుల స్వాగతం, సాంస్కృతిక కార్యక్రమాలు, పిల్లలకు వినోదం, భోజన ఏర్పాట్లు, పూజా విధులు వంటి అంశాలపై చర్చించి సమగ్ర ప్రణాళిక సిద్ధం చేశారు. సమావేశంలో అనేక మంది ప్రముఖులు మాట్లాడారు. సంఘం అధ్యక్షుడు కొల్లు రఘు సత్యనారాయణ, కార్యదర్శి చావా రాము మాట్లాడుతూ ం వనసమారాధన ఏర్పాట్లు వేగంగా పూర్తి చేయడానికి కమిటీలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి సంవత్సరం నిర్వహించే ఈ వనసమారాధన ఐక్యత, సోదరభావానికి చిహ్నంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈసారి వనసమారాధన ఖమ్మం నగరంలోని గొల్లగూడెం రోడ్‌లోని చెరుకూరి వారి తోటలో అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ తాత మధు, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు, ఖమ్మం మేయర్ పునుకుల్ల నీరజ, గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఇరిగేషన్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, డీసీసీబీ చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు, మాజీ పొట్ల నాగేశ్వరరావు, మాజీ కొండబాల కోటేశ్వరరావు, అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు పాటు రాష్ట్ర సంఘం పెద్దలు, ప్రజా ప్రతినిధులు ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు. వారితో పాటు సంఘ పెద్దలు, ప్రతినిధులు, వ్యాపారవేత్తలు, యువత, మహిళా విభాగ సభ్యులు, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా జరపనున్నారు. వనసమారాధన సందర్భంగా కమ్మ సమాజానికి చెందిన ప్రతిభావంతులైన విద్యార్థులను సన్మానించడం, సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇవ్వడం, యువతకు మార్గదర్శక ఉపన్యాసాలు ఏర్పాటు చేయడం కూడా కార్యక్రమంలో భాగమని తెలిపారు. ఖమ్మం నగరంతో పాటు పరిసర ప్రాంతాల కమ్మ సంఘాల సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొననున్నారని, ఈ వనసమారాధన సమాజ ఐక్యతను మరింత బలపరచే వేదికగా నిలుస్తుందని చెప్పారు. “మన సమాజ అభివృద్ధి, బంధుత్వ బలం, కొత్త తరాల స్ఫూర్తి ం ఇవన్నీ ఒకే చోట కలిసే వేడుక ఇది” అని సంఘ నాయకులు పేర్కొన్నారు. వనసమారాధన విజయవంతం కావడానికి ప్రతి సభ్యుడు తన వంతు సహకారం అందించాలని సంఘ ప్రతినిధులు పిలుపునిచ్చారు. సినీ ప్రముఖులు కూడా హాజరుకానున్నారు ఈసారి వనసమారాధనకు టాలీవుడ్‌కు చెందిన పలువురు సినీ ప్రముఖులు కూడా హాజరుకానున్నారని నిర్వాహకులు తెలిపారు. సమాజ అభివృద్ధి, సేవా కార్యక్రమాల పట్ల కమ్మ సమాజం చూపిస్తున్న చైతన్యాన్ని అభినందించేందుకు వారు ప్రత్యేకంగా వస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ కర్నాటి రమాదేవి, జాయింట్ సెక్రటరీ వజ్జా శ్రీనివాసరావు, కోశాధికారి తుళ్లూరి నిర్మలకుమారి, కార్యవర్గ సభ్యులు మోతుకూరి సత్యనారాయణ, కోలేటి నవీన్, మేదరమెట్ల స్వరూపరాణి, నల్లమల ఆనంద్, నంబూరి సత్యనారాయణ ప్రసాద్, డాక్టర్ పోతినేని భూమేశ్వర్ రావు, తుమ్మలపల్లి నాగేశ్వరావు, తాళ్ళూరి మురళీకృష్ణ, బండి రవికుమార్ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి స్థలం అప్పగింతకు చర్యలు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

♦ జిల్లాలో తిరుమల వేంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణ స్థలంపై సమీక్షించిన జిల్లా కలెక్టర్

ఖమ్మంఅక్టోబర్ 16 (వృదయం ప్రతినిధి): జిల్లాలో తిరుమల వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి స్థల అప్పగింత చర్యలు వెంటనే చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. గురువారం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్, తెలంగాణ దేవాదాయ శాఖ స్థపతి ఎన్. వాళ్ళినాయగం, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డిలతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఖమ్మం అర్బన్ మండలంలోని అల్లీపురం వద్ద 20 ఎకరాల స్థలం గుర్తించి, తిరుమల వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి కేటాయించినట్లు తెలిపారు. ఆలయ నిర్మాణం, విడిది, అన్ని వసతులకు అనువుగా స్థల సేకరణ చేశామన్నారు. వేద పాఠశాల, కళ్యాణ మండపం, కళాక్షేత్రం, భజన మండపం తదితర అన్ని సౌకర్యాల కల్పనకు ఆగమ శాస్త్ర ప్రకారం చర్యలు తీసుకోవాలని అన్నారు. రాష్ట్రపతి, ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి ప్రముఖుల సందర్శనకు విడిది, హెలీప్యాడ్ సౌకర్యాల కల్పనకు ప్రణాళిక చేయాలన్నారు. తిరుమల వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణంతో జిల్లా ఆధ్యాత్మిక శోభతో పాటు పర్యాటకంగా, ఉపాధి పరంగా అభివృద్ధి చెందుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ సమీక్ష లో ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, దేవాదాయ శాఖ సహాయ కమీషనర్ ఎం. వీరస్వామి, డిఇ రమేష్ బాబు, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సైదులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# బి.సి.ల హక్కుల సాధనకు అందరూ ఐక్యమవ్వాలి: నెల్లూరి కోటేశ్వరరావు

♦ బి.సి. రిజర్వేషన్ల కోసం అక్టోబర్ 18న తెలంగాణ బంద్

♦ బంద్‌ను విజయవంతం చేయాలని బీజేపీ అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు పిలుపు



ఖమ్మం,అక్టోబర్ 16 (వృదయం ప్రతినిధి): బి.సి.ల హక్కుల సాధన కోసం జరుగుతున్న అక్టోబర్ 18వ తేదీ ‘తెలంగాణ బంద్’ కేవలం ఒక రాజకీయ కార్యక్రమం కాదని, ఇది ప్రజాస్వామిక పోరాటమని బీజేపీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు అన్నారు. ఈ బంద్‌ను ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. బీసీ బంద్‌కు మద్దతు కోరుతూ గురువారం నాడు ఖమ్మంలోని బీజేపీ కార్యాలయంలో పలువురు నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఈ నెల అక్టోబర్ 18వ తేదీన తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా బి.సి. సంఘాలు, కుల సంఘాలు, ప్రజాస్వామిక వాదులు, రాజకీయ పార్టీలు, బహుజన సంఘాలు, సామాజిక శక్తుల సహకారంతో బంద్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. “బి.సి.ల పక్షాన బీజేపీ ఎప్పుడూ నిలబడి ఉంది. రిజర్వేషన్ల కోసం జరుగుతున్న ఈ రాష్ట్ర బంద్‌కు ఖమ్మం జిల్లా ప్రజలు, పార్టీ కార్యకర్తలు, సంఘాలు పూర్తి సహకారం అందించాలని మనవి చేస్తున్నాను,” అని నెల్లూరి కోటేశ్వరరావు పేర్కొన్నారు. బి.సి. సంఘాలు కూడా ఈ బంద్‌ను శాంతియుతంగా, ప్రజాస్వామిక పద్ధతిలో నిర్వహించనున్నట్లు ప్రకటించాయి. అన్ని వర్గాల ప్రజలు, బీసీ సంఘాలు, రాజకీయ పార్టీలు బంద్ విజయవంతానికి సహకరించాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గుత్తా వెంకటేశ్వరరావు, నాయకులు ఆర్ వి ఎస్ యాదవ్, జ్వాలా నరసింహారావు, అల్లిక అంజయ్య, నక్క రవి గౌడ్, రుద్రగాని మాధవ్ గౌడ్, ఆర్ జె సి కృష్ణ, కూరాకుల నాగభూషణం, బొమ్మ రాజేశ్వరరావు, పి వెంకటరమణ, కత్తి నెహ్రూ, మేకల సుగుణ రావు, కొత్తకొండ శ్రీలక్ష్మి, ములకలపల్లి సంగమేశ్వర రావు,పి స్వర్ణ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి డిఆర్డిఏ పిడి “శేఖర్ రెడ్డి”

తుంగతుర్తి /శాలిగౌరారం, అక్టోబర్ 16,(వృదయం ప్రతినిధి):ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి, శాలిగౌరారం మండల ప్రత్యేక అధికారి వై శేఖర్ రెడ్డి అన్నారు. గురువారం రోజు నల్లగొండ జిల్లా, శాలిగౌరారం మండల పరిధిలోని భైరవునిబండ ,ఎన్జి కొత్తపల్లి గ్రామాలలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను మండల సమాఖ్య అధికారులతో కలిసి పిడి శేఖర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా శేఖర్ రెడ్డి మాట్లాడుతూ... రైతులకు కొనుగోలు కేంద్రాలలో ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర లభించడంతోపాటు సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ పొందే అవకాశం ఉంటుందని, మాయమాటలు చెప్పే దళారుల మాటలు విని రైతులు మోసపోవద్దని,17 శాతంలోపు తేమశాతం ఉండేవిధంగా ధాన్యాన్ని ఆరబెట్టి కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపిఎం మోహన్ రెడ్డి, ఏపిఎం శంకరయ్య, సిసి యశోద, విఓఏలు లక్ష్మి, శంకర్ పాల్గొన్నారు.



## గంగారం సెక్టార్లో పోషణ మాసం కార్యక్రమాలు



సత్తుపల్లి అక్టోబర్ 16 (వుదయం ప్రతినిధి): పోషణ మాసం సందర్భంగా గంగారం సెక్టార్ బేతుపల్లి అంగన్వాడి కేంద్రంలో సిడిపిఓ మెహరీన్ నిషా బేగం ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా తక్కువ ఖర్చుతో పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను ప్రదర్శించడం మరియు ఆహార సమూహాలను ప్రదర్శించడం జరిగినది గర్భిణీ స్త్రీలకు సీమంతాలు అన్నప్రాసన అక్షరాభ్యాసం నిర్వహించడమైనది మరియు ప్రతిజ్ఞ ర్యాలీ నిర్వహించి పోషకాహారం గురించి అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో సత్తుపల్లి సిహెచ్ఓ అన్నమ్మ హెచ్ఎస్ శారా రాణి విజయ కుమారి సెక్టార్ సూపర్వైజర్ గంగాజలం ప్రాజెక్టు బీసీ ప్రసాద్ శిరీష విజయ్ ఎఎన్ఎం సరోజిని ఆశా పాపా తల్లులు పిల్లలు సెక్టారు అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## నిజాయితీ చాటుకున్న ఆర్టీసీ కండక్టర్ కిరణ్



మధిర,అక్టోబర్16(వుదయం ప్రతినిధి): మధిర డిపో పల్లెవెలుగు బస్సు, ఖమ్మం నుండి మధిర కు వస్తుండగా ఒక ప్రయాణికుడు పి.స్వామి బాబు,కోస్గాల గ్రామం, (వైరా మండలం)వాస్తవ్యులు ఖమ్మం నుండి తాటిపూడి కి ప్రయాణం చేస్తూ తను కూర్చున్న సీట్ లో తన యొక్క మొబైల్ ఫోన్ మర్చిపోయి బస్సును తాటిపూడి లో దిగి వెళ్ళినారు.బస్సు మధిర బస్టాండ్ కి వెళ్ళిన తర్వాత బస్సు లో మొబైల్ ఫోన్ పడి ఉండడం గమనించిన బస్సు కండక్టర్. వి. కిరణ్ బాబు మొబైల్ లోని నంబర్స్ ద్వారా సదరు ప్రయాణికుడి కి సమాచారం ఇవ్వడం జరిగింది.సెక్యూరిటీ సిబ్బంది రాజేష్ సమక్షంలో రు 20 వేల రూపాయల విలువ గల మొబైల్ ఫోన్ ను ప్రయాణికుడి కి అప్పగించడం జరిగింది. తన మొబైల్ ను తిరిగి అందజేసినందుకు కండక్టర్ కి డిపో మేనేజర్ డి.శంకర్రావుకి,మధిర డిపో సిబ్బంది కి ప్రయాణికుడు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.

## సిపిఎస్ విద్యార్థులకు ఉల్లాస్ ట్రస్ట్ ప్రోత్సాహక స్కాలర్ షిప్స్.



మధిర అక్టోబర్ 16, (వుదయం ప్రతినిధి): ఉల్లాస్ స్వచ్ఛత సంస్థ తరపున మధిర సిపిఎస్ పాఠశాలలో చదువుతున్న 10 మంది విద్యార్థులకు, ఒక్కొక్క విద్యార్థి కి 1000 రూపాయల చొప్పున సంస్థ తరపున వికాస్ చౌదరి గురువారం విద్యార్థులకు అందించారు. చదువుల్లో ప్రతిభ కనబరుస్తున్న విద్యార్థిని విద్యార్థులను గుర్తించి వారిని ప్రోత్సహించేలా ఈ నగదు పురస్కారాలను అందజేశారు. ప్రతి ఏటా ఈ విధంగా పదిమంది విద్యార్థులకు అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. పూర్వ హెచ్ఎం నోడల్ అధికారి డాక్టర్ ప్రభు దయాల్ పరిచయం చేసిన ఈ కార్యక్రమం ఈ సంవత్సరం కూడా అందజేస్తున్నట్లు పాఠశాల ఇన్చార్జి రవి తెలిపారు, విద్యార్థులంతా కష్టపడి చదవాలని చదువే తలరాతను మారుస్తుందని చదువుపై పెట్టిన పెట్టుబడి ఖచ్చితంగా రెట్టింపు లాభాన్ని ఇస్తుందని వికాస్ చౌదరి వివరించారు. ఈ ప్రత్యేక కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి రవి మరియు విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## ఐసిడిఎస్ ప్రాజెక్ట్ వారి ఆధ్వర్యంలో పోషణ అభియాన్ పై అవగాహన



మధిర, అక్టోబర్ 16(వుదయం ప్రతినిధి): మధిర ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ జి. కృష్ణశ్రీ ఆధ్వర్యంలో గురువారం పోషణ మాసం సందర్భంగా పోషణ అభియాన్ కు సంబంధించిన కార్యక్రమాలపై అవగాహన మధిర రైతు వేదిక నందు ప్రదర్శించారు. ఈ ప్రదర్శనలో వివిధ రకాల ఆహార వైవిధ్యాలకు సంబంధించి పూర్వ ప్రాథమిక విద్య, పరిశుభ్రత, రక్తహీనత మరియు గర్భిణీ స్త్రీలు పాటించవలసిన జాగ్రత్తల గురించి ఎగ్జిబిషన్ ద్వారా ప్రదర్శించటం జరిగింది. పెరటి తోటల పెంపకం మరియు ఇంకుడు గుంతల ప్రాముఖ్యత గురించి మౌఖిక ప్రదర్శన చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు,ఆరు నెలల పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించి గర్భిణీ స్త్రీలకు,పిల్లల తల్లులకు పిల్లల వయసుకు తగిన ఆహారం ఎలా పెట్టాలోవివరించారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో వెంకటేశ్వర్లు,పి హెచ్ సి డాక్టర్, సిహెచ్ఓ, మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్, మధిర ప్రాజెక్టులోని సూపర్వైజర్స్, యు డి సి,ఎల్ డి సి పోషణ అభియాన్ బీసీ అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు.

## అధిక పాల దిగుబడికి మేలు జాతి పశువులతోనే సాధ్యం:మండల పశు వైద్యాధికారి,ఉమా కుమారి



మధిర, అక్టోబర్ 16(వుదయం ప్రతినిధి): మధిర మండలంలో దెందుకూరు, సిద్ధినేని గూడెం గ్రామాలలో మండల పశు వైద్యాధికారి ఎన్ ఉమా కుమారి ఆధ్వర్యంలో ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల వేసినారు. ఈ శిబిరాలను మండల అభివృద్ధి అధికారి బి.వెంకటేశ్వర్లు సందర్శించినారు. ఈ సందర్భంగా దెందుకూరు గ్రామంలో ప్రభుత్వం ఇందిరా మహిళ డైరీ ద్వారా లబ్ధి పొందిన గేదెలను సందర్శించి లబ్ధిదారులకు పలు సూచనలు చేస్తూ శాస్త్రీయ పెంపకం ద్వారా వైద్యుల సలహాలతో అధిక పాల దిగుబడుకు దాణా పచ్చి మేత మేపాలని తద్వారా రెండు పూటలా తీసిన పాలను ఇందిరా మహిళా డైరీ కేంద్రానికి పంపించాలని తద్వారా ఆర్థికంగా లబ్ధి చేకూరుతుందని తెలిపారు.

## రేంజ్ అధికారిగా బాధ్యతలు చేపట్టిన లక్ష్మీనారాయణ




జన్నారం, అక్టోబర్ 16(వుదయం విలేకరి) కవ్వాల్ టైగర్ రిజర్వ్ పరిధిలోని ఇంధనపల్లి ఫారెస్ట్ రేంజ్ అధికారిగా లక్ష్మీనారాయణ బాధ్యతలు చేపట్టారు. ఇంతకుముందు ఇక్కడ పనిచేసిన ఎఫ్ఆర్ఓ శ్రీధరాచారి కలప అక్రమ రవాణా విషయంలో నిర్లక్ష్యం వహించడంతో కాలేశ్వరం జోన్ ఎఫ్డిపిటి శాంతారాం ఆదేశాల మేరకు సస్పెండ్ అయ్యాడు. కాగా ఆయన స్థానంలో ఇంచార్జి ఎఫ్ ఆర్ ఓ గా లక్ష్మీనారాయణ గురువారం రోజున మధ్యాహ్నం అటవీ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలప అక్రమ రవాణా విషయంలో ఉపేక్షించబోమని ఎంతటి వారైనా వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామన్నారు. ఈ సందర్భంగా ఆయనకు పలువురు అటవీ అధికారులు శుభాకాంక్షలు తెలియజేశారు

## స్లాట్ బుకింగ్ పద్ధతుల్లో పత్తి కొనుగోళ్లు

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- రైతులు కపాస్ కిసాన్ యాప్ ను డౌన్ లోడ్ చేసుకోవాలి
- పత్తి కొనుగోళ్లపై పత్రికా ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్




ఖమ్మంఅక్టోబర్ 16 (వుదయం ప్రతినిధి): పత్తి రైతులకు దళారుల సమస్యలు లేకుండా ఇక నుంచి నేరుగా స్లాట్ బుకింగ్ పద్ధతిలో పత్తి పంటను విక్రయించే అవకాశం ప్రభుత్వం కల్పించిందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కపాస్ కిసాన్ యాప్ ను ప్రవేశ పెట్టిందని, ఈ యాప్ ను రైతులు స్మార్ట్ ఫోన్ లో డౌన్ లోడ్ చేసుకోవాలని సూచించారు. ఈ యాప్ ద్వారా సమీపంలోని ఏ జిన్నింగ్ మిల్లులో పత్తి విక్రయించాలనుకుంటే ఆ రోజు స్లాట్ బుకింగ్ చేసుకోవచ్చని, ఈ యాప్ వల్ల రైతులకు మేలు జరుగుతుందని అన్నారు. కపాస్ కిసాన్ యాప్ ను గూగుల్ ప్లే స్టోర్ నుంచి డౌన్ లోడ్ చేసుకోవాలని అన్నారు. ఆధార్ సంఖ్యను జత పరిచిన మొబైల్ నెంబర్ ను నమోదు చేసి స్లాట్ బుకింగ్ చేసుకోవచ్చని అన్నారు. పత్తి నాణ్యత ప్రమాణాలు ఉంటే (8 నుంచి 12 శాతం తేమ) ఉంటే స్లాట్ బుకింగ్ రోజుకు కొనుగోలు కేంద్రాలకి తీసుకుని వెళ్లాలని, 12 శాతం మించి తేమ ఉంటే సిసిఐ వారు కొనుగోలు చేయరని అన్నారు. 8 శాతం తేమ శాతం ఉంటే రూ. 8110/-, 12 శాతం ఉంటే రూ. 7786/- మద్దతు ధర లభిస్తుందని, స్లాట్ బుక్ చేసుకున్న రోజు వెళ్లలేని పక్షంలో అట్టి స్లాట్ ను 24 గంటల ముందు రద్దు చేసుకోవాలని, ఒక రైతు మూడుసార్లు వరకు మాత్రమే స్లాట్ రద్దు చేసుకునే అవకాశం ఉంటుందని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## రోడ్ల గుంతలకు వెంటనే మరమత్తులు చేపట్టాలని బీజేపీ నాయకుల నిరసన



మధిర,అక్టోబర్ 16,(వుదయం ప్రతినిధి): మధిర మున్సిపాలిటీ పరిధిలో రోడ్లు అనేక ప్రాంతాలల్లో గుంతలు పడి ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ప్రమాదాల నివారణ చర్యలలో భాగంగా ఆర్ అండ్ బి అధికారులు వెంటనే రోడ్లు మరమత్తులు చేపట్టాలని బీజేపీ పార్టీ ఆధ్వర్యం లో మధిర పాత కళమందిర్ ఎదురుగా మధిర విజయవాడ రోడ్ పై నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా నాయకులు రామిశెట్టి నాగేశ్వరావు మాట్లాడుతూ మధిర అభివృధి అంటే గుంతలు పడ్డ రోడ్లకు మరమత్తులు నిర్వహించటం కాదని ప్రశ్నించారు. ప్రజా సమస్యలు పై కూడా దృష్టి పెట్టాలి అని వెంటనే స్పందించి రోడ్ పై గుంతలుకు మరమత్తులు నిర్వహించాలి అని లేని పక్షం లో బీజేపీ ఆర్ అండ్ బి కార్యాలయాన్ని ముట్టడి చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు శివరాజు సుమంత్,జిల్లా కార్యదర్శులు రామిశెట్టి నాగేశ్వరరావు,కుంచం కృష్ణారావు,జిల్లా నాయకులు, చిలువేరు సాంబశివరావు,కౌన్సిల్ మెంబర్ పాపట్ల రవేష్,చిట్యాల శేషు కుమార్,వగడాల నాగేంద్రబాబు,టౌన్ ప్రధాన కార్యదర్శి బియ్యవరపు రామకృష్ణ,మాదిరాజు సాయి రామ్, ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



తుంగతుర్తి/శాలిగౌరారం, అక్టోబర్ 16, (వుదయం ప్రతినిధి): నల్లగొండ జిల్లా, శాలిగౌరారం మండల కేంద్రంలోని (కేజీబీవీ )కస్తూర్బా గాంధీ బాలిక పాఠశాలను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి గురువారం రోజు ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని రికార్డులను తనిఖీ చేశారు. పాఠశాలలో జరుగుతున్న పనులపై ఇన్చార్జి ఎస్ఓ నాగరాణిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం కిచెన్ను సందర్శించి కిచెన్ లో వంట మనుషులు తీసుకోవలసిన జాగ్రత్తలపై సలహాలను ఇవ్వడం జరిగింది. అనంతరం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి డ్యూటీ డాక్టర్లు తప్పక సమయపాలన పాటించాలని, విధుల విషయంలో అలసత్వం వహించే సిబ్బందిపైన కఠిన చర్యలు తీసుకోబడతాయని వైద్య సిబ్బందికి తెలిపారు. అనంతరం మండలంలోని మహిళా సమాఖ్య భవనంలో గర్భిణీ మహిళలకు పోషణ మాసం సందర్భంగా సీమంత కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ వై అశోక్ రెడ్డి, ఎంపీడీవో గార్లపాటి జ్యోతిలక్ష్మి, ఇన్చార్జి తహసిల్దార్ బిట్ల వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## బాణాసంచా విక్రయాలకు ముందస్తు అనుమతి తప్పనిసరి దమ్మపేట పోలీస్



దమ్మపేట అక్టోబర్ 16 (వుదయం ప్రతినిధి): దీపావళి పండుగ సందర్భంగా దమ్మపేట పోలీస్టేషన్ పరిధిలో తాత్కాలిక టపాకాయల దుకాణాలు నెలకొల్పదలచిన వ్యాపారులు పాల్వంచ సబ్ డివిజనల్ పోలీస్ అధికారి కార్యాలయంలో ధరఖాస్తు చేసుకొని ముందస్తుగా అనుమతి పొందవలసిందిగా, దమ్మపేట ఎస్ఐ సాయి కిషోర్ రెడ్డి తెలిపారు. దీనికి సంబంధించిన ఇతర వివరాలు మరియు మార్గదర్శకాలు కోసం పాల్వంచ సబ్ డివిజనల్ పోలీస్ అధికారిని సంప్రదించవలసిందిగా కోరారు. అలాగే ఎటువంటి అనుమతి లేకుండా టపాకాయల దుకాణాలు నెలకొల్పిన వారు పట్ల ఎక్స్ప్లసివేస్ యాక్ట్ - 1884 మరియు రూల్స్ - 1933 (సవరణ 2008) ప్రకారం కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. టపాకాయల దుకాణాదారులు తప్పక పాటించవలసిన నిబంధనలు : టపాకాయల దుకాణాలు ఖాళీ ప్రదేశాలలో మాత్రమే నెలకొల్పాలి. ఆ ప్రదేశానికి సంబంధించి ఎన్ఓసి సర్టిఫికేట్ తప్పనిసరిగా పొందాలి. ఒక క్లస్టర్లో 50 షాపులకు మించరాదు. జనసంచారం ఎక్కువగా ఉండే ప్రదేశాలలో, కళ్యాణ మండపాలు లేదా సమావేశ కేంద్రాలలో టపాకాయల షాపులు ఏర్పాటు చేయరాదు. తాత్కాలిక టపాకాయల షాపుల్లో అగ్నికి సంబంధించిన భద్రతా చర్యలు తప్పనిసరిగా తీసుకోవాలి. పూర్తి వివరాలతో కూడిన దరఖాస్తును పాల్వంచ డిఎస్పి కార్యాలయంలో సమర్పించాలి.

## హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో అనారోగ్య బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే జారే

- ఎల్ ఓ సి ద్వారా ఉచిత ట్రట్మెంట్ అందేలా చేస్తా ధైర్యంగా ఉండండి



దమ్మపేట అక్టోబర్ 16 (వుదయం ప్రతినిధి):అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ నియోజకవర్గం దమ్మపేట మండలం పట్వారిగూడెం కి సంబందించిన వెదర్ల కిరణ్ కుమార్ రామనగరం (నాచారం)కి సంబందించిన నక్క మనీషా వివిధ అనారోగ్య సమస్యలతో హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో వైద్యం పొందుతుండగా వారిని పరామర్శించి ప్రస్తుత వారి ఆరోగ్య వివరాలు పరిశీలించి ధైర్యంగా ఉండాలని సూచించారు ట్రీట్మెంట్ వైద్యఖర్చుల కోసం భయపడవద్దన్నారు ఎల్ వో సి ద్వారా పూర్తి చికిత్స ఉచితంగా అందేలా చూస్తానని భరోసా ఇచ్చారు.

## నవంబర్ 14 వరకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు : డాక్టర్ సృజన



సత్తుపల్లి అక్టోబర్ 16 (వుదయం ప్రతినిధి) పెనుబల్లి మండలంలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాల వేసే కార్యక్రమాన్ని బుధవారం నుండి పశు వైద్య అధికారిణి డాక్టర్ సృజన మండలంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ నవంబర్ 14 వరకు పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు ఉచితంగా వేయబడతాయని మండలంలో అన్ని గ్రామాల్లో పశువులు ఉన్న రైతులు ఈ అవకాశం సద్వినియోగం పరుచుకోవాలని కోరారు. కార్యక్రమంలో సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## అనాధ పిల్లల ఆశ్రమానికి ఆర్థిక సహాయం




మంథని,అక్టోబర్ 16 (వుదయం ప్రతినిధి ):మంథని కి చెందిన ఎమ్మార్ గ్రూప్స్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ ఉదయ్ కిరణ్, డైరెక్టర్లు పవన్, కృష్ణ హర్షవర్ధన్ లు హైదరాబాదులోని నాదేరుగుల్ కి చెందిన మాతృదేవోభవ మానసిక వికలాంగుల అనాధ ఆశ్రమానికి పదహారు వేల పది రూపాయలను అధినేత డాక్టర్. ఉదయ్ కిరణ్ విరాళంగా గురువారం చెక్కును అందించారు. భూదాన్ యజ్ఞంలో భాగంగా మాతృదేవోభవ మానసిక వికలాంగుల అనాధాశ్రమానికి విరాళంగా అందించారు. ఎమ్మార్ గ్రూప్ అధినేత ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భూధాన యజ్ఞంలో పాల్గొని తమ వంతు సహాయంగా మాతృదేవోభవ మానసిక వికలాంగుల అనాధశ్రమ సొంత భవన నిర్మాణం కొరకు ఆర్థిక సహాయం అందించాలని కోరారు...

## తెలంగాణ బందును విజయవంతం చేయాలి



తుంగతుర్తి /శాలిగౌరారం, అక్టోబర్ 16, (వుదయం ప్రతినిధి): బీసీ రిజర్వేషన్లకు మద్దతుగా వివిధ పార్టీల నాయకులతో పాటు మండలంలోని ప్రజాసంఘాల, బీసీ సంఘాల, ఎమ్మార్పీఎస్ నాయకులు, అంబేద్కర్ సంఘాల నాయకులు ఈ నెల 18న జరిగే తెలంగాణ బందును విజయవంతం చేసేందుకు మద్దతుగా నిలవాలని మండల బీసీ ఉద్యమకారుడు భూపతి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. గురువారం రోజు నల్లగొండ జిల్లా, శాలిగౌరారం మండల కేంద్రంలో శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ...
బీసీ, ఎస్సీ, ఎస్టీల ఐక్యతను శాలిగౌరారం మండల ప్రజలు చూపించాలని, బీసీలకు సమస్య వస్తే ఎస్సీలు ఎస్సీలకు సమస్య వస్తే బీసీలు పోరాటం చేసే విధంగా ఉద్యమాలను నిర్మించుకోవాలని కోరారు. జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించినట్లయితే అన్ని వర్గాల ప్రజలు సంతోషంగ ఉంటారని అన్నారు.

## పెండింగ్ బిల్లులు చెల్లించండి




బెల్లంపల్లి, అక్టోబర్16 (వుదయం ప్రతినిధి): ప్రభుత్వ పాఠశాలోని పని చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్లో ఉన్న అయిదు నెలల బిల్లులు రెండు నెలల జీతాలు ఏడూ నెలల కోడిగుడ్ల పెండింగ్ బిల్లులు చెల్లించాలని సిఐటియు ఆధ్వర్యంలో మధ్యాహ్నన భోజన నిర్వహకులు కోరారు. గురువారం తాండూరు మండల విద్యా వనరుల కేంద్రం ఎదుట నిరసన తెలిపి సీఆర్పీకి వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా భోజన నిర్వహకులు రెడ్డి మల్లక్క, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దాగం రాజారాం మాట్లాడుతూ.. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుకునే విద్యార్థుల కోసం మధ్యాహ్నం వంట చేసి పెడుతున్నామన్నారు. ఆరు నెలల నుంచి బిల్లులు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. పెండింగ్లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరినా తమకు బిల్లులు రావడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు కార్మికులకు ఇచ్చిన వాగ్దానం ప్రకారం ప్రతి కార్మికురాలికి ప్రతి నెల రూ 10,000/-వేలు రూపాయలు వేతనం చెల్లించాలి. మధ్యాహ్న భోజన పథకం బిల్లుల నిర్వహణను కుబేర్ నుండి మినయించాలని టిఆర్ఎస్ ప్రభుత్వం పెట్టిన టిఫిన్ బిల్లులు చెల్లించాలి. పెరిగిన ధరల కనుగుణంగా ప్రతి విద్యార్థికి 20 లు మేను చార్జీలు పెంచాలి. మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రైవేటుకరించరాదు. ప్రతి కార్మికురాలికి ఈఎస్ఐ పిఎఫ్ మరియు ఉద్యోగ భద్రత ప్రమాద బీమా సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోట రాధా, తొడసం జంగుబాయి, జక్కుల వసంత, ఏ కమల, తాండూరి నాగమ్మ, గట్టు ఇంద్రజ, తాళ్ల పెల్లి కళావతి, బాసి రాది, శాంతా, వరలక్ష్మి, సావిత్రి, సరిత, అదే కమల బొల్లం రాజేశం తదితరులు పాల్గొన్నారు.

# చదువుతోపాటు క్రీడలు ముఖ్యమే

పి . ప్రావీణ్య ,జిల్లా కలెక్టర్

- రానున్న కామన్వెల్త్ ఒలంపిక్ క్రీడల్లో పథకాల సంఖ్య పెంపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి రఘునందన్ రావు మెదక్ ఎంపీ
- విద్యార్థులు క్రమశిక్షణతో క్రీడా పోటీల్లో పాల్గొనాలి గూడెం మహిపాల్ రెడ్డి పటాన్చెరువు ఎమ్మెల్యే ఎమ్మెల్యే.
- పటాన్చెరువు లో అట్టహాసంగా ప్రారంభమైన 69వ ఎస్ జి ఎఫ్ క్రీడలు.







సంగారెడ్డి జిల్లా/ పటాన్చెరు టౌన్ ,అక్టోబర్ 16 (వుదయం ప్రతినిధి): విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు ముఖ్యమే అని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య అన్నారు. గురువారం పటాన్చెరు మైత్రి క్రీడా మైదానంలో రాష్ట్రస్థాయి, 69వ ఎస్ జి ఎఫ్ క్రీడా పోటీలు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ పి . ప్రావీణ్య ,మెదక్ ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్సీ అంజిరెడ్డి ,పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి హాజరయ్యారు. రాష్ట్రస్థాయి ఎస్జీఎఫ్ క్రీడా పోటీల ప్రారంభం సందర్భంగా ముందుగా క్రీడా ప్రాంగణంలో క్రీడాజ్యోతిని క్రీడా పతాకాన్ని ముఖ్య అతిథులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ... క్రీడా పోటీల్లో పాల్గొనే క్రీడాకారులకు ఈ మూడు రోజులు అత్యంత కీలకమన్నారు .ఈ మూడు రోజులపాటు జరిగే క్రీడల్లో రాణిస్తే జాతీయ స్థాయి క్రీడల్లో పాల్గొనే అవకాశం దక్కుతుందన్నారు. చదువుతోపాటు విద్య ఉద్యోగ ఉపాధి అవకాశాలను ప్రాముఖ్యం లభించే వీలు ఏర్పడుతుందన్నారు. క్రమశిక్షణతో క్రీడా పోటీల్లో పాల్గొని జాతీయ స్థాయి క్రీడల్లో రాణించేలా ప్రతి ఒక్క క్రీడాకారుడు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ.... రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు పటాన్ చెరువులో జరిగేలా ఆతిథ్యం కల్పించినందుకు స్థానిక ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.ప్రపంచంలో అత్యధిక జనాభా మన దేశంలో ఉన్నప్పటికీ కామన్వెల్త్ ఒలింపిక్ క్రీడల్లో పథకాల పట్టికలో మన దేశం చివరి స్థానంలో ఉంటున్నదన్నారు. అలాంటి పరిస్థితి రూపుమాపేందుకు ప్రధానమంత్రి మోడీ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంత క్రీడాకారులను వెలికి తీయడం కోసం అనేక కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. రానున్న ఒలంపిక్ క్రీడా పోటీల వరకు పథకాల పట్టికను దేశాన్ని అగ్రస్థానంలో నిలిపేందుకు వ్యాయామ ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు చర్యలు చేపట్టాలన్నారు. విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు కూడా ముఖ్యం అనే విషయాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు గ్రహించాలన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అంజిరెడ్డి మాట్లాడుతూ... విద్యార్థులు క్రమశిక్షణతో క్రీడా పోటీల్లో పాల్గొని జాతీయ స్థాయికి ఎంపిక కావాలని క్రీడా పోటీల్లో పాల్గొనడం వల్ల శారీరక మానసిక దృఢత్వం తోపాటు విద్యా ,ఉపాధి అవకాశాల లో పుష్కలమైన అవకాశాలు వస్తాయని ఆ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని క్రీడాకారులు క్రీడల్లో రాణించాలన్నారు. ఈ సందర్భంగా పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ... గత పది రోజులుగా రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు విజయవంతం కోసం అహర్నిశలు శ్రమించిన ఉపాధ్యాయులకు అధికారుల బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. ఎస్పీ పరితోష్ పంకజ్ మాట్లాడుతూ... రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల్లో పాల్గొని క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యే విధంగా క్రమశిక్షణకు క్రీడా పోటీల్లో పాల్గొనాలని తమ పోలీసు శాఖ ఆధ్వర్యంలో క్రీడా పోటీల్లో పాల్గొనే క్రీడాకారులకు, విద్యార్థులకు అవసరమైన భద్రత పరమైన చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.

ఇలాంటి అభద్రతాభావానికి గురి కాకుండా స్వేచ్ఛగా క్రీడా పోటీల్లో విద్యార్థులు పాల్గొనాలని సూచించారు. ఏర్పాటు విద్యార్థులు క్రమశిక్షణతో రెఫరీలు ,కోచులు చెప్పిన విధంగా క్రీడా పోటీల్లో పాల్గొని 69 వ ఎస్ జి ఎఫ్ క్రీడా పోటీల విజయవంతం కోసం కృషి చేయడంతో పాటు జాతీయస్థాయిలో రాణించి రాష్ట్రానికి తమ పాఠశాలలకు గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన సంక్షేమ, క్రీడా శాఖల అధికారి ఖాసీం బేగ్ , ఆర్డిఓ రాజేందర్, సంబంధిత శాఖ అధికారులు, కోచ్ లు, ఉపాధ్యాయులు, కార్పొరేటర్లు , ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# గంజాయి సరఫరా చేస్తున్న వ్యక్తిపై కేసు నమోదు



ధర్మపురి అక్టోబర్ 16(వుదయం విలేకరి):ధర్మపురి పట్టణానికి చెందినా చొప్పరి పృథ్వీరాజ్ అనే వ్యక్తి గంజాయి సరపరా చేస్తున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు చొప్పరి పృథ్వీరాజ్ ను అదుపు లోకి తీసుకొని తనికీ చేయగా వారివద్ద 103 గ్రాముల గంజాయి కలదు. పంచనామ నిర్వహించి అతని వద్ద నుంచి గంజాయిని, మొబైల్ ఫోన్ స్వాధీన పరచుకొని కేసు నమోదు చేశామని ఎస్సై ఉదయ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మండలంలో ఎవరైనా వ్యక్తులు గంజాయి సరఫరా చేసిన,కలిగి ఉన్న అట్టి వ్యక్తులపై చట్టరిత్య కఠినమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# కేటిదొడ్డి మండలంలో గుప్త నిధుల కోసం తవ్వకాలు కలకలం



(గద్వాల అక్టోబర్ 16 వుదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా కేటిదొడ్డి మండలంలో గుప్త నిధుల కోసం జరిగిన తవ్వకాలు స్థానికంగా సంచలనం సృష్టించాయి. బుధవారం రాత్రి ఈ ఘటన చోటుచేసుకుంది. స్థానికుల సమాచారం ప్రకారం, కేటిదొడ్డి మండల కేంద్రం నుండి గువ్వలదిన్నె గ్రామానికి వెళ్లే రహదారి పక్కన ఉన్న శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో గుర్తు తెలియని వ్యక్తులు గుప్త నిధుల కోసం తవ్వకాలు చేపట్టినట్లు తెలుస్తోంది. ఉదయం ఆలయ ప్రాంగణంలో తవ్విన గుంతలు కనిపించడంతో గ్రామస్థులు అధికారులకు సమాచారం అందించారు. అప్రమత్తమై ఈ విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. గుప్త నిధుల వెనుక ఉద్దేశం ఏమిటి, ఇందులో ఎవరి ప్రమేయం ఉందో తెలుసుకునేందుకు దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు సమాచారం. గ్రామస్థులు ఇలాంటి చర్యలు ఆలయ పవిత్రతకు భంగం కలిగిస్తాయని, కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. పూర్తి వివరాలు వెలువడాల్సి ఉంది.

# శ్రీ వెంకట బాల రామయ్య స్కూల్ విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన



ఊర్కొండ ,అక్టోబర్ 16 (వుదయం ప్రతినిధి): నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలం. మండల కేంద్రము శ్రీ వెంకట బాల రామయ్య స్కూల్లో సైబర్ నేరాల పట్ల ప్రజలు, విద్యార్థులు, యువత పూర్తిగా అవగాహన కలిగి ఉండి, తగు జాగ్రత్తలు తీసుకోవాలని గురువారం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఊర్కొండ పోలీస్ స్టేషన్ పరిధి,ఊర్కొండ శ్రీ వెంకట బాల రామయ్య స్కూల్ లో సైబర్ నేరాల పై కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హెడ్ కానిస్టేబుల్ ఎఎస్సై మాట్లాడుతూ మాట్లాడుతూ. ప్రజలు తమ వ్యక్తిగత, బ్యాం కింగ్ వివరాలు అపరిచితులతో పంచుకోవద్దని సూచించారు. ఫోన్‌లలో ఓటీపీ, ఓఎల్ఎక్స్, పేటీఎం, గూగుల్ పే, ఫోన్ పే, కేవైసీలను అప్‌డేట్ చేయమని వచ్చే మెసేజ్‌లకు స్పందించకూడదన్నారు. సైబర్ నేరాలకు గురైనప్పుడు 1930 టోల్‌ఫ్రీ నం బర్‌కు డయల్ చేయాలన్నారు. సైబర్ క్రైమ్‌కు గురైన వెంటనే ఫిర్యాదు చేస్తే డబ్బులు రికవరీ చేసే అవకాశం ఉంటుందని. ఇటీవల కాలంలో మహిళలు, పిల్లలను టార్గెట్ చేసుకుని సైబర్ నేరాలు పెరుగుతున్నా యన్నారు. ఇంటర్నెట్‌ను పరిమితికిమించి వాడకూడదని సూచించారు. సైబర్ నేరగాళ్లు రోజుకో రీతిలో ప్రజలను మోసం చేసి, డబ్బులు కాజేస్తున్నారన్నారు. ఆన్‌లైన్ ద్వారా లావాదేవీలు నడిపేవారు కొత్త వ్యక్తుల మాటలను నమ్మరాదని, తెలియని మెసేజ్‌లపై క్లిక్ చేయరాదని తెలిపారు. సైబర్ నేరగాళ్లు మాయ మాటలు చెప్తూ బహుమతులు వచ్చాయని, లాటరీ తగిలిందని, లోన్లు ఇస్తామని , ఇతరత్రా ఆశచూపి ఆన్‌లైన్ ద్వారా డబ్బులకు ఎర వేస్తారని, అటువంటి వ్యక్తులు పంపే మెసేజ్‌లకు స్పందించ రాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఊర్కొండ ఏఎస్ఐ లక్ష్మీ నాయక్. హెడ్ కానిస్టేబుల్ వెంకోజి. కానిస్టేబుల్ శ్రీను. కానిస్టేబుల్ యాదమ్మ. కానిస్టేబుల్ తిరుపతి. స్కూల్ యజమాన్యం బాలరాజ్. పాఠశాల ప్రిన్సిపాల్. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అబద్దాలకు,మాట తప్పడానికి కేరాఫ్ అడ్రస్ బీఆర్ ఎస్ పార్టీ

- ప్రజల మద్దత్తుతో రాష్ట్రం అభివృద్ధి దిశగా....
- కాంగ్రెస్ మాట తప్పదు,మడమ తిప్పదు
- ధర్మపురిలో వేగవంతం కానున్న అభివృద్ధి పనులు
- గోదావరి పుష్కరాలు నభూతో నభవిష్యతి రీతిలో చేస్తాం
- ధర్మపురి నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకుంటాం
- మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



ధర్మపురి, అక్టోబర్ 16(వుదయం విలేకరి):అబద్దాలకు,మాట తప్పడానికి కేరాఫ్ అడ్రస్ గా బీఆర్ ఎస్ పార్టీ నిలిచిందని,ప్రజల మద్దత్తుతో రాష్ట్రం అభివృద్ధి దిశగా సాగుతుందని,కాంగ్రెస్ మాట తప్పదు,మడమ తిప్పదని, త్వరలో ధర్మపురిలో అభివృద్ధి పనులు వేగవంతం కానున్నాయ ని,రానున్న గోదావరి పుష్కరాలు నభూతో నభవిష్యతి రీతిలో చేస్తామని,ధర్మపురి నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకుంటామని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్పే ర్కొన్నారు.గురువారం పట్టణం లోని మంత్రి క్యాంపు కార్యాల యంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పదేళ్లపాటు పాలించిన బీఆర్ఎస్ పార్టీ, ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన ఒక్క హామీని సైతం పూర్తిగా అమలు చేయలేకపోయిందని, ఇప్పుడు బాకీ కార్డు పేరుతో ప్రజల మధ్యకు రావడం హాస్యాస్పదంగా ఉందని మంత్రి ధ్వజమెత్తారు.పదేళ్ల పాలనలో మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలలో ఎన్ని నెరవేర్చారో మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు బహిరంగ చర్చకు రావాలని,తేదీ, సమయం నిర్ణయించండి చర్చకు మేము సిద్ధమే అని అడ్లూరి సవాల్ విసిరారు.ప్రజల కష్టంతో నిండిన రాష్ట్రాన్ని అప్పుల బాట పట్టించి,ఇప్పుడు ప్రజలే మోసపోయినట్లు నటించడం హాస్యాస్పదం. ఈసారి ప్రజలే తీర్పు చెప్పి నిజమైన బాకీ తీర్చేస్తారు అన్నారు.ప్రజల డబ్బుతో పార్టీ ప్రచారం చేస్తున్నబీఆర్ఎస్ పాలనలో అభివృద్ధికి కాదు, ప్రచారానికి ప్రభుత్వ ఖజాన నుండి కోట్ల రూపాయలు ఖర్చు చేశారన్నారు.ప్రజల పన్నులతో కేటీఆర్ టిఆర్ఎస్ పార్టీని నడిపారని,ఇప్పుడు రుణాల మడుగులోకి నెట్టిన రాష్ట్రాన్ని తిరిగి గాడిలో పెట్టే బాధ్యత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకుంది అని అన్నారు.ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ, ఇరవై నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తోంది.ప్రజల విశ్వాసమే మా బలం.ప్రజల మద్దతుతో రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా నడిపిస్తున్నాం అని మంత్రి తెలిపారు.ధర్మపురి అభివృద్ధికి కొత్త ఊపు అందుకు కుంటుందని డిగ్రీ కళాశాల జీఓ త్వరలో వస్తుందని,గోదావరిలో మురుగునీరు కలవకుండా రూ.17 కోట్లతో సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ ఏర్పాటు జరుగుతోందన్నారు.రోళ్లవాగు ప్రాజెక్టు పనులు ఇరిగేషన్,ఫారెస్ట్ శాఖల మధ్య సమన్వయ లోపంతో నిలిచిపో యాయి. త్వరలో ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి నేతృత్వంలో సమీక్ష నిర్వహించనున్నామని,ధర్మపురికి బస్‌డిపో, పాలిటెక్నిక్ కళాశాలలు త్వరలో ఏర్పాటు కానున్నాయని,నేరెళ్ల వద్ద రూ.200 కోట్ల వ్యయంతో ఇంటిగ్రేటెడ్ కళాశాల నిర్మాణానికి డిప్యూటీ సీఎం చేతులమీదుగా భూమిపూజ జరగనుందని తెలిపారు.బెస్ట్ అవైలబుల్ స్కూల్ బిల్లులకు జీవం పోశాం,గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో పెండింగ్‌లో ఉన్న బెస్ట్ అవైలబుల్ స్కూల్ స్కీమ్ బిల్లులను పరిష్కరించేందుకు ఎస్సీ,ఎస్టీ శాఖలకు అత్యవసర నిధుల కింద రూ.60 కోట్లు కేటాయించిన సీఎం రేవంత్ రెడ్డి కి మంత్రి కృతజ్ఞతలు తెలిపారు.గత ప్రభుత్వంలో లిఫ్టులకు నిధులు ఇవ్వక కాంట్రాక్టర్లకు ఇబ్బందులు కలిగించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.82 లక్షల బిల్లులు మంజూరు చేసింది అని పేర్కొన్నారు. నియోజకవర్గంలో సాగునీటి కోసం అక్సాయి పల్లె రిజర్వాయర్ మరియు స్తంభంపల్లి చెరువు పనులు పూర్తి చేస్తామ న్నారు.2027 లో రానున్న గోదావరి పుష్కరాలు నభూతో నభవిష్యత్ రీతిలో చేస్తామని,2027 గోదావరి పుష్కరాలు తెలంగాణ చరిత్రలో విశిష్టంగా నిలవనున్నాయన్నారు.ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి అధికారులతో సమీక్ష నిర్వహించారు. పుష్కరాల అభివృద్ధి పనులపై అన్ని రాజకీ య పార్టీలు, ప్రజా ప్రతినిధుల సూచనలు స్వాగతిస్తామని మంత్రి తెలిపారు.బీఆర్ఎస్ నేతలకు ఇప్పుడు ప్రజలే బాకీ వసూలు దార్లు.2028 ఎన్నికల్లో ప్రతి ఓటు తీర్పుగా మారుతుంది.కేసీఆర్ పాలనలో వాగ్దానాలు ఆవిరైపో యాయి ప్రజల ఆశలు ఛిద్రమ య్యాయి.ఇక ప్రజలు నోరు మూయరు పది ఏళ్ల మోసానికి సమాధానం ఓట్లతోనే ఇస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంఘనబట్ల దినేష్ ,నిశాంత్ రెడ్డి,వేముల. రాజేష్,సంగ.నరసింహులు ,చిలుముల.లక్ష్మణ్,రాందేని.మొగిలి, చిపిరిశెట్టి. రాజేష్,అప్పం.తిరుపతి, శ్రీపతి సత్యనారాయణ, గుడ్ల. రమేష్,అసెట్టి.శ్రీనివాస్, ఓజ్జాల. లక్ష్మణ్, గరిగే.రమేష్,బొల్లారపు. పోచయ్య, శ్రీధర్,రమేష్, పురుషోత్తం, కార్యకర్తలు

# సుప్రీంకోర్టు తీర్పు కాంగ్రెస్ కి చెంప పెట్టు లాంటిది

**కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ను కాటికి పంపిన తెలంగాణ ముఖ్యమంత్రి**

**జిల్లా బిజెపి అధ్యక్షుడు రామాంజనేయులు**



గద్వాల అక్టోబర్ 16వుదయం ప్రతినిధి) : గద్వాల పట్టణంలోని బిజేపి పార్టి కార్యాలయం (డికె. బంగ్లా) లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో జిల్లా బిజెపి అధ్యక్షుడు రామాంజనేయులు మీడియా సమావేశంలో మాట్లాడుతూబీసీ లకు న్యాయబద్ధంగా, చట్టబద్ధంగా,రాజ్యాంగ బద్దంగా రావాల్సిన హక్కులను ముఖ్యమంత్రి అవగాహనలేమి వలన బీసీలను బొచ్చ పట్టుకొని రోడ్డుకీడ్చిన ఘనత మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దని అన్నారు.కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ను కాటికి పంపి, బీసీల పెరు చెప్పి ఓట్లు దండుకొని గద్దెనెక్కి బీసీల పేరుతో డ్రామా చేస్తూ ముస్లిం బీసీలు, హిందు బీసీలు అంటూ జనగణన చేసి హిందు బీసీ లను విభజించి పాలించి వారిలో వారినే కొట్టుకునేటట్టు చేశారు.అసెంబ్లీ లో బీసీ బిల్లు అంటూ అన్ని పార్టీలతో నేను బిల్లును పాస్ చేశానని చెప్పుకుంటూ డెడికేషన్ కమిషన్ ను ప్రజల ముందు ఉంచకుండా గవర్నర్ బీసీ బిల్లు ఆమోదముద్ర లభించకముందే,రాష్ట్రపతి బీసీ బిల్లు ను పాస్ చేయకముందే బీసీలకు 67% రిజర్వేషన్లు అంటూ స్థానిక ఎన్నికలకు ఎలక్షన్ కమిషన్ ద్వారా ఎన్నికలకు రాష్ట్ర ప్రజలను సిద్ధం చేశారు.మళ్ళీ దింట్లో లోసగులను అడ్డం పెట్టి మీ రెడ్డి జాగృతి వ్యక్తుల ద్వారా హై కోర్ట్ లో పిటిషన్ వేయించి ఎలాగైనా ఈ హైకోర్టు తీర్పు వ్యతిరేకంగా వస్తుందని తెలిసి మళ్ళీ బీసీ సంఘాలను మభ్యపెట్టడానికి సుప్రీంకోర్టు వెళ్తున్నట్టు నటిస్తూ అక్కడ స్పెషల్ లివ్ పిటిషన్ పేరిట కేసు ఫైల్ చేసి అక్కడి తీర్పు కూడా ఈ రోజు వ్యతిరేకంగా వస్తే దాన్ని చూయించి,మా ప్రయత్నం మేము చేస్తున్నాం దీనికి కారణం బీజేపీ అంటూ కేంద్ర ప్రభుత్వం మీద ఆరోపణ చేసి చేతులు దులువుకోవొచ్చు అనుకున్నారు.కాని మీకు ప్రజాక్షేత్రంలో ఇదే తెలంగాణ లో బీసీలే మిమ్ములను మీ పార్టీని తరిమికొట్టే రోజులు దగ్గర్లోనే ఉన్నాయి అన్నది గుర్తుంచుకోండని అన్నారు. బీసీలను నమ్మకద్రోహం చేస్తున్న కాంగ్రెస్ పార్టీని రోబోయే స్థానిక ఎన్నికల్లో బొందపెట్టాలని బీసీ లకు అండగా ఉండాలని, తెలంగాణ భవిష్యత్ ముఖ్యమంత్రి బీసీలనే చేస్తామన్న బీజేపీ పార్టీకి అండగా నిలిచి బీసీ హక్కులను కాపాడుకుందాం గ్రామీణ స్థాయిలో బీజేపీ పార్టీని గెలిపిద్దాం అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్రకౌన్సిల్ మెంబర్ బండల వేంకట రాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి లు రవి కుమార్ ఎక్బోటే, కేకే. రెడ్డి, శ్యాం రావ్,మండల అధ్యక్షుడు శ్రీనివాసులు, సీనియర్ నాయకులు పాపి రెడ్డి, శివ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ సంఘాల బందుకు తెలుగుదేశం పార్టీ సంపూర్ణ మద్దతు



బెల్లంపల్లి, అక్టోబర్16 (వుదయం ప్రతినిధి): ఈనెల 18న బీసీ సంఘాల ఐక్యవేదిక జేఏసీ తలపెట్టిన బందుకు తెలుగుదేశం పార్టీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నామని తెలుగుదేశం పార్టీ దాని అనుబంధ కార్మిక సంఘం టిఎన్టియుసి ప్రధాన కార్యదర్శి టి మణిరాం సింగ్ స్పష్టం చేశారు. గురువారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ. తెలుగుదేశం ప్రధాన లక్ష్యం బడుగు బలహీనవర్గాల సంక్షేమేనని తెలిపారు. టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఎల్లప్పుడూ బడుగు బలహీన వెనుకబడిన వర్గాలను చైతన్యపరుస్తూ రాజ్యాధికారం కల్పించే దిశగా కృషి చేస్తూనే ఉంటారని పాలక ప్రభుత్వానికి నిజంగా బీసీల పట్ల చిత్తశుద్ధి ఉంటే స్థానిక ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్లను కల్పించి చిత్తశుద్ధి నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. బీసీలను అడ్డుపెట్టుకొని రాజకీయ లబ్ధి పొందాలని చూస్తే ప్రజలు క్షమించరని అలాగే బీసీలు దేశానికి వెన్నుముక లాంటి వారిని టిడిపి పార్టీ బీసీలకు సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా అవకాశాలు కల్పించింది మొట్టమొదటిసారిగా 33 బీసీలకు రిజర్వేషన్ కల్పించింది తెలుగుదేశం పార్టీ, తెలంగాణ రాష్ట్రంలో 42 శాతం రిజర్వేషన్ల సాధించుకునే అంతవరకు బీసీ సంఘాల నాయకులు ఐక్యంగా సకలజనుల సమ్మె చేసి తెలంగాణ సాధించుకున్నాము అలాగే బీసీ రిజర్వేషన్లను కూడా సాధించుకునే అంతవరకు పోరాటం చేద్దామని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి గద్దల నారాయణ ఎస్ సి ఎల్ యు ఉపాధ్యక్షులు గొల్లమల్లయ్య పట్టణ ఉపాధ్యక్షులు జీవరత్నం పట్టణ ప్రధాన కార్యదర్శి చింత రమేష్ ఆర్ గంగాధర్ గౌడ్, తాండూరు మండల అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్, పాండే ఎస్.కె అస్గర్ పాషా ఎండి హాసన్ గైని తిరుపతి ఎం రాజయ్య భూపాల శంకర్ బొల్లు సత్యనారాయణ మాదాసి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# గురుకులాలలో సీట్ల భర్తీకి దరఖాస్తుల స్వీకరణ

♦ జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



బెల్లంపల్లి, అక్టోబర్ 16, (వుదయం ప్రతినిధి): జిల్లాలోని అన్ని సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల్లో 2025–26 విద్యా సంవత్సరానికి గాను 5వ తరగతి నుంచి 9వ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేసేందుకు అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విద్యా సంవత్సరంలో గురుకుల ప్రవేశ పరీక్ష రాసిన విద్యార్థినీ, విద్యార్థులు, గతంలో దరఖాస్తు చేసుకున్న వారితో పాటు, ఆసక్తి ఉన్న వారు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఈ నెల 17 వ తేదీ సాయంత్రం 5 గంటలలోగా లక్షెట్టిపేట (బాలికల) గురుకుల విద్యాలయంలో దరఖాస్తులు సమమర్పించాలని తెలిపారు. కుల ధ్రువీకరణ పత్రంతో పాటు ప్రవేశ పరీక్ష రాసిన విద్యార్థులు హాల్ టికెట్, ర్యాంకు ధ్రువీకరణ పత్రాల నకలు ప్రతులు జత పరచాలని సూచించారు. లక్షెట్టిపేట, చెన్నూరు, మందమర్రి, బెల్లంపల్లి (బాలికలు), బెల్లంపల్లి, కాసిపేట, కోటపల్లి, మంచిర్యాల, జైపూర్ (బాలుర) సాంఘిక సంక్షేమ గురుకులాలలో ఖాళీగా ఉన్న సీట్లను ఈ నెల 18న లాటరీ పద్ధతిలో విద్యార్థులను ఎంపిక చేసి, భర్తీ చేయడం జరుగుతుందని తెలిపారు. బాలికల గురుకులాలలోని 6వ తరగతిలో ఎస్ సి 6, ఎస్టి 2, బీసీ 3, జనరల్ 3, మైనారిటీ 2 సీట్లు ఉన్నాయని, 7వ తరగతిలో బీ సి 5 సీట్లు, 8 వ తరగతిలో ఎస్ సి 4, ఎస్టి 1, బీసీ 10, జనరల్ 6, మైనారిటీ 5, 9వ తరగతి లో ఎస్ సి 3, ఎస్టి 4, బీసీ 4, జనరల్ 5, మైనారిటీ 3 సీట్లు ఉన్నాయని తెలిపారు. బాలుర గురుకులాలలో 5వ తరగతిలో, ఎస్టి 3, జనరల్ 3, మైనారిటీ 2 సీట్లు, 6వ తరగతిలో ఎస్ సి 9, ఎస్టి 5, జనరల్ 1, మైనారిటీ 6 సీట్లు, 7వ తరగతిలో ఎస్ సి 5 సీట్లు, 8వ తరగతిలో ఎస్ సి 8, బీసీ 8, జనరల్ 6, మైనారిటీ 8, 9వ తరగతి లో ఎస్ సి 11, బీసీ 4, ఓసీ 7, మైనారిటీ 5 సీట్లు ఉన్నాయని తెలిపారు.

# పేదల కలల్నిసాకారంచేసేందుకు ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోంది

♦ పేదల జీవితాల్లో వెలుగులు నింపేలా ఇంటి కలను సాకారం చేస్తాం.

♦ అర్హులైన ప్రతి పేదవారికి విడతల వారీగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తాం.

♦ రాష్ట్ర పంచాయతీ రాజ్,గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటిసరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క.



వెంకటాపూర్ అక్టోబర్ 16 (వుదయం ప్రతినిది): పేదల కలల్నిసాకారంచేసేందుకు ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర పంచాయతీ రాజ్,గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటిసరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు.గురువారం ములుగు జిల్లా వెంకటాపూర్ మండల కేంద్రంలోని బీసీ కాలనీ కి చెందిన ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు బయ్యా ప్రమీల ఇందిరమ్మ ఇల్లును రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల పథకం పేదల జీవనోపాధికి చిహ్నంగా నిలిచిందని మంత్రి సీతక్క అన్నారు.పేదల బాగోగుల పట్ల శ్రద్ధచూపడం అందులో భాగమనిపేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్లు అంటేనే ప్రజా ప్రభుత్వం గుర్తుకు వస్తోందని, పేద ప్రజల కలలు ఇళ్ల రూపంలో ప్రతిబింబించడానికి ఈ పథకం దోహదపడిందని మంత్రి వివరించారు. ప్రజా ప్రభుత్వమే నిజమైన రైతు–కూలీలకు అండగా నిలుస్తోందని అన్నారు. రైతును "రాజు"గా చూడాలనే సంకల్పంతోనే సన్నవరి వడ్లకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇస్తున్నామని తెలిపారు. తొమ్మిది నెలల వ్యవధిలోనే రూ.21 వేల కోట్లతో రెండు లక్షల లోపు ఉన్న రైతుల రుణమాఫీ చేయడం, రూ.22,500 కోట్లతో 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం, మూడు విడతల్లో అర్హులైన ప్రతి పేద కుటుంబానికిఇండ్లుకట్టించేందుకు చర్యలు చేపట్టామని పేర్కొన్నారు. అలాగే, 7 లక్షల కొత్త రేషన్ కార్డులు జారీ చేయడం, 17 లక్షల పాత రేషన్ కార్డుల్లో కొత్త సభ్యుల పేర్లు నమోదు చేయడం వంటి సంక్షేమ కార్యక్రమాలు ప్రజా ప్రభుత్వమే విజయవంతంగా అమలు చేసిందని మంత్రి అన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం రెండూ జోడెద్దుల్లా సమపాళ్లలో ముందుకు వెళున్నాయని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని విస్మరించి కేవలం కమిషన్‌ల కోసం కాళేశ్వరం ప్రాజెక్టుపైనే దృష్టి పెట్టిందని తీవ్రస్థాయిలో విమర్శించారు. పేదల గౌరవప్రదమైన జీవనానికి ప్రతీకగా నిలిచే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని పూర్తిగా విస్మరించారని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గొర్లవీడు 1 అంగన్ వాడి కేంద్రం లో పోషణ మాస ఉత్సవాలు



భూపాలపల్లి,అక్టోబర్ 16 (వుదయం ప్రతినిధి): జయశంకర్ భూపాలపల్లి జిల్లా భూపాలపల్లి మండలంలోని గోర్లవీడు గ్రామంలో మహిళా శిశు అభివృద్ధి సంక్షేమ శాఖ ద్వార జరుగుతున్న పోషణ మాస ఉత్సవ లలో భాగంగా గొర్లవీడు 1 అంగన్ వాడి టీచర్ సరోజన ఆధ్వర్యంలో గర్భినీలు, బాలింతలు, కిషోర బాలికలకు అవగాహన కల్పించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సూపర్ వైజర్ సునీత హాజరై మాట్లాడుతూ ప్రతి రోజూ తీసుకునే ఆహారంలో పాలు , గుడ్లు,వండ్లు, ఆకుకూరలు తప్పకుండ తీసుకోవాలన్నారు. అంగన్ వాడి కేంద్రం ద్వార అందించబడుతున్న ఆహార పదార్థాలు, పాలను వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆయా లక్ష్మి, గర్భినీలు, బాలింతలు, కిషోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.

# జాగృతి జిల్లా ఆటో యూనియన్ అధ్యక్షుడిగా గంపాల సురేష్



హుస్నాబాద్, అక్టోబర్16 (వుదయం ప్రతినిధి): సిద్ధిపేట జిల్లా ఆటో యూనియన్ అధ్యక్షుడిగా అక్కన్నపేట మండలం జనగామ గ్రామానికి చెందిన గంపాల సురేష్ నియమితులయ్యారు. ఈ నియామకాన్ని గురువారం రోజున తెలంగాణ జాగృతి వర్కింగ్ ప్రెసిడెంట్ రూప్ సింగ్ అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా సురేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ రూప్ సింగ్‌తో కలిసి జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితను మర్యాదపూర్వకంగా కలిసి పండ్ల బోకేను అందజేశారు. అనంతరం సురేష్ మాట్లాడుతూ...కల్వకుంట్ల కవిత నేతృత్వంలోని తెలంగాణ జాగృతి బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తోందన్నారు. ఆమె నాయకత్వం మరింత బలపడేలా మావంతు కృషి చేస్తామని పేర్కొన్నారు.త్వరలో జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత హుస్నాబాద్ నియోజకవర్గానికి రానున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ జాగృతి నాయకులు లకవత్ వెంకటేష్ నాయక్, అడుగంట్ల మొగిలి తదితరులు పాల్గొన్నారు

# బాణసంచా దుకాణదారులు తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలి

♦ ఏసీపీ సదానందం



హుస్నాబాద్,అక్టోబర్ 16 (వుదయం ప్రతినిధి): హుస్నాబాద్,దీపావళి పండుగను పురస్కరించుకొని హుస్నాబాద్ డివిజన్ పరిధిలో బాణసంచా విక్రయదారులు తప్పనిసరిగా అధికారుల అనుమతి తీసుకోవాలని హుస్నాబాద్ ఏసీపీ సదానందం తెలిపారు.ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ... ప్రజల భద్రత, క్షేమం దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ దీపావళిని ఆనందంగా, సురక్షితంగా జరుపుకోవాలని సూచించారు. బాణసంచా విక్రయాలు చేయాలనుకునే వ్యాపారులు తహసీల్దార్, ఫైర్ విభాగం, పోలీసు శాఖల సూచించిన ప్రదేశాల్లో మాత్రమే లైసెన్స్‌తో విక్రయాలు నిర్వహించాలని సూచించారు.అనుమతి లేకుండా బాణసంచా నిల్వ చేసేవారు, దుకాణాలు నెలకొల్పేవారు లేదా సరైన భద్రతా ప్రమాణాలు పాటించకుండా విక్రయాలు జరిపేవారిపై ప్రేలుడు పదార్థాల చట్టం1884, రూల్స్1933 (సవరణ 2008) ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.దీపావళి సందర్భంగా ఎలాంటి ప్రమాదాలు చోటుచేసుకోకుండా టపాసుల విక్రయ దుకాణాలు రద్దీ ప్రదేశాలు, ట్రాఫిక్ ఎక్కువగా ఉండే ప్రాంతాలు, విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు, పెట్రోల్ బంకులు సమీపంలో ఏర్పాటు చేయరాదని ఏసీపీ స్పష్టం చేశారు.నిబంధనలు ఉల్లంఘించి పర్మిషన్ లేకుండా దుకాణాలు ఏర్పాటు చేసిన వారిపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ప్రజల భద్రత అందరికీ ప్రాధాన్యమని, బాధ్యతగా వ్యవహరించాలని ఆయన సూచించారు

# ఉరి వేసుకొని వ్యక్తి ఆత్మహత్య



లక్షెట్టిపేట, అక్టోబర్ 16 (వుదయం ప్రతినిధి): లక్షెట్టిపేట మండలం ఎల్లారం గ్రామానికి చెందిన వావిలాల రమేష్(39) అనే వ్యక్తి గురువారం ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని ఎస్ఐ సురేష్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి... మృతుడు లారీ డ్రైవర్గా పనిచేస్తున్నాడు. మద్యానికి బానిసయ్యాడు. అలవాటును మానుకోమని కుటుంబ సభ్యులు చెప్పిన వినలేదు. అతిగా మద్యం తాగి వచ్చి మద్యం మత్తులో ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరేసుకొని చేసుకొని మృతి చెందాడన్నారు. మృతుడి భార్య రజిని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తనిఖీ

♦ జిల్లావిద్యాశాఖఅధికారి బి సిద్ధార్థరెడ్డి



వెంకటాపురం అక్టోబర్ 16 (వుదయం ప్రతినిది): ఉల్లాస్ జిల్లా కోఆర్డినేటర్ కృష్ణ బాబు ఈరోజు ఉదయం 8:45 నిమిషాలకు జిల్లా పరిషత్ వెంకటాపురం పాఠశాలకి విచ్చేసి ప్రార్థన సమయంలో హాజరు అగుట జరిగింది. తర్వాత పదవ తరగతి విద్యార్థుల ప్రగతి పత్రాలను, మార్క్స్ రిజిస్టర్ లను పరిశీలించి ప్రతి విద్యార్థికి స్లిప్ టెస్ట్ లో వచ్చిన మార్కుల ఆధారంగా గ్రేడులను గుర్తించాలని, విద్యార్థి ఏ సబ్జెక్టులో ఏ గ్రేడ్ లో ఉన్నారో మొత్తం మీద విద్యార్థి ఏ గ్రేడులో ఉన్నారు సూచించాలని తెలియజేశారు. తర్వాత పదవ తరగతి విద్యార్థుల తో ముఖాముఖి లోపాల్గొనుట జరిగినది. విద్యార్థులకు భౌతిక శాస్త్రము మరియు రసాయన శాస్త్రం పై విద్యార్థుల సామర్థ్యాన్ని పరిశీలించి స్వయంగా భౌతిక శాస్త్ర పాఠ్యాంశాన్ని బోధించడం జరిగినది .అదేవిధంగా ఆంగ్లము మరియు గణితంలో పట్ల విద్యార్థులకు ఉన్నటువంటి సామర్థ్యాలను గుర్తించి విద్యార్థులకు తగిన సూచనలు ఇవ్వడం జరిగింది. మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించిన బియ్యం పరిశీలించి వంట చేయు వారితో చర్చించి వారికి తగిన సూచనలు ఇవ్వడం జరిగింది. ప్రతిరోజు మెనూ ప్రకారము తప్పనిసరిగా ఇవ్వాలని సూచించడం జరిగినది. ఈ కార్యక్రమంలోఎం ఇ ఓ సత్యనారాయణ, టీచర్లు శ్రీనివాసరావు,జయరాం,వెంకటేశ్వర్లు,తదితర ఉపాధ్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

# జిల్లెల్లగడ్డ గురుకులంను సందర్శించిన కలెక్టర్ హైమావతి



హుస్నాబాద్,అక్టోబర్ 16 (వుదయం ప్రతినిధి): హుస్నాబాద్ మండలంలోని జిల్లెల్లగడ్డ గ్రామంలో గల తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాల (బాలుర)ను గురువారం జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆకస్మికంగా సందర్శించారు.గురుకుల ప్రాంగణం మొత్తం పరిశీలించిన కలెక్టర్, పది రోజుల క్రితం విద్యార్థి వివేక్ మృతి చెందిన ఘటనపై విచారం వ్యక్తం చేశారు. ఈ సంఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలుసుకుని, పోలీసులు నిర్వహిస్తున్న దర్యాప్తు ద్వారా నిజాలు వెలుగులోకి వస్తాయని అన్నారు. ఇలాంటి ఘటనలు మళ్లీ చోటుచేసుకోకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రిన్సిపల్‌కి ఆదేశాలు జారీ చేశారు.కలెక్టర్ హైమావతి మాట్లాడుతూ... గురుకుల పాఠశాల ప్రాంగణంలో సీసీ కెమెరాలు సక్రమంగా పనిచేస్తున్నాయో లేదో నిర్ధారించుకోవాలని, రాత్రి సమయంలో అధ్యాపకులు పూర్తిస్థాయి శ్రద్ధ వహించాలని సూచించారు. విద్యార్థులతో కూడా కలసి మాట్లాడుతూ.ఆ రోజు జరిగిన సంఘటనపై వివరాలు తెలుసుకున్నారు. ఎలాంటి అసాధారణ సంఘటన జరిగినా వెంటనే అధ్యాపకులకు తెలియజేయాలని విద్యార్థులకు సూచించారు. అలాగే క్రమశిక్షణతో చదువుకోవాలని, మంచి అలవాట్లు అలవరచుకోవాలని సూచించారు. కలెక్టర్ వెంట ఆర్డీవో రామ్మూర్తి, తహసిల్దార్, పోలీస్ అధికారులు తదితరులు ఉన్నారు.

# పోలీసులకు కంటి పరీక్షలతో పాటు అత్యవసర సీపీఆర్ శిక్షణ

♦ ఫస్ట్ రెస్పాండర్‌గా పోలీసులు ప్రాణాలు రక్షించాలి కరీంనగర్ సీపీ గౌష్ ఆలం



కరీంనగర్,అక్టోబర్16(వుదయం ప్రతినిధి): గుండెపోటు వంటి అత్యవసర సమయాల్లో ప్రాణాలను కాపాడేందుకు అవలంబించాల్సిన సీపీఆర్ (కార్డియో పల్మనరీ రెసిసికేషన్) పద్ధతిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని కరీంనగర్ పోలీసు కమీషనర్ గౌష్ ఆలం ఐపీఎస్ అన్నారు. ఈనెల 13 నుండి 17 వరకు జరుగుతున్న సీపీఆర్ అవగాహన వారోత్సవాలలో భాగంగా గురువారం కమీషనరేట్ కేంద్రంలోని అస్త్ర కన్వెన్షన్ నందు పోలీసు అధికారులకు, సిబ్బందికి కంటి పరీక్షలతో పాటు సీపీఆర్ పై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. సమాజంలో ఫస్ట్ రెస్పాండర్' గా పోలీసులు క్షేత్ర స్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉంటారని సీపీ తెలిపారు. ముఖ్యంగా బ్లూ కోల్ట్స్ అధికారులు వెంటనే స్పందించి సీపీఆర్ చేసినట్లయితే ప్రాణాలను రక్షించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు. ఈ మధ్యకాలంలో వయస్సుతో నిమిత్తం లేకుండా గుండెపోటు సంభవిస్తుండటం ఆందోళన కలిగిస్తోందని, అందువల్ల ప్రతి ఇంట్లోనూ కుటుంబ సభ్యులకు కూడా సీపీఆర్ పై అవగాహన అవసరమని సూచించారు. ఈ శిక్షణలో నేర్చుకున్న అంశాలను ఇతరులకు, కుటుంబ సభ్యులకు నేర్పించాలన్నారు. పోలీసు శాఖ తరుపున కమీషనరేట్‌లోని అన్ని పోలీసు స్టేషన్లకు (స్టేషన్ కి రెండు చొప్పున) డెమో బొమ్మలను కొనుగోలు చేసి సిబ్బంది రెగ్యులర్ ప్రాక్టీస్ కోసం అందజేస్తామని సీపీ ప్రకటించారు.శిక్షణలో భాగంగా వైద్యులు సీపీఆర్ సమయంలో చేయవలసిన, చేయకూడని పనులను గురించి డెమో ద్వారా సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, అడిషనల్ డీసీపీ వెంకటరమణ , భీం రావు , ప్రోగ్రామ్ ఆఫీసర్ సనా, డాక్టర్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# జాప్యం లేకుండా సి ఎం పి ఎఫ్ సేవలు



బెల్లంపల్లి, అక్టోబర్16 (వుదయం ప్రతినిధి): జాప్యం లేకుండా సి ఎం పి ఎఫ్ సేవలను ఉద్యోగులకు అందించేందుకు కృషి చేస్తున్నామని సీఎంపీఎఫ్ రీజినల్ కమిషనర్ హరి పచౌరి అన్నారు. గురువారం గోలేటి లోని జీఎం కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్ లో ప్రయాస్ మూడో విడత సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సి ఎం పి ఎఫ్ రీజినల్ కమిషనర్లు హరి పచౌరి , గోవర్ధన్ లు మాట్లాడుతూ.. సిఎంపిఎఫ్ లావాదేవీలు అన్ని సికేర్స్ పోర్టల్ ద్వారా మాత్రమే జరుగుతున్నాయన్నారు. ఉద్యోగులు ఎలాంటి మధ్యవర్తులు లేకుండా సిఎంపిఎఫ్ సేవలను పారదర్శకంగా పొందవచ్చని తెలిపారు. సి ఎం పి ఎఫ్ బెనిఫిట్స్ కు అర్హులు , పెన్షన్, రివైస్డ్ పెన్షన్ పట్ల అవగాహన కల్పించారు. ఉద్యోగుల సందేహాలకు సమాధానం ఇచ్చారు. పెన్షన్, సి ఎం పి ఎఫ్ దరఖాస్తులు పెండింగ్ ఉండకుండా చర్యలు చేపట్టామన్నారు. జీరో పెండింగ్ స్థాయి కి తీసుకువచ్చేందుకు ప్రతి ఉద్యోగి కృషి చేయాలని చెప్పారు. గతంలో పెండింగ్ లో ఉన్న రికార్డులను ఏరియా అధికారులకు అందించారు. ఉద్యోగుల ఒక్క దరఖాస్తు కూడా పెండింగ్ లేకుండా చూడాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టూ జీఎం కె రాజమల్లు, పర్సనల్ డిపార్ట్మెంట్ హెచ్ ఓ డి ఎం శ్రీనివాస్ , సీనియర్ పర్సనల్ అధికారి ప్రశాంత్, సంక్షేమ అధికారి రజిని కుమార్, సిఎంపిఎఫ్ ఉద్యోగులు మనోహర్, అనిత , అన్ని విభాగాల సంక్షేమ జూనియర్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# పంట కాలువలో పేరుకుపోయిన చెత్తచెదారాన్ని శుభ్రం చేహిస్తున్న కాంగ్రెస్ నాయకులు





ఖానాపురం అక్టోబర్ 16 (వుదయం ప్రతినిధి): నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహాయ సహకారంతో పాకాల సరస్సు ఆయకట్టు కాలువ తుంగబంధం కాలువలో పేరుకపోయిన గుర్రపు డెక్కకు చెత్తాచెదారాన్ని జెసిబి సహాయంతో శుభ్రం చేహిస్తున్నట్లు నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాకాల సరస్సు చివరి ఆయకట్టు వరకు రైతుల పంటలు సమృద్ధిగా పండాలని నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి లక్ష్యమని తెలుపుతూ, తుంగబంధం కాలవలో పేర్కపోయిన గుర్రపు డెక్కాకు నాసు చెత్తాచెదారం లేకుండా జేసిబి సహాయంతో శుభ్రం చేహిస్తున్నట్టు ఆయకట్టు రైతులకు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రంగాపురం గ్రామ పార్టీ అధ్యక్షుడు పిండి కుమారు, నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణీ స్త్రీలు బాలింతలు పోషకాలతో కూడిన ఆహారంను తీసుకోవాలి

♦ తాహాసిల్దార్ నంగునూరి రమేష్.





ఖానాపురం అక్టోబర్ 16 (వుదయం ప్రతినిధి):గర్భిణీ స్త్రీలు బాలింతలు చిన్న పిల్లలకు పోషకాలతో కూడిన ఆహారాన్ని అందిస్తే గర్భిణీ స్త్రీలకు బాలింతలకు చిన్న పిల్లలకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు తలెత్తవని తాహాసిల్దార్ నంగునూరి రమేష్ గర్భిణీ స్త్రీలకు బాలింతలకు చిన్న పిల్లల తలకు తెలిపారు. మండలంలోని బుధరావుపేట గ్రామ శివారు రామలింగయ్య పల్లెలోని రైతు వేదిక కార్యాలయంలోని ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోషణ మాసం సందర్భంగా గర్భిణీ స్త్రీలకు ఘనంగా శ్రీమంతాలు చేశారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తాహాసిల్దార్ పాల్గొని గర్భిణీ స్త్రీలకు బాలింతలకు చిన్న పిల్లల తల్లులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు అధికారి మధురిమ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి డాక్టర్ జ్యోతి, అంగన్వాడి సూపర్వైజర్లు రమ. మాధవి, వాసంతి టీచర్లు అంగన్వాడి టీచర్లు రాణి, మల్లికాంబ, సునీత, అరుణ, యశోద, విజయ కుమారి, వెంకటలక్ష్మి, అంగన్వాడి ఆయాలు గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నపిల్లల తల్లులు తదితరులు పాల్గొన్నారు.



# బిజినెస్



## ఎల్ఐసీ తక్కువ ప్రీమియంతో రెండు కొత్త స్కీమ్స్ ప్రారంభం

ప్రభుత్వ రంగ జీవిత బీమా సంస్థ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎల్ఐసీ) మరో రెండు కొత్త పాలసీలను తీసుకు వచ్చింది. జన సురక్ష, బీమా లక్ష్మి పేరుతో ఈ స్కీమ్స్ తీసుకు రాగా నేటి నుండే వీటికి అప్లై చేసుకోవచ్చు.వీటిలో తక్కువ ఆదాయం ఉన్నవారి కోసం జన సురక్ష, మహిళల కోసం బీమా లక్ష్మి స్కీమ్స్ ఉన్నాయి. పేద, మధ్య తరగతి ప్రజలకు బీమా కల్పించాలనే ఉద్దేశ్యంతో జన సురక్ష స్కీమ్ తీసుకువచ్చింది. ఇదినాన్ లింక్డ్, నాన్ ఇన్సూరెన్స్ స్కీమ్ మార్కెట్ లో వచ్చే లాభ నష్టాలతో దీనికి సంబంధం ఉండదు. ఇందులో ప్రిమియం తక్కు వగా ఉంటుంది. ఈ స్కీమ్‌కు స్త్రీ, పురుషులు ఎవరైనా అప్లై చేసుకోవచ్చు. దీనికి అప్లై చేసు కుందుకు అర్హత వయస్సు 18 నుండి 55 ఏళ్ల మధ్య ఉండాలి.పాలసీ టర్మ్ 12 నుండి 20 ఏళ్ల వరకు ఉంటుంది. ఇందులో రూ.1లక్ష నుండి రూ.2 లక్షల వరకు కవరేజ్ లభిస్తుంది. మెడికల్ అవ సరాల కోసం ఈ పాలసీ పనిచేయదు. ఇక బీమా లక్ష్మి స్కీమ్‌ను కేవలం మహిళల కోసమే తీసుకువచ్చారు. ఇందులో బీమామరియు పొదుపు రెండు కలిపి ఉంటాయి. దీనికి కూడా మార్కెట్ ఒడిదుడుకులతో సంబంధం ఉండ దు. ఇందులో మూడు రకాల ఆప్షన్స్ ఉంటాయి. వాటిని బట్టి పాలసీని ఎంచుకోవచ్చు. పాలసీ వ్యవధి 25ఏళ్లు కాగా 7 నుండి 15 ఏళ్ల వరకు చెల్లింపుల వ్యవధి ఎంచుకునే అవకా శం ఉంది. పాలసీ తీసుకునేందుకు కనీస వయసు 18ఏళ్లు కాగా గరిష్ఠ వయసు 50ఏళ్లుగా ఉంది. ఇందులో కనీస బీమా రూ.2 లక్షలు కాగా గరిష్ఠంపై పరిమితి లేదు. ఇక ఈ పాలసీలో మూడు ఆప్షన్స్ ఉన్నాయి. ఆప్షన్ 1, పాలసీ చెల్లిం పు వ్యవధి పూర్తైన తరవాత 50 శాతం మొత్తాన్ని వెనక్కి ఇస్తారు. ఆప్షన్ 2, ప్రతి 2ఏళ్లకు హామీ



మొత్తంలో నుండి 7.7శాతం చొప్పున 12 సార్లు చెల్లిస్తారు. ఆప్షన్ 3లో ప్రతి నాలుగేళ్లకు హామీ మొత్తంలో 15 శాతం చొప్పున 6సార్లు వెనక్కి తీసుకోవచ్చు. ప్రీమియం చెల్లింపుపై ఏడాదికి 7శాతం చొప్పున గ్యారెంటీడ్ అడిషన్ చేరుస్తారు. మెచ్యురిటీ సమయంలో బీమా హామీ మొత్తంతో కలిపి గ్యారెంటీడ్ అడిషన్‌ను చెల్లిస్తారు. అంతే కాకుండా పాలసీ మధ్యలో పాలసీదారుడికి ఏమైనా జరిగితే వార్షిక ప్రీమియంకు 10 రెట్లు లేదా బీమా హామీ మొత్తంలో ఏది ఎక్కువ ఉంటే అది చెల్లిస్తారు.

## 11 నెలల గరిష్ట స్థాయికి చేరిన వాణిజ్య లోటు

ఆగస్టు ఆఖరులో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారతీయ వస్తువులపై సుంకాలను 50 శాతానికి పెంచడంతో మనదేశ ఎగుమతుల కంటే దిగుమతులు వేగంగా పెరిగాయి. ఫలితంగా భారత వాణిజ్య లోటు సెప్టెంబర్‌లో 11 నెలల గరిష్ట స్థాయి 32.15 బిలియన్ డాలర్ల(రూ. 2.83 లక్షల కోట్ల)కు పెరిగాయని బుధవారం ప్రభుత్వ డేటా వెల్లడించింది.



అమెరికా టారిఫ్ పెంపు కార ణంగా దుస్తులు, రొయ్యలు, రత్నా భరణాలు వంటి భారతీయ వస్తువుల ఎగుమతులు ప్రభావి తమయ్యాయి. అయినప్పటికీ సెప్టెంబర్ నెలకు సంబంధించి ఎగుమతులు ఆగస్టులో 35.10 బిలియన్ డాలర్ల(రూ. 3.09 లక్షల కోట్ల) నుంచి 36.38 బిలియన్ డాలర్ల(రూ. 3.20 లక్షల కోట్ల)కు పెరిగాయని వాణిజ్య మంత్రిత్వ శాఖ డేటా తెలిపింది. వస్తువుల దిగుమతులు సెప్టెంబర్‌లో 68.53 బిలియన్ డాలర్ల(రూ. 6.03 లక్షల కోట్ల)కు పెరిగాయి, అంతకుముందు నెలలో ఇవి 61.59 బిలియన్ డాలర్లు(రూ. 5.42 లక్షల కోట్లు)గా ఉన్నాయి. ఈ వారంలో అమెరికాతో జరిగే వాణిజ్య చర్చలపై సానుకూల సంకేతాలు పెరుగుతున్న వేళ ఈ డేటా వచ్చింది. రష్యా చమురు కొనుగోళ్లపై ఆందోళనలను పరిష్కరించే లక్ష్యంతో భారత్ అమెరికా ఇంధన దిగుమతులను పెంచవచ్చనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి.

## దేశంలో హ్యుండాయ్ భారీ పెట్టుబడులు.. ఐదేళ్లలో రూ. 45 వేల కోట్లు

ఆటోమొబైల్ దిగ్గజం హ్యుండాయ్ మోటార్ ఇండియా దేశీయంగా భారీ ప్రణాళికను ప్రకటించింది. ఇందులో భాగంగా 2030 నాటికి భారత మార్కెట్లో రూ.45,000 కోట్ల వరకు పెట్టుబడులు పెడతామని ప్రకటించింది. దీని ద్వారా భవిష్యత్తులో కంపెనీ వృద్ధిని మరింత వేగవంతమవుతుందని భావిస్తోంది. ఎంపీవీ, ఎస్‌యూవీ వంటి విభాగాలపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్టు కంపెనీ సీఈఓ జోస్ మునోజ్ అన్నారు. అంతేకాకుండా కొత్తగా 26 కార్లను భారతీయ వినియోగదారుల కోసం తీసుకొస్తామని ఆయన తెలిపారు. అంతేకాకుండా పూర్తిగా 7 కొత్త మోడళ్లను, మొట్టమొదటి మేడ్-ఇన్-ఇండియా ఎలక్ట్రిక్ ఎస్‌యూవీ తెస్తామన్నారు. బుధవారం ముంబైలో జరిగిన కంపెనీ వాటాదారుల సమావేశంలో మాట్లాడిన ఆయన.. 2027 నాటికి స్థానికంగా తయారైన ఎలక్ట్రిక్ ఎస్‌యూవీ విడుదల చేస్తామని, అదే ఏడాది కంపెనీకి చెందిన లగ్జరీ బ్రాండ్ జెనెసిస్‌ను విడుదల చేయనున్నట్టు చెప్పారు. గతేడాది తో భారత మార్కెట్లో కంపెనీ 29 సంవత్సరాలను పూర్తి చేసు కోవడంతో పాటు కీలక ఐపీఓ ప్రక్రియను కూడా విజయవంతంగా నిర్వహించింది. ఈ క్రమంలోనే తదుపరి దశలో ముందుకెళ్ల డానికి ఈ పెట్టుబడి ప్రణాళిక సిద్ధం చేశాం. రానున్న రోజుల్లో కంపెనీకి భారత మార్కెట్ ప్రపంచ ఎగుమతి కేంద్రంగా మార్చాలని భావిస్తున్నాం. కనీసం 30 శాతం ఎగుమతులు చేయాలనుకుంటున్నామని మునోజ్ వివరించారు.




## లేఆఫ్‌ల వేళ ఉద్యోగులకు ఇన్ఫోసిస్ బంపర్ ఆఫర్

ఓవైపు టెక్ సంస్థల్లో లేఆఫ్‌లు కొనసాగుతోన్న వేళ.. దేశీయ సాఫ్ట్‌వేర్ దిగ్గజం ఇన్ఫోసిస్ కీలక నిర్ణయం తీసుకుంది. తమ సంస్థలో లాటరల్ హైరింగ్ నియామకాల బాధ్యతను ఉద్యోగులకే అప్పగించింది. కొత్త టాలెంట్ వెతికి వారిని కంపెనీకి రిఫర్ చేస్తే రూ.50వేల వరకు ప్రోత్సాహకాలు ఇస్తామని బంపర్ ఆఫర్ ప్రకటించింది. ఈ మేరకు తమ ఉద్యోగులకు ఇన్ఫోసిస్ (%×అటశీంఎం%) ఇంటర్నల్ మెయిల్‌లో సందేశం పంపింది. ఇంజినీరింగ్, క్వాలిటీ ఇంజినీరింగ్, స్ట్రాటజిక్ టెక్నాలజీ గ్రూప్, ఎంటర్‌ప్రైజ్ అప్లికేషన్ ఇంటిగ్రేషన్ అండ్ సర్వీసెస్ విభాగాల్లో ఇన్ఫీ ఈ నియామకాలు చేపట్టనుంది. దేశవ్యాప్తంగా తమ అన్ని బ్రాంచీల్లో ఉన్న ఖాళీలను భర్తీ చేసేందుకు రిక్రూట్‌మెంట్ చేపట్టింది. పొజిషన్ బట్టి రెండు నుంచి 15 ఏళ్ల అనుభవం ఉన్న ఉద్యోగులను తీసుకోనుంది. ఆయా విభాగాల్లో అర్హత కలిగిన అభ్యర్థులను ఉద్యోగులు కంపెనీకి సిఫార్సు చేయొచ్చని ఇన్ఫీ తమ మెయిల్‌లో వెల్లడించింది. ఉద్యోగులు రిఫర్ చేసిన అభ్యర్థులు ఇంటర్వ్యూలో సెలెక్ట్ అయితే.. ఆ ఉద్యోగులకు ప్రోత్సాహకం దక్కనుంది. లెవల్-3 నియామకాలకు రూ.10వేలు, లెవల్-4 జాబ్‌లకు రూ.25వేలు, లెవల్-5లో రూ.35వేలు, లెవల్-6 ఉద్యోగాలకు రిఫర్ చేసిన వారికి రూ.50వేలు బోనస్ ఇస్తామని కంపెనీ వెల్లడించింది. అయితే, ఇంటర్వ్యూకు వచ్చే అభ్యర్థి గత ఆరు నెలల్లో ఇన్ఫీ ఎంపిక ప్రక్రియకు హాజరుకాని వారై ఉండాలని షరతు పెట్టింది. ఇటీవల టీసీఎస్ భారీస్థాయిలో లేఆఫ్‌లు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ పరిణామాల వేళ ఇన్ఫీ ఈ నిర్ణయం తీసుకోవడం గమనార్హం. ఇక, ఇన్ఫోసిస్ తమ రెండో త్రైమాసిక ఫలితాలను గురువారం (అక్టోబరు 16న) ప్రకటించనుంది. మరోవైపు ఉద్యోగి పనితీరు పైనా కంపెనీ సమీక్ష ప్రారంభించింది. దీంతో త్వరలోనే కంపెనీలో వేతన పెంపు ఉండొచ్చనే సంకేతాలు కన్పిస్తున్నాయి.




# ఆట


## టాప్-5లోకి దూసుకొచ్చిన జైశ్వాల్

టెస్టుల్లో టీమిండియా ఓపెనర్ యశస్వి జైశ్వాల్ భారత్ తరపున టాప్ ర్యాంకర్‌గా కొనసాగు తున్నాడు. ఐసీసీ బుధవారం రిలీజ్ చేసిన ర్యాంకింగ్స్‌లో జైశ్వాల్ టాప్-5లోకి అడుగుపెట్టాడు. రెండు స్థానాలు ఎగబాకిన అతను 5వ ర్యాంక్‌లో నిలిచాడు. వెస్టిండీస్‌తో రెండు టెస్టుల సిరీస్‌లో జైశ్వాల్ సత్తాచాటిన విషయం తెలిసిందే. 219 పరు గుల అత్యధిక పరుగు లు చేసిన ప్లేయర్‌గా నిలిచాడు. వికెట్ కీపర్ రిషబ్ పంత్ 8వ స్థానంలో, కెప్టెన్ గిల్ 13 స్థానాలను కాపాడుకున్నారు. ఇక, స్టార్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా నం.1 బౌలర్‌గా కొనసాగుతున్నాడు. స్పిన్నర్ కుల్దీప్ 7 స్థానాలు ఎగబాకాడు.



ప్రస్తుతం 14వ స్థానంలో ఉన్నాడు. వెస్టిండీస్‌తో సిరీస్‌లో రాణించడంతో అతని ర్యాంక్ మెరుగు పడింది. 12 వికెట్లు తీసిన అతను టాప్ వికెట్ టేకర్‌గా నిలిచాడు. భారత స్పిన్ ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. అతని దరిదాపుల్లో కూడా ఎవరూ లేకపోవడంతో జడేజా టాప్ పొజిషన్‌కు ఇప్పట్లో ఢోకా లేదు. వన్డే ర్యాంకింగ్స్‌లో అఫ్గానిస్తాన్ ప్లేయర్లు సత్తాచాటారు. బంగ్లాపై వన్డే సిరీస్ క్లీన్‌స్వీప్ చేసిన నేపథ్యంలో ఆ జట్టు ఆటగాళ్లు ర్యాంకింగ్స్‌ను మెరుగుపర్చుకున్నారు. స్పిన్నర్ రషీద్ ఖాన్ వన్డేల్లో తిరిగి నం.1 బౌలర్‌గా అవతరించాడు. ఐదు స్థానాలు ఎగబాకిన అతను సౌతాఫ్రికా స్పిన్నర్ కేశవ్ మహరాజ్‌ను వెనక్కినెట్టి అగ్రస్థానం కైవసం చేసుకున్నాడు. ఆల్‌రౌండర్ అజ్మతుల్లా ఒమర్జాయ్ నం.1 ఆల్‌రౌండర్‌గా అవతరించాడు. వన్డే సిరీస్‌లో 7 వికెట్లు తీసిన అతను ఒక్క స్థానం మెరుగుపర్చుకుని టాప్ పొజిషన్‌ను సాధించాడు. ఇక, బ్యాటర్ ఇబ్రహీం జద్రాన్ కూడా్నప్ ర్యాంక్‌కు చేరువయ్యాడు. సిరీస్‌లో అతను 213 రన్స్ చేశాడు. ఈ నేపథ్యంలోనే అతను 8 స్థానాలు మెరుగుపర్చుకుని 2వ స్థానానికి చేరుకున్నాడు.ప్రస్తుతం నం.1 బ్యాటర్‌గా ఉన్న టీమిండియా కెప్టెన్ శు భ్‌మన్ గిల్ కొనసాగుతుండగా అతని అగ్రస్థానం ప్రమాదం పడింది. గిల్‌కు అజ్మతుల్లా కేవలం 20 రేటింగ్ పాయింట్ల దూరంలో మాత్రమే ఉన్నాడు. కాబట్టి, టాప్ పొజిషన్ కాపాడుకోవాలంటే ఆసిస్‌తో వన్డే సిరీస్‌లో గిల్ రాణించాల్సిన అవసరం ఉంది.

## లక్నో జట్టులో పెను మార్పులు..



ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2026 టోర్నమెంట్ కోసం ఇప్పటి నుంచే 10 ఫ్రాంచైజీలు సిద్ధమవుతున్నాయి. డిసెంబర్ లో మినీ వేలం ఉన్న నేపథ్యంలో, తమ జట్టుకు కావాల్సిన వాళ్లను ఇప్పటినుంచే అన్వేషిస్తున్నాయి.ఇందులో భాగంగానే కేన్ మామ పై కన్ను వేసింది లక్నో జట్టు యాజమాన్యం. గత ఏడాది అన్ సోల్డ్ ప్లేయర్ గా మిగిలిపోయిన కేన్ మామ కోసం బిగ్ స్కెచ్ వేసింది. డిసెంబర్ లో జరిగే మినీ యాక్షన్ లో కేన్ మామ సేవలను వినియోగించుకునేందుకు ప్లాన్ వేసింది. ఇందులో భాగంగానే తాజాగా కేన్ మామతో జట్టు యాజమాన్యం చర్చలు చేసినట్లు తెలుస్తోంది. లక్నో స్ట్రాటజిక్ అడ్వైజర్ గా అతనిని ఎంపిక చేసేందుకు నిర్ణయం తీసుకున్నారు. దీనికి కేన్ మామ కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు సమాచారం. జహీర్ ఖాన్ ఇటీవలే లక్నో జట్టు నుంచి తప్పుకున్నారు. అతని స్థానంలో ఇప్పుడు కేన్ మామ వస్తున్నాడు. మరి కేన్ మామ రంగంలోకి దిగిన తర్వాత లక్నో జట్టు రాత మారుతుందా? చూడాలి. ఇది ఇలా ఉండగా సన్రైజర్స్ హైదరాబాద్ అలాగే గుజరాత్ టైటాన్స్ కు గతంలో సేవలు అందించాడు కేన్ మామ.


## దక్షిణాఫ్రికా జైత్రయాత్రకు బ్రేక్



వరుసగా పది టెస్టుల్లో విజయాలతో జోరుమీదున్న దక్షిణాఫ్రికాకు పాకిస్థాన్ చెక్ పెట్టింది. సొంతగడ్డపై రెండు టెస్టుల సిరీస్ తొలి మ్యాచ్‌లో పాక్ 93 పరుగుల తేడాతో విజయం సాధించింది. రసవత్తరంగా సాగిన తొలి టెస్టులో 277 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన దక్షిణాఫ్రికా.. షహీన్ అఫ్రిది (4/33), నోమన్ అలీ (4/79), సాజిద్ ఖాన్ (2/38)ల ధాటికి 183 పరుగులకే ఆలౌటైంది. ఓవర్‌నైట్ స్కోరు 51/2తో నాలుగో రోజు, బుధవారం రెండో ఇన్నింగ్స్‌ను కొనసాగించిన సఫారీ జట్టుకు ఆరంభంలోనే గట్టి ఎదురు దెబ్బలు తగిలాయి. తొలి ఇన్నింగ్స్ సెంచరీ హీరో టోనీ డి జోర్జి (16) ముందు రోజు స్కోరుకు ఒక్క పరుగూ జోడించకుండానే షహీన్ బౌలింగ్‌లో వికెట్ల ముందు దొరికిపోయాడు. ట్రిస్టన్ స్టబ్స్ (2) ఇలా వచ్చి అలా వెళ్లిపోవడంతో దక్షిణాఫ్రికా 55/4తో నిలిచింది. ఈ దశలో రికిల్‌టన్ (45)తో కలిసి డెవాల్డ్ బ్రెవిస్ (54) పోరాడాడు. 128/4తో సఫారీ జట్టు పోటీలోకి వచ్చింది. కానీ బ్రెవిస్‌ను నోమన్, రికిల్‌టన్‌ను సాజిద్ స్వల్ప వ్యవధిలో ఔట్ చేయడంతో సఫారీ జట్టుకు దారులు మూసుకుపోయాయి. అయిదో వికెట్ పడ్డాక ఇంకో 19 ఓవర్లకే ఆ జట్టు ఇన్నింగ్స్ ముగిసింది. తొలి ఇన్నింగ్స్‌లో పాక్ 378 పరుగులు చేయగా.. దక్షిణాఫ్రికా 269కి ఆలౌటైంది. రెండో ఇన్నింగ్స్‌లో పాక్ 167 పరుగులకే కుప్పకూలింది. రెండు ఇన్నింగ్స్‌ల్లో కలిపి 10 వికెట్లు తీసిన నోమన్ అలీ 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్'గా ఎంపికయ్యాడు. సిరీస్‌లో చివరిదైన రెండో టెస్టు సోమవారం మొదలవుతుంది.

## హర్మన్‌ప్రీత్ సేనకు జరిమానా

ఐసిసి మహిళల వన్డే ప్రపంచకప్‌లో వరుసగా రెండు మ్యాచుల్లో ఓడిన టీమిండియాకు మరో ఎదురుదెబ్బ తగిలింది. ఆస్ట్రేలియాతో మ్యాచ్ సందర్భంగా స్లో ఓవర్ రేట్ కారణంగా భారత ఆటగాళ్ల మ్యాచ్ ఫీజ్‌ల్లో 5 శాతం కోత విధిస్తున్నట్లు ఐసిసి బుధవారం ప్రకటించింది. నిర్దేశిత సమయంలోగా భారత బౌలర్లు ఓ ఓవర్ వెనుకపడి ఉండటంతో ఐసిసి ఈ జరిమానా విధించింది. ఐసిసి కోడ్ ఆఫ్ కాండక్ట్‌లో ఆర్టికల్ 2.22 నిబంధన ప్రకారం నిర్దేశిత సమయంలోగా పూర్తి చేయని ప్రతి ఓవర్‌కు ఆటగాళ్ల మ్యాచ్ ఫీజ్‌లో 5 శాతం కోత విధిస్తారు. టోర్నీ ప్రారంభంలో వరుసగా రెండు



మ్యాచ్‌ల్లో గెలిచిన టీమిండియా.. ఆతర్వాత వరుసగా సౌతాఫ్రికా, ఆస్ట్రేలియా చేతుల్లో పరాజయాలను చవిచూసింది. ఈ రెండు మ్యాచ్‌ల్లో భారత్ గెలిచే స్థితిలో నిలిచి మరీ ఓటమిపాలైంది. ముఖ్యంగా ఆసీస్‌తో మ్యాచ్‌లో భారత్ 330 పరుగులు చేసి మరీ ఓటమి పాలైంది. దక్షిణాఫ్రికా మహిళలతో మ్యాచ్‌లో బౌలర్ల వైఫల్యం కారణంగా చేతిలోకి వచ్చిన మ్యాచ్ చేజారింది. ఇదిలా ఉంటే, ప్రస్తుత ప్రపంచ కప్‌లో భారత్ తమ తదుపరి మ్యాచ్‌లో ఇంగ్లండ్‌తో తలపడనుంది. ఈ మ్యాచ్ అక్టోబర్ 19న ఇండోర్‌లో జరుగనుంది. ఈ టోర్నీలో భారత్ నాలుగు మ్యాచ్‌ల్లో రెండు విజయాలతో పాయింట్ల పట్టికలో నాలుగో స్థానంలో ఉంది. ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, సౌతాఫ్రికా జట్లు తొలి మూడు స్థానాల్లో ఉన్నాయి.

## పాక్ ఆశలపై వరుణుడు నీళ్లు.. అలవోకగా గెలిచే మ్యాచ్ వర్షార్పణం

మహిళల వరల్డ్ కప్‌లో పాకిస్తాన్ జట్టుకు ఏదీ కలిసిరావడం లేదు. ఇప్పటికే వరుసగా మూడు మ్యాచ్‌ల్లో ఓడింది. టోర్నీలో ఇంకా గెలుపు ఖాతా తెరవని ఆ జట్టుకు వరుణుడు గట్టి షాకిచ్చాడు.బుధవారం ఇంగ్లాండ్‌పై అలవోకగా గెలిచే స్థితిలో ఉండగా పాక్ ఆశలపై వర్షం నీళ్లు చల్లింది. కొలంబో వేదికగా జరిగిన ఇంగ్లాండ్, పాక్ మ్యాచ్ వర్షార్పణమైంది. ముందుగా ఇంగ్లాండ్ చేయగా 25 ఓవర్ల తర్వాత వర్షం అంతరాయం కలిగించింది. పాక్ బౌలర్ ఫాతిమా సనా 4 వికెట్లతో రెచ్చిపోవడంతో ఆట నిలిచే సమయానికి ఇంగ్లాండ్ 78 పరుగులకే 7 వికెట్లు కోల్పోయింది. చాలా సేపటి తర్వాత మ్యాచ్ తిరిగి ప్రారంభమవ్వగా రెండు ఇన్నింగ్స్‌లను 31 ఓవర్లకు కుదించారు. ఇంగ్లాండ్ 31 ఓవర్లలో 9 వికెట్లే కోల్పోయి 133 పరుగులే చేసింది. అయితే, డీఎల్ఎస్ పద్ధతిలో పాక్ లక్ష్యాన్ని 113గా నిర్ణయించారు. దీంతో పాక్ అలవోకగా గెలుస్తుందని అంతా అనుకున్నారు. కానీ, పాక్‌ను వరుణుడు భారీ దెబ్బ కొట్టాడు. ఛేదనలో 7వ ఓవర్ కొనసాగుతుండగా మళ్లీ వర్షం అడ్డు తగిలింది. అప్పటికి పాక్ వికెట్ నష్టపోకుండా 34 రన్స్ చేయగా ఇంకా 79 రన్సే చేయాలి. కానీ, ఆట తిరిగి నిర్వహించే పరిస్థితులు లేకపోవడంతో అంపైర్లు మ్యాచ్‌ను రద్దు అయినట్టు ప్రకటించారు. దీంతో సులభంగా గెలిచే మ్యాచ్ పాక్‌కు దూరమైంది. ఇరు జట్లు చెరో పాయింట్ పంచుకున్నాయి. టోర్నీలో ఒక్క మ్యాచ్ గెలవని పాక్ పాయింట్స్ టేబుల్‌లో అట్టడుగు స్థానంలో ఉన్నది. కొలంబోలో పడుతున్న వర్షాలు ప్రపంచకప్‌కు అడ్డంకిగా మారాయి. వర్షం కారణంగా రద్దయిన రెండో మ్యాచ్ ఇది. కొలంబోలోనే మంగళవారం శ్రీలంక, న్యూజిలాండ్ మధ్య జరిగిన గేమ్ కూడా వర్షార్పణమైన విషయం తెలిసిందే.



# చక్కని ఆరోగ్యం

## ఈ కాంబినేషన్ మీకూ ఇష్టమా?



ప్రతి ఒక్కరికీ టీ తాగే అలవాటు ఉంది. నిద్ర లేచింది మొదలు రోజు మొత్తంలో కప్పుల కొద్దీ టీ లాగించేస్తుంటారు. మరికొంత మందికి టీతో పాటు సిగరెట్లు కాల్చడం అలవాటు ఉంటుంది. కానీ ఈ అలవాటు ఆరోగ్యానికి చాలా హానికర మని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. నేటి కాలంలో ప్రతి ఒక్కరికీ టీ తాగే అలవాటు ఉంది. నిద్ర లేచింది మొదలు రోజు మొత్తంలో కప్పుల కొద్దీ టీ లాగించేస్తుంటారు. మరికొంత మందికి టీతో పాటు సిగరెట్లు కాల్చడం అలవాటు ఉంటుంది. కానీ ఈ అలవాటు ఆరోగ్యానికి చాలా హానికర మని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఎందుకంటే ఇది క్రమంగా శరీరాన్ని లోపలి నుంచి క్షీణింపజేస్తుంది. ముఖ్యంగా కార్పొరేట్ కల్చర్‌లో టీ తాగుతూ సిగరెట్లు కాల్చడం ఒక ట్రెండ్‌గా మారింది. కొందరు దీనిని స్టేటస్ సింబల్‌గా కూడా భావిస్తుంటారు. బ్రేక్ టైంలో చాలా మంది ఒత్తిడిని తగ్గించడానికి సిగరెట్లు తాగుతూ, టీ లేదా కాఫీ తాగడం చాలా సందర్భాల్లో మీరూ చూసే ఉంటారు. అయితే, ఈ అలవాటు గురించి నిపుణులు తీవ్రమైన హెచ్చరికలు జారీ చేస్తున్నారు. టీలోని కెఫిన్, సిగరెట్లలోని నికోటిన్ ఉంటుంది. ఈ రెండింటి కలయిక శరీరానికి చాలా హానికరం. ఇది క్రమంగా మీ ఆరోగ్యాన్ని క్షీణింపజేస్తుందని నిపుణులు అంటు న్నారు. ధూమపానం ఊపిరితిత్తులకు ప్రమాదకరం. కానీ టీ లేదా కాఫీ వంటి కెఫిన్ కలిగిన పానీయాలతో ధూమపానం చేసినప్పుడు ఈ ప్రమాదం గణనీయంగా పెరుగుతుంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం.. నికోటిన్, కెఫిన్ కలిపి తీసుకోవడం వల్ల శరీరంలోకి నికోటిన్ శోషణను గణనీయంగా పెంచుతుంది. ఇది శరీరానికి ఎక్కువ హాని కలిగిస్తుంది. ఈ కలయిక హృదయ స్పందన రేటును పెంచుతుంది. ఇది రక్తపోటును కూడా పెంచుతుంది. దీనివల్ల కార్డియాక్ అరిథ్మియా, గుండెపోటు వచ్చే ప్రమాదం పెరుగుతుంది. ఇది గుండె ఆరోగ్యానికి చాలా హానికరం. నిపుణుల అభిప్రాయం ప్రకారం టీ తాగుతూ సిగరెట్ తాగడం వల్ల ఊపిరితిత్తులలో ఆక్సీకరణ ప్రక్రియలు పెరుగుతాయి. ఇది రెట్టింపు నష్టాన్ని కలిగిస్తుంది. టీ, సిగరెట్లు కలిపి తాగే అలవాటు ఉన్నవారికి కడుపు సమస్యలు వచ్చే అవకాశం ఉంది. వారికి ఒత్తిడి, క్యాన్సర్ వంటి తీవ్రమైన ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం కూడా ఉంది. టీ-సిగరెట్లు అన్నవాహిక క్యాన్సర్ ప్రమాదాన్ని 30 శాతం వరకు పెంచుతాయి. టీలో యాంటీఆక్సిడెంట్లు అనే ఫైటోన్యూట్రియెంట్లు ఉంటాయి. ఇవి ఆరోగ్యానికి మంచివిగా భావిస్తారు. అయితే ధూమపానం చేస్తున్నప్పుడు టీ తాగడం వల్ల ఈ పోషకాలు నాశనమవుతాయి. కాబట్టి టీ, సిగరెట్ల హానికరమైన అలవాటును వెంటనే మార్చుకోవడం అవసరం. నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఈ అలవాటును క్రమంగా మానేయడానికి ప్రయత్నించాలి. ముందుగా మీరు తాగే టీ లేదా కాఫీ మొత్తాన్ని క్రమంగా తగ్గించి, ఆపై పూర్తిగా మానేయాలి. ఆ తర్వాత క్రమంగా ధూమపానం మానేయడం ప్రారంభించాలి. ఉదాహరణకు మీరు రోజుకు ఐదు నుంచి ఏడు సిగరెట్లు తాగితే దానిని క్రమంగా తగ్గించాలి. ధూమపానం చేసేవారి సహవాసాన్ని నివారించడం ఈ అలవాటును మానుకోవడానికి ఒక ప్రభావవంతమైన మార్గం. శరీర అలసట, ఒత్తిడిని తగ్గించడానికి ఉపయోగించే టీ, సిగరెట్ల కలయిక మీ ఆరోగ్యానికి చాలా హానికరం. కాబట్టి మీ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ఇప్పుడే ఈ అలవాటు మానేయడం మంచిది.

## ఆరోగ్యం.. జీవనశైలి మార్పులు



నేడు ఆరోగ్య సంరక్షణ గురించి అవగాహన పెరుగుతోంది. ప్రజలు తమ ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవడానికి వివిధ జీవనశైలి మార్పులు చేసుకుంటు న్నారు. కొత్త తరం, జెన్ జెడ్ సైతం ఆహార మార్పులపై దృష్టి సారిస్తున్నారు. కాబట్టి, ఈ రోజు మనం జెన్ జెడ్ కోసం ఏ భారతీయ ఆహార పదార్థాలు సూపర్‌ఫుడ్‌లుగా మారుతున్నాయో? నేడు ఆరోగ్య సంరక్షణ గురించి అవగాహన పెరుగుతోంది. ప్రజలు తమ ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవడానికి వివిధ జీవనశైలి మార్పులు చేసుకుంటున్నారు. కొత్త తరం, జెన్ జెడ్ సైతం ఆహార మార్పులపై దృష్టి సారిస్తున్నారు. కాబట్టి, ఈరోజు మనం జెన్ జెడ్ కోసం ఏ భారతీయ ఆహార పదార్థాలు సూపర్‌ఫుడ్ లుగా మారుతున్నాయో? బయటి ఆహారాన్ని ఎంతో ఉత్సాహంగా తినే జనరల్ జెడ్, ఇప్పుడు తమ ఆహారంలో నెయ్యిని చేర్చుకుంటున్నారు. ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం, నెయ్యిని మితంగా తీసుకోవడం మన శరీరానికి ప్రయోజనకరంగా ఉంటుంది. ఇది విటమిన్ల పెరుగుదలలో సహాయపడుతుంది. గుండె, కీళ్లను ఆరోగ్యంగా ఉంచుతుంది. ఇంట్లో తయారుచేసిన రోటీలు, పప్పుతో నెయ్యిని తినడం గుండెకు మరింత ప్రయోజనకరంగా ఉంటుంది. అమ్మమ్మల కాలంలో ఉపయోగించిన బజ్రా, జొన్నలు, రాగులు వంటి మిల్లెట్లు కొత్త తరానికి సూపర్‌ఫుడ్‌లుగా మారుతున్నాయని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. ఈ మిల్లెట్లలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది కొలెస్ట్రాల్‌ను నియంత్రించడంలో సహాయపడు తుంది. జీర్ణక్రియకు మంచిదని భావిస్తారు. బాదం, వాల్‌నట్‌లు, అవిసె గింజలు, గుమ్మడికాయ గింజలు ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలతో సమృద్ధిగా ఉంటాయి. ఇవి గుండెకు ప్రయోజనకరంగా పరిగణిస్తారు. జనరల్ జెడ్ ఇప్పుడు ఈ ఆహారాలను తమ ఆహారంలో రోజువారీ స్నాక్స్‌గా లేదా స్మూతీ బౌల్స్‌లో చేర్చుకుంటున్నారు. పాలకూర, మెంతులు, ఆవాలు వంటి ఆకుకూరలు ఎల్లప్పుడూ మన ఆరోగ్యానికి ప్రయోజన కరంగా ఉన్నాయని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. కానీ జెన్ వీటిని నివారిస్తోంది. అయినప్పటికీ జెన్ జెడ్.. ఇప్పుడు ఆకుపచ్చ ఆకు కూరలను తన ఆహారంలో చేర్చుకుంటోంది. పప్పు బియ్యం కేవలం ఒక సౌకర్యవంతమైన ఆహారం మాత్రమే కాదు, గుండె ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది. పప్పుధాన్యాలు, శనగలు, బీన్స్, ముంగ్ బీన్స్ వంటి చిక్కుళ్ళు ఫైబర్, ప్రోటీన్లతో సమృద్ధిగా ఉంటాయి. ఇవి చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయపడతాయి. వీటిని మొలకెత్తిన ముంగ్ బీన్ సలాడ్ లేదా మసాలా దినుసుల రూపంలో కూడా తినవచ్చు.

## ప్రశాంతమైన నిద్ర కోసం..


మీరు రాత్రి సరిగా నిద్ర రావటం లేదని బాధపడుతున్నారా? ఈ చిన్న చిట్కాతో హాయిగా నిద్రపోవచ్చు. రాత్రి పడుకునే ముందు ఒక గ్లాసు పాలు తాగితే హాయిగా ప్రశాంతంగా నిద్రపడుతుంది..అంతేకాదు.. రాత్రి పడుకునే ముందు పాలు తాగితే మరెన్నో లాభాలు ఉన్నాయి. పాలలో పుష్కలమైన పోషకాలు నిండివున్నాయి. మీరు రాత్రి సరిగా నిద్ర రావటం లేదని బాధపడుతున్నారా? ఈ చిన్న చిట్కాతో హాయిగా నిద్రపోవచ్చు. రాత్రి పడుకునే ముందు ఒక గ్లాసు పాలు తాగితే హాయిగా ప్రశాంతంగా నిద్రపడుతుంది..అంతేకాదు.. రాత్రి పడుకునే ముందు పాలు తాగితే మరెన్నో లాభాలు ఉన్నాయి. పాలలో పుష్కలమైన పోషకాలు నిండివున్నాయి. కాల్షియం, విటమిన్ %ణ% ఉంటాయి. ఇవి విటమిన్లు ,ఖనిజాలతో ఉంటాయి. పాలు తాగడం వలన బలమైన ఎముకలు ,కండరాలను నిర్మించడంలో సహాయపడతాయి, మంచి నిద్రను పొందేల చేసి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది.పాలు,పాల పదార్ధాల్లో ట్రిప్టోఫాన్ అనే సహజమైన అమినో ఆమ్లం ఉంటుంది. సెరోటోనిన్ , మెలటోనిన్ లాంటి మెదడు రసాయనాల నిర్మాణానికి అవసరమైన ముఖ్యమైన మూలకంగా పనిచేస్తుంది. ఇది మన మనస్సు ను విశ్రాంతి చెందేలా చేసి హాయిగా నిద్ర పోయేలా సహాయపడ తాయి. పలు పరిశోధనల ప్రకారం పాలు, ఇతర పాల ఆహారాల్లో ఉండే యాంటీఆక్సిడెంట్లు, యాంటి ఇన్ఫలమేటరీ సమ్మేళనాలు శరీరాన్ని ప్రశాంతంగా ఉంచడంలో సహాయపడతాయి. దీని వలన మంచి నిద్రను పొందవచ్చు. పాలలో అధిక నాణ్యత గల ప్రోటీన్లు కండరాల పునరుద్ధరణకు సహాయ పడతాయి. దీనిలోని ప్రోటీన్ నెమ్మదిగా జీర్ణమవుతుంది. విశ్రాంతి



తీసుకుంటున్న సమయంలో కండరాలు బలంగా తయారు అవుతాయి. ?పాల పదర్థాలలో మెగ్నీషియం, జింక్ ఉంటుంది.ఇవి మెదడు రసాయనాల ఉత్పత్తిలో కీలక పాత్ర పోషిస్తాయి.ఇవి సరైన మోతాదులో అందితే శరీరం ఆరోగ్యమైన నిద్రను పొందుతుంది.

## తిప్పతీగ... నమిలి తిన్నారంటే!

మూత్రపిండాల్లో రాళ్ల (కిడ్నీ స్టోన్స్) సమస్యకు మూల కారణం యూరిక్ యాసిడ్ పెరగడం. దీనిని సకాలంలో నియంత్రించకపోతే, ఆర్థరైటిస్, డయాబెటిస్, కీళ్ల నొప్పులు, వాపు వంటి అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అయితే.. మూత్రపిండాల్లో రాళ్ల వల్ల మూత్రపిండాల వైఫల్యం ప్రమాదం కూడా పెరుగుతుంది. మూత్రపిండాల్లో రాళ్ల (కిడ్నీ స్టోన్స్) సమస్యకు మూల కారణం యూరిక్ యాసిడ్ పెరగడం. దీనిని సకాలంలో నియంత్రించకపోతే, ఆర్థరైటిస్, డయాబెటిస్, కీళ్ల నొప్పులు, వాపు వంటి అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అయితే.. మూత్రపిండాల్లో రాళ్ల వల్ల మూత్రపిండాల వైఫల్యం ప్రమాదం కూడా పెరుగుతుంది. అందువల్ల, యూరిక్ యాసిడ్‌ను నియంత్రించడం చాలా ముఖ్యం. మందులతో పాటు, మీరు కొన్ని ఆయుర్వేద మూలికలతో అలాగే.. మీ ఆహారంలో కొన్ని మార్పులు చేయడం ద్వారా యూరిక్ యాసిడ్ స్థాయిలను తగ్గించవచ్చంటున్నారు ఆయుర్వేద



నిపుణులు.. అలాంటి ఆయుర్వేద మూలికలలో తిప్ప తీగ ఒకటి.. తిప్పతీగ అనేక వ్యాధులను నయం చేయడంలో ప్రభావవంతంగా ఉంటుంది. తిప్పతీగను ఆయుర్వేద మందుల్లో కూడా విరివిగా వాడతారు.. మీరు యూరిక్ యాసిడ్ సమస్యతో పోరాడు తుంటే తిప్పతీగ ఆకులు, వేర్లు ప్రయోజనకరంగా ఉంటుంది. గిలోయ్‌లో యాంటీ ఇన్ఫమేటరీ అంశాలు పుష్కలంగా కనిపి స్తాయి. ఇది యూరిక్ యాసిడ్ లక్షణాలను తగ్గిస్తుంది. తిప్పతీగను రోజూ వాడటం ప్రయోజనకరంగా ఉంటుంది. తిప్పతీగ తాజా ఆకులు, కాండం కోసి బాగా ఎండబెట్టి పొడిగా రుబ్బుకోవాలి. 1 గ్లాసు నీరు, కొంచెం పొడిని ఒక గిన్నెలో వేసి సగం అయ్యే వరకు మరిగించాలి. తరువాత దానిని వడకట్టి త్రాగాలి. ఇది క్యాన్సర్, మధుమేహాన్ని కూడా నివారిస్తుంది. తిప్పతీగలో యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్ఫమేటరీ లక్షణాలు పుష్కలంగా ఉన్నాయి.. ఇవి రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయి. అలాగే.. జలుబు, దగ్గు వంటి శ్వాసకోశ సమస్యలను తగ్గించడం, జీర్ణక్రియను మెరుగుపరచడం, మధుమేహం, గుండె జబ్బులను నియంత్రించడంలో సహాయపడుతుందని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు.

## వాల్‌నట్స్‌తో గుండె జబ్బులకు చెక్!



సాధారణంగా వాల్ నట్స్ ఆరోగ్యానికి మంచి దనే విషయం తెలిసిందే. అయితే ఇవి రోజుకు మూడు తినడం వల్ల మెదడు, గుండె ఆరోగ్యా నికి కూడా మంచిదని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఎందు కంటే వీటిలో ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ సమృద్ధి గా ఉంటాయి. ఇవి మెదడు కణాలను రక్షిం చడంతో పాటు జ్ఞాపక శక్తిని పెంచుతాయి. గుండె జబ్బుల రిస్క్‌ను అరికడతాయి. జర్నల్ ఆఫ్ న్యూట్రిషన్‌లో పబ్లిషైన ఒక అధ్యయనం ప్రకారం.. డైలీ రెండు లేదా మూడు వాల్‌నట్స్ తినడం వల్ల మెదడులో డోపమైన్, సెరో టోనిన్ లెవెల్స్ పెరుగుతాయి. అల్జీమర్స్ వంటి వ్యాధుల రిస్క్ 15-20% తగ్గుతుంది. వాల్‌నట్స్ లోని ఫాలీ ఫెనాల్స్, విటమిన్ ఇ, మెలటోనిన్ వంటి యాంటీ ఆక్సిడెంట్లు రక్తనాళాల్లో ఇన్‌ఫ్లమేషన్ (మంట)ను తగ్గించి, గుండె జబ్బులను అరికడతాయి. అమెరికన్ హార్ట్ అసోసియేషన్ డేటా ప్రకారం కూడా వారానికి 5 సార్లు వాల్‌నట్స్ తినేవారిలో హానికరమైన చెడు కొలెస్ట్రాల్ 10% తగ్గి, గుండెపోటు ముప్పు తప్పుతుంది. వాల్‌నట్స్‌లోని ఇతర పోషకాలైన ఫైబర్, ప్రోటీన్, మెగ్నీషియం, జింక్ వంటివి రక్తపోటును నియంత్రిస్తాయి. రోగనిరోధక శక్తిని పెంచు తాయి. గర్భిణులు వాల్‌నట్స్ తింటే పుట్టుబోయే బిడ్డ మెదడు అభివృద్ధికి సహాయపడతాయి. ఇక డయాబెటిస్ ఉన్నవారికి బ్లడ్ షుగర్ లెవెల్స్‌ను సమతుల్యం చేయడంలోనూ సహాయపడతాయి. అయితే వీటిలో కేలరీలు అధికంగా (ప్రతి 28 గ్రాముల్లో 185 కేలరీలు) ఉండటం వల్ల బరువు పెరిగే అవకాశం ఉంటుంది కాబట్టి, మోడరేషన్‌లో తినాలి. నట్స్ అలర్జీ ఉన్నవారు ఆరోగ్య నిపుణుల సలహా పాటించాలి.

## పబ్లిక్ టాయిలెట్స్‌కి వెళ్లినప్పుడు...

రోజు మొత్తంలో పలు మార్లు చేతులు కడు క్కునే అలవాటు మిమ్మల్ని అనేక అంటు వ్యాధుల నుంచి మిమ్మల్ని రక్షిస్తుంది. ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి, వ్యాధులను నివారించ డానికి సులభమైన, అత్యంత ప్రభావవంతమైన మార్గం తరచుగా చేతులు కడుక్కోవడం. చేతులు కడుక్కునే అలవాటు మంచి పరిశుభ్రతను సూచిస్తుంది. ఇది అనేక అంటు వ్యాధుల నుంచి మిమ్మల్ని రక్షిస్తుంది. ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి, వ్యాధులను నివారించడానికి సులభమైన, అత్యంత ప్రభావవంతమైన మార్గం తరచుగా చేతులు కడుక్కోవడం. ప్రతిరోజూ చేతులు కడుక్కోవడం ద్వారా ఇన్ఫెక్షన్లు, బ్యాక్టీరియా మన శరీరంలోకి ప్రవేశించకుండా నిరోధించవచ్చు. దీని ద్వారా వైరల్ ఇన్ఫెక్షన్లు, జ్వరం మొదలైన ఆరోగ్య సమస్యల నుంచి మనల్ని మనం రక్షించుకోవచ్చు. ప్రతి 3 విరేచన వ్యాధుల రోగులు, ప్రతి 5 జలుబు లేదా ఫ్లూ రోగులు సూక్ష్మజీవులు,చేతులపై ఉన్న



బ్యాక్టీరియా కారణంగా వ్యాపిస్తాయి. అందువల్ల ఆరోగ్యం కోసం సబ్బుతో తరచుగా చేతులు కడుక్కోవడం చాలా ముఖ్యం. రోజు మొత్తంలో పలు మార్లు చేతులు కడుక్కోవడం వల్ల అతిసార వ్యాధులు 24 నుంచి 40%, పిల్లలలో జీర్ణశయాంతర వ్యాధులు 29 నుంచి 57%, జలుబు, ఫ్లూ వంటి వైరల్ వ్యాధులు 16 నుంచి 20% తగ్గుతాయని నివేదికలు చెబుతున్నాయి. అందుకే టాయిలెట్ ఉపయోగించిన తర్వాత వంట చేసే ముందు, తినడానికి ముందు, తుమ్మిన తర్వాత, దగ్గిన తర్వాత సబ్బుతో చేతులు కడుక్కోవడం చాలా ముఖ్యం. మంచి ఆరోగ్యానికి చేతులు కడుక్కోవడం చాలా ముఖ్యం. ఇది పరిశుభ్రతలో ఒక భాగం. చేతులు కడుక్కోకపోతే లేదా సరిగ్గా కడుక్కోకపోతే వైరస్లు, బ్యాక్టీరియా చేతుల ద్వారా మన శరీరంలోకి సులభంగా ప్రవేశిస్తాయి. దీని కారణంగా మనం అనారోగ్యానికి గురవుతాం. అదే సబ్బుతో చేతులు కడుక్కోవడం వల్ల అనేక వ్యాధుల నుండి మనల్ని మనం రక్షించుకోవచ్చు. కేవలం చేతులు కడుక్కుంటే సరిపోదు.. చేతులను సరిగ్గా కడుక్కోవడం కూడా చాలా ముఖ్యం. సబ్బు, నీటితో మీ చేతులను కడిగిన తర్వాత శుభ్రమైన గుడ్డతో చేతులను తుడవాలి. ఇలా చేయడం ద్వారా చేతుల నుంచి వ్యాపించే వ్యాధులను నివారించవచ్చు.

# సినిమా

## సమయం ముంచుకొస్తోంది




అక్టోబర్ 31 ఎంతో దూరంలో లేదు. మాస్ జాతర విడుదలయ్యేది ఆ రోజే. అయితే దీని కన్నా ఎక్కువగా బాహుబలి రీ రిలీజ్ సౌండ్ చేయడం రవితేజ అభిమానులకు రుచించడం లేదు. ఎందుకంటే వరస ఫ్లాపుల తర్వాత తమ హీరోకి ఊరట దక్కబోతోందన్న నమ్మకం వాళ్లలో ధృడంగా ఉంది. అయితే ఇప్పటిదాకా ప్రమోషన్ల పరంగా హీరోతో పాటు టీమ్ చేసిన ఒక కామన్ ఇంటర్వ్యూ తప్ప ఇంకే కంటెంట్ బయటికి రాలేదు. అసలైన ట్రైలర్ కోసం ఫ్యాన్స్ మాత్రమే కాదు ట్రేడ్ వర్గాలు కూడా ఎదురు చూస్తున్నాయి. ఎందుకంటే ఓజి తర్వాత మళ్ళీ పెద్ద హీరో సినిమా సందడి చేయబోయేది మాస్ జాతరతోనే. అందుకే ఇంత ఫోకస్. నిర్మాత నాగవంశీ ఇంకా రంగంలోకి దిగలేదు. ఆయన వస్తే ఊపొస్తుందని అభిమానులు ఎదురు చూస్తున్నారు. ప్రీ రిలీజ్ ఈవెంట్ తో పాటు ఇతరత్రా ప్రోగ్రాంస్ ప్లాన్ చేయాలి. రవితేజ చూస్తేనేమో భర్త మహాశయులకు విజ్ఞప్తి కోసం విదేశాలకు వెళ్ళిపోయాడు. వచ్చే వారానికి రిటర్న్ అవుతారట. శ్రీలీల మీడియాకు అందుబాటులోకి రావాలి. భీమ్స్ సిసిరోలియో రీ రికార్డింగ్ లో బిజీగా ఉన్నాడు. దర్శకుడు భాను భోగవరపు పోస్ట్ ప్రొడక్షన్ ని చివరి దశకు పరుగులు పెట్టిస్తున్నారు. ఇంత హడావిడి మధ్య పబ్లిసిటీకి అట్టే టైం దొరకడం లేదు. మాస్ జాతర టైటిల్ తో ఫ్యాన్స్ కు ఎమోషనల్ కనెక్షన్ ఉంది. అందుకే బ్లాక్ బస్టర్ అవ్వాలని వాళ్ళ కోరిక. సో ఇప్పుడు కావాల్సింది వైరల్ కంటెంట్. అంటే పాటనో లేదా ఏదైనా కిక్కి ఇచ్చే వీడియో మెటీరియలో వదలాలి. రవితేజ ఎంత యాక్టివ్ గా వీటిలో పాల్గొంటారనేది కీలకం. అసలు సమస్య ఇది కాదు బాహుబలి ది ఎపిక్ ఫీవర్ మెల్లగా పెరుగుతోంది. ప్రభాస్ ఫ్యాన్స్ తో పాటు సగటు మూవీ లవర్స్ లోనూ దీన్ని ఖచ్చితంగా ఎక్స్ పీరియన్స్ చేయాలనే కోరిక పెరుగుతోంది. సోషల్ మీడియా ట్రెండ్స్ లో దాన్ని గమనించవచ్చు.

## దిల్ రాజు మెగా ప్లానింగ్



టాలీవుడ్ అగ్ర నిర్మాతల్లో ఒకరైన దిల్ రాజు.. ఒకప్పటితో పోలిస్తే గత కొన్నేళ్లలో ఆశించిన విజయాలు అందుకోలేదు. సక్సెస్ రేట్ పడిపోయింది. భారీ చిత్రమైన 'గేమ్ చేంజర్'తో పాటు ఫ్యామిలీ స్టార్, తమ్ముడు లాంటి మిడ్ రేంజ్ మూవీస్ కూడా ఆయన్ని దారుణంగా దెబ్బ కొట్టాయి. ఈ ఏడాది సంక్రాంతికి 'సంక్రాంతికి వస్తున్నాం' మూవీ కాపాడకపోయి ఉంటే రాజు ప్రొడక్షన్ హౌస్ పునాదులే కదిలిపోయేవి. అలా అని రాజు ప్రొడక్షన్లో నెమ్మదించడం లేదు. కొంచెం గ్యాప్ తర్వాత పెద్ద సినిమాల ప్లానింగ్ గట్టిగానే జరుగుతోంది రాజు బేనర్లో. ఇటీవలే 'ఓజీ' డిస్ట్రిబ్యూషన్‌తో మంచి ఫలితం అందుకున్న రాజు.. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్‌తో 'వకీల్ సాబ్' తర్వాత మరో చిత్రాన్ని నిర్మించడానికి సన్నాహాలు చేసుకుంటున్నారు. అనిల్ రావిపూడి దర్శకత్వంలో ఈ సినిమా ఉంటుందంటున్నారు. పవన్ వీలు చేసుకుని డేట్లు సర్దుబాటు చేయడమే ఆలస్యం.. ఈ సినిమా సెట్స్ పైకి వెళ్లిపోతుంది. కానీ డిప్యూటీ సీఎంగా బాధ్యతల్లో మునిగిపోయి ఉన్న పవన్ ఇప్పట్లో గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం కష్టమే అనిపిస్తుంది. మరోవైపు ప్రభాస్ పాన్ ఇండియా స్టార్ అయినప్పటి నుంచి ఓ సినిమా చేయాలని రాజు గట్టి ప్రయత్నమే చేస్తున్నాడు. వీరి కలయికలో ఒకప్పుడు 'మిస్టర్ పర్ఫెక్ట్', 'మున్నా' సినిమాలు వచ్చాయి. కానీ 'బాహుబలి'తో ప్రభాస్ రేంజ్ మారిపోయాక సినిమా రాలేదు. వచ్చే ఏడాది ఈ సినిమాను పట్టాలెక్కించాలని రాజు ప్రయత్నిస్తున్నాడు. కథ, దర్శకుడి విషయంలో ప్రస్తుతం జోరుగా చర్చలు జరుగుతున్నాయి. ఇంకోవైపు రాజు.. బాలీవుడ్లో రెండు సినిమాలకు సన్నాహాలు చేస్తున్నాడు. అందులో ఒకటి.. సంక్రాంతికి వస్తున్నాం రీమేక్. అక్షయ్ కుమార్ హీరోగా నటించబోతున్నాడు కానీ అలాంటిది ఏమి లేదు అనేది బాలీవుడ్ మీడియా టాక్. అఫిషియల్ క్లారిటీ వస్తుందో లేదో చూడాలి. మరోవైపు వంశీ పైడిపల్లి దర్శకత్వంలో సల్మాన్ ఖాన్ హీరోగా ఒక సినిమా ప్లానింగ్‌లో ఉంది. త్వరలోనే దీని గురించి క్లారిటీ వస్తుంది.

## ఆ ఎక్స్‌పీరియన్స్ మాటల్లో చెప్పలేను..



మరాఠీ ముద్దు గుమ్మ రిద్ధి కుమార్.. ప్రస్తుతం 'ది రాజాసాబ్' సినిమాతో బిజీగా ఉంది. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా మారుతి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ మోస్ట్ వెయిటెడ్ మూవీ వచ్చే ఏడాది సంక్రాంతి స్పెషల్‌గా జనవరి 9 రిలీజ్ కానుంది. ఈ క్రమంలోనే రీసెంట్‌గా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న హీరోయిన్ రిద్ధి కుమార్ డార్లింగ్ (ప్రభాస్)పై ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేసింది. 'ప్రభాస్ నటించిన 'రాధే శ్యామ్' చిత్రంలో అతిథి పాత్రలో కనిపించిన నేను.. ఇప్పుడు ది రాజాసాబ్‌లో ఆయన పక్కన హీరోయిన్‌గా చేయడం చాలా సంతోషంగా ఉంది. ఇది నాకు చాలా స్పెషల్ ప్రాజెక్ట్. ఈ సినిమా ఎక్స్‌పీరియన్స్ నిజంగా ఎంతో అద్భుతంగా ఉంది. టైటిల్‌కు తగిన విధంగా షూటింగ్ సెట్స్‌ను చాలా గ్రాండ్‌గా ఏర్పాటు చేశారు. ఇక డార్లింగ్ గురించి అయితే చెప్పక్కరలేదు. ప్రభాస్ నిజంగా చాలా మంచి వ్యక్తి. ఆయనతో పని చేయడం ఎంతో ఈజీగా ఉంటుంది. ఆయన చాలా స్వీట్. ఎదుటివాళ్లను అర్థం చేసుకునే వ్యక్తి. అవసరమైన చోట సహాయం చేస్తారు.. అలాగే ఎంతో కష్టపడతారు. రాజాసాబ్ సినిమాను కచ్చితంగా మీరు అందరూ ఎంజాయ్ చేస్తారు' అని చెప్పుకొచ్చింది. కాగా.. ది రాజాసాబ్ మూవీలో మాళవిక మోహనన్, నిధి అగర్వాల్‌తో పాటు రిద్ధి కుమార్ కూడా హీరోయిన్‌గా నటిస్తుంది.

## హీరోయిన్‌గా చాన్స్ అందుకున్న సంయుక్త!




బింబిసారా, సార్, విరూపాక్ష వంటి సినిమాలతో ఫుల్ క్రేజ్ తెచ్చుకున్న హీరోయిన్ సంయుక్త.. ప్రజెంట్ భాషతో సంబంధం లేకుండా వరుస ప్రాజెక్టులు అనౌన్స్ చేస్తుంది. ఇప్పటికే ఈ అమ్మడు చేతిలో అఖండ 2, స్వయం భూ, నారీ నారీ నడుమ మురారి చిత్రాలతో పాటు.. పూరిసేతుపతి ప్రాజెక్టులో కూడా భాగం అయింది. ఇదిలా ఉంటే.. ఇప్పుడు ఈ హీరోయిన్ ఓ లేడీ ఓరియెంటెడ్ చిత్రాన్ని ఓకే చేసినట్లు తెలుస్తుంది. చాలా ఏళ్ల క్రితం వెంకటేష్ హీరోగా వచ్చిన 'చింతకాయల రవి' సినిమాకు దర్శకత్వం వహించిన యోగి.. ఇప్పుడు మళ్లీ రీ ఎంట్రీ ఇస్తున్నట్లు టాక్. ఈయన ఓ లేడి ఓరియెంటెడ్ మూవీని ప్లాన్ చేస్తున్నాడట. దీనికి 'బ్లాక్ గోల్డ్' అనే టైటిల్ అనుకుంటున్నట్లు టాక్. హాస్య మూవీస్ పతాకంపై రాజేష్ దండ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారని తెలుస్తుండగా.. ఇందులో ప్రధాన పాత్ర కోసం సంయుక్తను ఓకే చేసినట్లు టాక్. అంతే కాకుండా.. దీనికి సంబంధించి ఇప్పటికే 50% షూటింగ్ కంప్లీట్ అయినట్లు టాలీవుడ్ వర్గాల్లో టాక్ నడుస్తుండగా.. దీనిపై అధికారిక ప్రకటన మాత్రం ఇంకా రాలేదు. త్వరలో వచ్చే అవకాశాలు ఉన్నట్లు సమాచారం.

## చాన్స్ వస్తే మహేశ్ బాబుతో అలాంటి సినిమా చేస్తా..



'లిటిల్ హార్ట్స్' అనే చిన్న చిత్రంతో దర్శకుడిగా పరిచయమైన సాయి మార్తండ్.. ఫస్ట్ మూవీతోనే బ్లాక్ బస్టర్ హిట్ సొంతం చేసుకున్నాడు. మౌళి, శివాని నాగరం జంటగా నటించిన ఈ సినిమా అంచనాలను మించి బాక్సాఫీస్ వద్ద రూ. 45 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లు సాధించింది. దీంతో డైరెక్టర్‌గా సాయి మార్తాండ్ పేరు ఇండస్ట్రీలో మారుమోగుతుంది. దీంతో ఈ డైరెక్టర్ నెక్స్ట్ ఎలాంటి మూవీస్ చెయ్యబోతున్నాడా అని అందరిలో ఆసక్తి నెలకొంది. ఇందులో భాగంగానే రీసెంట్‌గా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న సాయి మార్తండ్ తనకు మహేశ్ బాబుతో సినిమా తీయాలని ఉందని చెప్పుకొచ్చాడు. 'నాకు సూపర్ స్టార్ మహేష్ బాబు అంటే ఎంతో అభిమానం. ఏదో ఒక రోజు ఆయనతో సినిమా చేయడం నా కల. ఒకవేళ అవకాశం వస్తే.. మహేష్ బాబుతో పక్కా ప్రేమకథా చిత్రం తీయాలని ఉంది. అది కూడా ఇప్పటి వరకు ఆయన చేసిన సినిమాలకు భిన్నంగా, కొత్త నేపథ్యం మీద సాగేలా చేయాలనుకుంటున్న' అని తెలిపాడు. ప్రస్తుతం సాయి మార్తాండ్ రెండు కొత్త సినిమాలపై పని చేస్తున్నారు. వాటిలో ఒకటి త్వరలో సెట్స్‌పైకి వెళ్లనుందని సమాచారం.

## ప్రదీప్ మీద నమ్మకం పెద్దదే డ్యూడ్



ఎల్లుండి విడుదల కాబోతున్న డ్యూడ్ మీద మైత్రి మూవీ మేకర్స్ గట్టి నమ్మకమే పెట్టుకున్నారు. ప్రెస్ మీట్ లో లెక్కలతో సహా వివరించి తామెంత కాన్ఫిడెంట్‌గా ఉన్నామో చెప్పడం చూస్తే ప్రదీప్ రంగనాథన్ మార్కెట్ ఎంత పెరిగిందో అర్థం చేసుకోవచ్చు. తెలుగు వెర్షన్ వరకు చూసుకుంటే ఎంటర్ ది డ్రాగన్ పన్నెండు కోట్ల దాకా షేర్ తీసుకురాగా ఈసారి డ్యూడ్‌కి దానికంటే ఎక్కువే వస్తుందనే అంచనాలు ట్రేడ్ లోనూ ఉన్నాయి. కాకపోతే కాంపిటీషన్ స్ట్రాంగ్‌గా ఉండటంతో ఎంత మేరకు లోకల్ పోటీని తట్టుకుంటుందనేది కీలకంగా మారింది. అయితే మైత్రికి ఏపీ తెలంగాణ కన్నా తమిళనాడు బిజినెస్ చాలా ముఖ్యం. ఎందుకంటే ప్రదీప్ రంగనాథన్ తమిళనాట ప్రామిసింగ్ హీరోగా ఎదుగుతున్నాడు. ధనుష్, విజయ్ సేతుపతి తర్వాత తననే నెక్స్ట్ యూత్ ఆప్షన్‌గా చూస్తున్నారు. దానికి తగ్గట్టే బుకింగ్స్ మొదలుపెట్టిన నిమిషాల వ్యవధిలోనే చెన్నై సహా కీలక ప్రాంతాల టికెట్ల అమ్మకాలు ట్రెండింగ్‌లో వచ్చేశాయి. సాలిడ్ నెంబర్స్ ఖాయం. ఇక్కడైతే బరిలో నాలుగు ఉన్నాయి కానీ కోలీవుడ్ లో డ్యూడ్‌ని మించినవి రేస్ లో లేవు. ధృవ్ విక్రమ్ బైసన్ మీద కంటెంట్ పరంగా అంచనాలున్నాయి కానీ యూత్‌లో అంతగా క్రేజ్ లేదు. సీరియస్ నెరేషన్ కావడంతో వినోదం కోరుకునే వాళ్ళు ముందు ప్రాధాన్యం ఇచ్చేది డ్యూడ్ కే. ఒరిజినల్ వెర్షన్ ఓ అరవై కోట్లు తెచ్చేస్తే డ్యూడ్ సేఫ్ జోన్ లోకి వెళ్ళిపోతుంది. ఆ అవకాశాలు లేకపోలేదు. తెలుగులో ఎంత వచ్చినా అది బోనస్ అవుతుంది. మైత్రి స్వంత పంపిణి కాబట్టి లాభనష్టాలు రెండు భాషలు కలిపి లెక్క వేసుకుంటారు. ఆ కోణంలో చూసు కుంటే డ్యూడ్ మొదటి షో పడక ముందే టేబు ల్ ప్రాఫిట్స్ లో ఉంది. నాన్ థియేట్రికల్ రేట్ గట్టిగా పలికింది. శాటిలైట్ కూడా ఆలస్యం కాలేదు. కేవలం మూడు సినిమాలకే ఇంత స్థాయి అందుకోవడం విశేషమే. ఇదంతా డిసెంబర్ లో రిలీజ్ కాబోయే ప్రదీప్ మరో సినిమా లవ్ ఇన్సూరెన్స్ కంపెనీకి ఉపయోగపడనుంది. డ్యూడ్ హిట్టయితే దానికి రేట్లు పెరుగుతాయి.

## ఓటీటీలోకి విజయ్ ఆంటోనీ పొలిటికల్ థ్రిల్లర్..



కోలీవుడ్ హీరో విజయ్ ఆంటోనీ వరుస సినిమాల్లో నటించినప్పటికీ హిట్ పడటం లేదు. విభిన్న పాత్రలో నటిస్తున్నప్పటికీ లాభం లేకుండా పోతుంది. ఇక ఇటీవల విజయ్ ఆంటోని నటించిన చిత్రం 'భద్రకాళి'. అరుణ్ ప్రభు దర్శకత్వంలొ వచ్చిన ఈ థ్రిల్లర్ పొలిటికల్ చిత్రంలో రియా జితు, తృప్తి రవీంద్ర హీరోయిన్లుగా నటించగా.. వాగై చంద్రశేఖర్, సునీల్ కృపలానీ, కిరణ్, సెల్ మురుగన్, కీలక పాత్రలో కనిపించనున్నారు. విజయ్ ఆంటోని కార్పోరేషన్ రామాంజనేయులు జవ్వాజీ ప్రొడక్షన్, స్రవంత్ రామ్ క్రియేషన్స్ బ్యానర్స్‌పై విజయ్ ఆంటోని, మీరా నిర్మిస్తున్నారు. సెప్టెంబర్ 19న విడుదలైన ఈ చిత్రం ప్రేక్షకులను మెప్పించలేకపోయింది. బాక్సాఫీసు వద్ద మిక్స్డ్ టాక్‌ను సొంతం చేసుకుంది. కథ విషయానికొస్తే.. ఖమ్మం జిల్లాలో అనాథగా పెరిగిన హీరో తెలుగు రాజకీయాల్లో పైరవీలు, లాబీయింగ్ చేస్తూ భారీగా డబ్బులు సంపాదిస్తుంటాడు. అసాధ్యమైన పనులు కూడా సాధ్యం చేస్తూ రాజకీయాల్లో రాణిస్తుంటాడు. ఈక్రమంలోనే రాజకీయ వ్యూహకర్త అతడిపై కేసు పెట్టి జైల్లో వేస్తాడు. ఆ తర్వాత ఏం జరిగిందనేది ఈ సినిమా స్టోరీ. అయితే ఈ చిత్రం నెల రోజులకే ఈ సినిమా ఓటీటీలోకి రాబోతున్నట్లు అధికారిక ప్రకటన విడుదలైంది. 'భద్రకాళి' ఓటీటీ హక్కులను ప్రముఖ సంస్థ జియోహాట్‌స్టార్ సొంతం చేసుకోగా.. తెలుగు, తమిళ భాషల్లో స్ట్రీమింగ్ అందుబాటులోకి రానుంది. ఈ విషయాన్ని ట్విట్టర్ ద్వారా వెళ్లడించగా.. సినీ ప్రియులు ఆనందపడుతున్నారు.

# వ్యూహకర్త వ్యూహం.. సొంతింట్లో క్లిక్ అవుతుందా?

అనేక పార్టీలకు ఎన్నికల వ్యూహకర్తగా వ్యవహరించిన ప్రశాంత్ కిశోర్ దేశ రాజకీయాల్లో తనదైన ముద్ర వేశారు. సర్వేలు, సూచనలు, తనదైన వ్యూహాలతో పలు పార్టీల విజయాల్లో కీలకంగా వ్యవహరించారు. ఇటీవల ప్రత్యక్ష రాజకీయాల్లోకి దిగిన ఆయన.. రాజకీయ పార్టీ ఏర్పాటు చేసి స్వరాష్ట్రం బిహార్‌లో పోటీకి సిద్ధమయ్యారు. పార్టీ విజయం కోసం వ్యక్తిగత పోటీకి దూరమయ్యారు. ఎన్నికల విషయంలో మునుపటి అనుభవం, పుట్టిన నేలపై అభిమానంతో ముందుకెళ్తున్నారు. ఈ ఎన్నికల్లో పీకే గేమ్ ఛేంజర్ అవుతారా? లేదా? అనే విషయం ఆసక్తిగా మారింది.



**ఆ పార్టీలదే హవా..!**

దశాబ్దాలుగా బిహార్‌లో కొన్ని పార్టీల హవానే కొనసాగుతోంది. లాలూ కుటుంబం దాదాపు పదమూడేళ్లు పాలించగా.. నీతీశ్ కుమార్ 18 ఏళ్లుగా అధికారంలో ఉన్నారు. ఇప్పటికీ అభివృద్ధి విషయంలో బిహార్ వెనుకంజలో ఉందనే నివేదికలు ఉన్నాయి. నిరుద్యోగం, వలసలు, అభివృద్ధికి సంబంధించి పార్టీలవి రొటీన్ ప్రకటనలే. ఇటువంటి సమయంలో సరికొత్త రాజకీయ పంథాతో బిహారీల్లో ఆశలు చిగురించే ప్రయత్నం చేస్తున్నారు పీకే. కులం, కుటుంబ రాజకీయాల నుంచి రాష్ట్రానికి విముక్తి కలిగించాల్సిన అవసరం ఉందని పిలుపు నిస్తున్నారు. ఊరూరా పాదయాత్రలు చేస్తూ.. నిరుద్యోగం, సుపరిపాలన, సామాజిక న్యాయం, యువత, మహిళా సాధికారత వంటి అంశాలపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పిస్తున్నారు. ఇటీవల తన వ్యూహాలకు మరింత పదునుపెట్టిన ఆయన.. డిప్యూటీ సీఎం సహా అగ్రనేతల అవినీతిపైనా తీవ్ర ఆరోపణలు చేసి రాజకీయాలను మరింత వేడెక్కించారు.

**పాదయాత్రతో మొదలుపెట్టి..**

ఎన్నికల వ్యూహకర్త సేవలకు స్వస్తి పలికినట్లు ప్రకటించిన పీకే.. రెండు, మూడేళ్ల క్రితం నుంచే బిహార్‌పై శ్రద్ధ పెట్టారు. 2022లో పశ్చిమ చంపారన్ జిల్లాలో పాదయాత్ర చేపట్టి.. వందల కి.మీ తిరిగి క్షేత్రస్థాయి పరిస్థితులను కళ్లారా చూసే ప్రయత్నం చేశారు. అత్యంత పేద, బలహీన రాష్ట్రంగా ఉన్న బిహార్ రూపురేఖలను మార్చాలని నిశ్చయించుకున్నానని అప్పట్లో చెప్పారు. ఏడాది క్రితం.. (అక్టోబర్ 2, 2024) జన్‌సురాజ్ పార్టీని స్థాపించారు. సామాజికవేత్తలు, మేధావులు, మాజీ ఉన్నతాధికారులను ఏకం చేసే ప్రయత్నం చేశారు. అధికార, విపక్షాల కంటే ముందుగానే అభ్యర్థుల జాబితా ప్రకటించారు. వెనుకబడిన తరగతులు, ముస్లిం, షెడ్యూల్ కులాల వారికి ప్రాధాన్యం కల్పించారు. ఎటువంటి రాజకీయ నేపథ్యం, ఎలాంటి నేర చరిత్రలేని కొత్త ముఖాలనూ పరిచయం చేశారు. స్థానిక పార్టీలు సామాజిక వర్గాల చుట్టూనే ఓటుబ్యాంకు రాజకీయాలు చేస్తుంటాయి. యాదవ్ (14శాతం), కుష్వాహా (4.2 శాతం), బ్రాహ్మణులు (3.6శాతం), కుర్మీ, భూమిహార్లు ప్రధాన కులాలుగా ఉన్నాయి. రాష్ట్ర రాజకీయాలు కొందరి చేతుల్లోనే బందీగా ఉన్నాయని ఆరోపిస్తున్న పీకే.. వంశపారపర్య రాజకీయాలు, మాఫియా, పార్టీలు మారే అవినీతిపరులు, నేరస్థులు రాష్ట్రానికి శాపంగా మారారని చెబుతున్నారు.

# భారత్‌పై పనిచేయని టారిఫ్

**న్యూఢిల్లీ :** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్ మీద 50 శాతం టారిఫ్ అమలు చేస్తున్నారు. అయితే ఆయన విధించిన టారిఫ్‌లు భారతదేశ జీడీపీ వృద్ధిపై ఎలాంటి ప్రభావం చూపడం లేదు. అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థ ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి భారతదేశ స్థూల దేశీయ ఉత్పత్తి వృద్ధి రేటు అంచనాను 6.6 శాతానికి పెంచింది. ఇంతకుముందు ఇది 6.4 శాతం ఉంటుందని అంచనా వేశారు. మొదటి త్రైమాసికంలో బలమైన ఆర్థిక వృద్ధితో ఈ అంచనా పెరిగింది, దాంతో అమెరికా విధిస్తున్న టారిఫ్‌లను ఎదుర్కొని భారత్ మరింత ముందుకు వెళ్తుందని స్పష్టమైంది. అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థ తన తాజా ప్రపంచ ఆర్థిక నివేదికలో 2026-27 సంవత్సరానికి వృద్ధి రేటు అంచనాను 0.2 శాతం తగ్గించి 6.2 శాతానికి పరిమితం చేసింది. 'జూలై ప్రపంచ ఆర్థిక నవీకరణ నివేదికతో పోలిస్తే, 2025 వృద్ధి రేటు అంచనా పెరిగింది' అని తన నివేదికలో ఐఎంఎఫ్ పేర్కొంది. నివేదిక ప్రకారం 'మొదటి త్రైమాసికంలో బలమైన వృద్ధి చూపింది. ఆగస్టు నుంచి భారతదేశం నుంచి దిగుమతులపై అమెరికా సుంకాలు పెంచింది. మొదట 25 శాతం టారిఫ్ విధించారు ట్రంప్. ఆపై రష్యా నుంచి ముడి చమురు కొనుగోలు ఆపలేదన్న కారణంగా మరో 25 శాతం టారిఫ్ విధించారు. దీనితో పాటు 2026 ఆర్థిక వృద్ధి రేటు కాస్త తగ్గుతుందని' అంచనా వేసింది. ఏప్రిల్-జూన్ మధ్య భారతదేశ ఆర్థిక వృద్ధి రేటు 7.8 శాతంగా ఉంది. ఇది ఐదు త్రైమాసికాల్లో అత్యధికం. ఈ నెల ప్రారంభంలో ప్రపంచ బ్యాంకు సైతం ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి భారతదేశ ఉఆఖ వృద్ధి రేటును 6.3 శాతం నుంచి 6.5 శాతానికి పెరుగుతుందని అంచనా వేసింది.



భారత్ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా కొనసాగుతుందని కూడా పేర్కొంది. జూలైలో భారతదేశ ఆర్థిక వృద్ధి అంచనాను సవరించింది. 2025, 2026 రెండింటికీ 6.4 శాతానికి పెంచింది. అదే సమయంలో ఏప్రిల్ 2025 ప్రపంచ ఆర్థిక విధానంలో ఆర్థిక వృద్ధి రేటు 2025కి 6.2 శాతం, 2026కి 6.3 శాతం ఉంటుందని అంచనా వేసింది. ద్రవ్య నిధి సంస్థ ప్రపంచ వృద్ధి రేటు 2024లో 3.3 శాతం నుండి 2025లో 3.2 శాతానికి తగ్గుతుందని.. 2026లో 3.1 శాతానికి తగ్గుతుందని అంచనా వేసింది. జూలై ప్రపంచ ఆర్థిక దృక్పథ నివేదికలో వ్యక్తం చేసిన అంచనా కంటే ఎక్కువ. మొత్తంమీద అక్టోబర్ 2024 ప్రపంచ ఆర్థిక దృక్పథంలో విధాన మార్పులకు ముందు చేసిన అంచనా కంటే ఇది 0.2 శాతం తక్కువ. ద్రవ్య నిధి సంస్థ అభివృద్ధి చెందుతున్న మార్కెట్లు, అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థల వృద్ధి రేటు 2024లో 4.3 శాతం ఉండగా, 2025లో 4.2 శాతానికి, 2026లో నాలుగు శాతానికి దిగొస్తుంది అంచనా వేసింది

**భారత్ సాయం అవసరం**

ప్రపంచంలోనే అరుదైన ఖనిజాల విషయంలో చైనా పోకడను అమెరికా తప్పుబట్టింది. చైనాలో దొరికే ఈ అరుదైన ఖనిజాలపై అక్కడి ప్రభుత్వం కట్టడిచేస్తోందని, తద్వారా ప్రపంచ దేశాలపై ఆధిపత్యం చెలాయించేందుకు ప్రయత్నిస్తోందని ఆరోపించింది. ఈ ధోరణిని అమెరికా సహించబోదని ఆ దేశ ఆర్థిక మంత్రి స్కాట్ బెసెంట్ స్పష్టం చేశారు. ఈ విషయంలో చైనాను ఎదుర్కోవాలంటే తమకు భారత్ సాహాయం కావాల్సిందేనని ఆయన పేర్కొన్నారు. రష్యా నుంచి చమురు దిగుమతుల వ్యవహారంలో భారత్ పై అమెరికా భారీగా పన్నులు విధించిన విషయం తెలిసిందే. అయితే, చైనా విషయంలో మాత్రం భారత్ తమకు సాహాయం చేయాలని అమెరికా కోరడం గమనార్హం. అమెరికా ఆర్థిక మంత్రి స్కాట్ బెసెంట్ ఇటీవల ఫాక్స్ న్యూస్ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. ప్రపంచంలో మరెక్కడా లభించని అరుదైన ఖనిజాల ఎగుమతిపై చైనా ఇటీవల నియంత్రణ విధించిందని చెప్పారు. విదేశీ కంపెనీలు వాటిని దిగుమతి చేసుకోవాలంటే చైనా ప్రభుత్వ అనుమతి తీసుకోవాలనే షరతు విధించిందన్నారు. ఇది ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు ప్రత్యక్ష సవాలేనని బీజింగ్‌పై ఆయన విమర్శలు గుప్పించారు. ఇది చైనాకు, ప్రపంచ దేశాలకు మధ్య నెలకొన్న పోటీ అని ప్రపంచ పంపిణీ వ్యవస్థలపై చైనా గురిపెట్టిందని ఆయన మండిపడ్డారు. బీజింగ్ దూకుడును అమెరికా అడ్డుకుంటుందన్నారు. ఇందుకోసం భారత్, ఐరోపా దేశాల మద్దతు కావాలని వెల్లడించారు. అమెరికా ప్రపంచ శాంతిని కోరుకుంటుంటే.. చైనా ఆర్థిక యుద్ధం చేస్తోందని స్కాట్ బెసెంట్ దుయ్యబట్టారు.

# చైనాను అడ్డుకోవడానికి భారత్ మద్దతు కావాలి

**వాషింగ్టన్:** అమెరికా, చైనా మధ్య టారిఫ్‌ల కారణంగా ట్రేడ్ వార్ కొనసాగుతోంది. అరుదైన ఖనిజాలపై చైనా ఆధిపత్యం విషయంలో అమెరికా ఆందోళన వ్యక్తం చేస్తోంది. ఈ నేపథ్యంలో చైనాకు వ్యతిరేకంగా భారత్ మద్దతు ఇవ్వాలని ఆశిస్తున్నట్లు అమెరికా ట్రెజరీ సెక్రటరీ స్కాట్ బెసెంట్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇదే సమయంలో చైనాను టార్గెట్ చేసి.. ప్రపంచ పంపిణీ వ్యవస్థలపై చైనా గురిపెట్టిందని ఆరోపణలు గుప్పించారు. అమెరికా ట్రెజరీ సెక్రటరీ స్కాట్ బెసెంట్ తాజాగా ఫాక్స్ న్యూస్ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ..'అమెరికా ప్రపంచ శాంతి, ఆర్థిక స్థిరత్వం కోసం కృషి చేస్తోంది. ఇదే సమయంలో చైనా ప్రపంచంలో వార్ ఎకానమీకి ఫైనాన్స్ చేస్తోందని ఆరోపించారు. అరుదైన ఖనిజాల ఉత్పత్తి, సరఫరాపై చైనా పెంచుకుంటున్న ఆధిపత్యాన్ని అడ్డుకోవడంలో భారత్, యూరోపియన్ దేశాలు అమెరికాతో కలిసి నడవాలని పిలుపునిచ్చారు. అయితే, ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా ఆధునిక సాంకేతిక పరికరాలు, ఎలక్ట్రిక్ వాహనాలు, రక్షణ సామగ్రి తయారీలో ఈ ఖనిజాలు కీలక పాత్ర పోషిస్తున్నాయి. చైనా ఈ వనరులలో దాదాపు 70% సరఫరాను నియంత్రిస్తుండటంతో, అమెరికా దీనిని వ్యూహాత్మక ముప్పుగా చూస్తోంది. ఇక, అక్టోబర్ 9 నుంచి అరుదైన ఖనిజాల ఎగుమతులకు అనుమతులు తప్పనిసరి చేస్తూ చైనా నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. అయితే.. ఆయన మాటల్లో స్పష్టంగా చైనాపై వ్యతిరేక ధోరణి కనిపించింది. అమెరికా, చైనా మధ్య వాణిజ్య వివాదాలు, సాంకేతిక పరమైన పోటీ, దక్షిణ చైనా సముద్రం వివాదం వంటి అంశాలు ఇప్పటికే ఉద్రిక్తతలను పెంచాయి. ఇప్పుడు అరుదైన ఖనిజాల విషయం కూడా ఆ వివాదానికి కేంద్ర బిందువుగా మారాయి. అమెరికా ఈ వనరుల సరఫరాను చైనా నుండి స్వతంత్రంగా మార్చుకునే ప్రయత్నంలో ఉంది. భారత్ ఈ రంగంలో విస్తారమైన వనరులు కలిగి ఉండటంతో, అమెరికా వ్యూహాత్మకంగా భారత్ వైపు మొగ్గు చూపుతోంది. మరోవైపు, అమెరికా ఇటీవల భారత్‌పై కొన్ని ఉత్పత్తులపై టారిఫ్‌లు విధించడం, వాణిజ్య పరమైన అడ్డంకులు సృష్టించడం విమర్శలకు దారితీసింది. టారిఫ్‌లతో భారత్ ఆర్థిక ప్రయోజనాలను దెబ్బతీస్తూనే, చైనాపై పోరులో మద్దతు కోరడం విరుద్ధ ధోరణిగా నిపుణులు అభివర్ణిస్తున్నారు. అయినప్పటికీ, ఖనిజాల రంగంలో భారత్ భాగస్వామ్యం అమెరికాకు వ్యూహాత్మకంగా అవసరమని విశ్లేషకులు భావిస్తున్నారు.



# ఛత్తీస్‌గఢ్‌లో 27 మంది మావోయిస్టుల లొంగుబాటు

**చర్ల:** ఛత్తీస్‌గఢ్‌లో భద్రతా దళాల నిరంతర ఆపరేషన్‌తో మావోయిస్టులు పెద్దఎత్తున లొంగిపోతున్నారు. సుక్మా జిల్లాలో బుధవారం ఎస్పీ కిరణ్ చవాన్ ఎదుట 27 మంది మావోయిస్టులు లొంగిపోయారు. వీరిలో పది మంది మహిళలు ఉన్నారు. లొంగిపోయిన వారిపై మొత్తం రూ.50 లక్షల రివార్డు ఉన్నట్లు ఎస్పీ తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో మావోయిస్టులు అడవి బాట వీడి జనజీవన స్రవంతిలోకి రావాలని సూచించారు.

**బస్తర్‌లో...!**

మావోయిస్టు కంచుకోట బస్తర్‌లో సైతం గడ్చిరోలి తరహా భారీ ఎత్తున మావోయిస్టులు లొంగిపోయేందుకు రంగం సిద్ధం చేసుకున్నట్లు తెలుస్తోంది. మావోయిస్టు పార్టీ ఉత్తర బస్తర్ డివిజన్ ఇన్‌ఛార్జి రాజ్ మాన్ సహా పలువురు లొంగిపోనున్నట్లు సమాచారం. బస్తర్ ఐజీ సుందర్ రాజ్, కాంకేర్ ఎస్పీ ఇంద్ర కళ్యాణ్ ఈ మేరకు మావోయిస్టులతో చర్చలు జరుపుతున్నారు.



## 2040లో చందమామపైకి భారత వ్యోమగామి

భారత అంతరిక్ష రంగ అభివృద్ధి కోసం అనేక ప్రతిష్టాత్మక ప్రాజెక్టులు చేపట్టినట్లు ఇస్రో చీఫ్ వీ నారాయణన్ తెలిపారు. వాటిలో 80 వేల కేజీలను మోసుకెళ్లే రాకెట్ల తయారీ, 2026లో వ్యోమమిత్ర అనే రోబోను అంతరిక్షంలోకి పంపడం, 2035 నాటికి జాతీయ అంతరిక్ష కేంద్రం, చంద్రుడిపై అధ్యయనం కోసం వీనస్ ఆర్బిటర్ మిషన్ తయారీ వంటి లక్ష్యాలను ఏర్పరుచుకున్నట్లు వెల్లడించారు. అంతరిక్ష మిషన్లలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రోబోటిక్స్ బిగ్ డేటా వంటివాటిని ఉపయోగించడానికి చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. 2040లో వికసిత భారత్ దూతగా భారతీయ వ్యోమగామి చందమామపై అడుగుపెట్టనున్నాడని నారాయణ్ తెలిపారు. 2027లో చేపట్టబోయే మానవసహిత అంతరిక్షయాత్ర మిషన్ ట్రాక్‌లో ఉందని వెల్లడించారు. 2040 నాటికి తొలి మానవసహిత చంద్రయానం చేపట్టాలని ప్రధాని దిశానిర్దేశం చేశారని.. అందుకు అనుగుణంగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్ మారేందుకు అంతరిక్ష కార్యక్రమంలో ఈ యాత్ర కీలకపాత్ర పోషిస్తుందని చెప్పారు. చంద్రుడి ఉపరితల నమూనాలను భూమికి తీసుకొచ్చేందుకు 2027లో ప్రతిష్ఠాత్మక చంద్రయాన్-4 ప్రయోగాన్ని చేపట్టనున్నట్లు ఇస్రో చీఫ్ తెలిపారు. కొన్నేళ్ల క్రితం అంతరిక్షరంగంలో రెండు లేక మూడు స్టార్టప్‌లు మాత్రమే ఉండేవని, ప్రస్తుతం ఉపగ్రహ తయారీ, ప్రయోగ సేవలు, అంతరిక్ష ఆధారిత డేటా విశ్లేషణలపై అధ్యయం కోసం 300 కంటే ఎక్కువ స్టార్టప్‌లు పనిచేస్తున్నాయని ఇస్రో చీఫ్ అన్నారు.

## ప్రాణాంతక ఇంజెక్షనా? ఉరిశిక్షా?



దిల్లీ: దేశంలో మరణశిక్ష పడిన ఖైదీలకు ప్రస్తుతం అనుసరిస్తున్న ఉరితీత విధానాన్ని తొలగించాలని కోరుతూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఈ పిటిషన్‌పై బుధవారం అత్యున్నత న్యాయస్థానం విచారణ జరిపింది. అయితే మరణశిక్ష అమలు విధానాన్ని మార్చే ఉద్దేశం లేదని కేంద్ర ప్రభుత్వం కోర్టుకు తెలిపింది. దీనికి ధర్మాసనం అసంతృప్తి వ్యక్తం చేసింది. కాలానుగుణంగా మార్పులను తీసుకొచ్చేందుకు కేంద్రం సిద్ధంగా లేకపోవడమే ఇక్కడ సమస్య అని కోర్టు వ్యాఖ్యానించింది. ఈ పిటిషన్‌ను సీనియర్ న్యాయవాది రిషి మల్హోత్రా దాఖలు చేశారు. కనీసం మరణశిక్ష పడిన ఖైదీకి.. ఉరితీతా? లేదా ప్రాణాంతక ఇంజెక్షనా? అని ఎంచుకునే అవకాశమైనా ఇవ్వాలని పిటిషనర్ కోరారు. "అమెరికాలోని 49 రాష్ట్రాలు మరణశిక్ష అమలులో ప్రాణాంతక ఇంజెక్షన్ విధానాన్ని అనుసరిస్తున్నాయి. దీని వల్ల మరణ సమయంలో శిక్షపడ్డ నేరస్థుడికి తక్కువ వేదన ఉంటుందని ఇప్పటికే పలు అధ్యయనాల్లో తేలింది" అని పిటిషనర్ అన్నారు. దీనిపై ధర్మాసనం స్పందిస్తూ.. పిటిషనర్ ప్రతిపాదనను కేంద్రం దృష్టికి తీసుకెళ్లాలి దాన్ని పరిగణించేలా చూడాలని ప్రభుత్వం తరఫున వాదిస్తున్న న్యాయవాదికి సూచించారు. అయితే, పిటిషనర్ సూచన సాధ్యమయ్యేది కాదని.. దాన్ని ఇప్పటికే తమ కౌంటర్ అఫిడవిట్‌లో పేర్కొన్నట్లు కేంద్రం తరఫు కౌన్సిల్ కోర్టుకు వివరించింది. ఇది విధానపరమైన నిర్ణయమని, దీనిపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సి ఉందని పేర్కొన్నారు. ఇందుకోసం నిపుణుల కమిటీ ఏర్పాటు చేసే అంశాన్ని గతంలో పరిశీలించినట్లు కోర్టుకు తెలిపారు. కేంద్రం సమాధానంపై ధర్మాసనం ఒకింత అసహనం వ్యక్తం చేసింది. "కాలానుగుణంగా ఎన్నో అంశాల్లో మార్పులు వచ్చాయి. కానీ, ప్రభుత్వం మాత్రం ఆ మార్పులను స్వీకరించేందుకు సిద్ధంగా లేదు. అదే ఇక్కడ సమస్యగా మారింది" అని వ్యాఖ్యానించింది. అయితే, ప్రస్తుతానికి దీనిపై తాము ఎలాంటి విధానపరమైన ఆదేశాలు ఇవ్వలేమని పేర్కొంది. అనంతరం ఈ పిటిషన్‌పై తదుపరి విచారణను నవంబరు 11వ తేదీకి వాయిదా వేసింది.

## 57 మంది అభ్యర్థులతో జేడీయూ తొలి జాబితా



**పట్నా:** బీహార్‌లో నవంబర్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. సీట్ల కేటాయింపు విషయంలో నేషనల్ డెమొక్రటిక్ అలయన్స్ (ఎన్‌ఎడీఏ)లో తర్జన భర్జనలు జరుగుతుండగా, ఇదే సమయంలో సీఎం నితీష్ కుమార్‌కు చెందిన జనతాదళ్ యునైటెడ్ (జేడీయూ) బుధవారం 57 మంది అభ్యర్థులతో కూడిన మొదటి జాబితాను విడుదల చేసింది. రాబోయే ఎన్నికల్లో పోటీ చేయబోయే కీలక అభ్యర్థుల్లో సోన్‌బార్సా నుండి రత్నేష్ సదా, మోర్వా నుండి విద్యాసాగర్ నిషాద్, ఎక్మా నుండి ధుమల్ సింగ్, రాజ్‌గిర్ నుండి కౌశల్ కిషోర్ ఉన్నారు. ఈ జాబితాలో పలువురు సీనియర్ నేతలు, సిట్టింగ్ ఎమ్మెల్యేలు కూడా ఉన్నారు. రాష్ట్ర ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న విజయ్ కుమార్ చౌదరి.. సరాయ్ రంజన్ నుంచి పోటీ చేయనున్నారు. ఆలంనగర్ నుంచి నరేంద్ర నారాయణ్ యాదవ్, బీహారీగంజ్ నుంచి నిరంజన్ కుమార్ మెహతా, సింగేశ్వర్ నుండి రమేష్ రిషి దేవ్, మాధేపురా నుండి కవితా సాహా, మహిసి నుండి గండేశ్వర్ షా, కుశేశ్వరస్థాన్ నుంచి అతిరెక్ కుమార్ ఎన్నికల బరిలోకి దిగనున్నారు. ఇతర ప్రముఖ అభ్యర్థుల విషయానికొస్తే అనంత్ కుమార్ సింగ్ (మొకామా), శ్యామ్ రజక్ (ఫుల్వారీ), కౌశల్ కిషోర్ (రాజ్‌గిర్), ధుమల్ సింగ్ (ఎక్మా), మహేశ్వర్ హజారీ (కళ్యాణ్‌పూర్), రత్నేష్ సదా (సోన్‌బర్సా), సంతోష్ కుమార్ నిరాలా (రాజ్‌పూర్), మదన్ సాహ్ని (బహదూర్‌పూర్), శ్రీష్వా సింఘ్‌పూర్‌పూర్), (గ్రైఘాట్) విద్యా సాగర్ సింగ్ నిషాద్.. మోర్వా నుంచి పోటీ చేస్తున్నారు.

## త్వరలో వందేభారత్ 4.0

### కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్

**ఇంటర్నెట్‌డెస్క్:** భారతదేశపు సెమీ-హై-స్పీడ్ రైళ్ల జాబితాలో తర్వాత వర్షన్ రానుంది. వందేభారత్ 4.0ను అభివృద్ధి చేయనున్నట్లు రైల్వేమంత్రి అశ్వినీ వైష్ణవ్ బుధవారం ప్రకటించారు. ఎగుమతి గిరాకీలకు అనుగుణంగా దాని రూపకల్పన ఉంటుందని వెల్లడించారు. రైళ్ల ఆధునిక సాంకేతికత విషయంలో దేశాన్ని గ్లోబల్ సప్లయిర్‌గా మార్చేదిశగా ఇది కీలక అడుగు కానుందని వెల్లడించారు. సీఐఐ ఇంటర్నేషనల్ రైల్ కాన్ఫరెన్స్‌లో కేంద్రమంత్రి మాట్లాడారు. మోదీ ప్రభుత్వం రైల్వేల అభివృద్ధిపై బలంగా దృష్టి సారించిందని వెల్లడించారు. 11 ఏళ్లలో 35,000 కిలోమీటర్ల మేర రైల్వే ట్రాక్‌ల నిర్మాణం జరిగిందని చెప్పారు. జపాన్ బుల్లెట్ రైల్ నెట్‌వర్క్ మాదిరిగానే హైస్పీడ్ ప్యాసింజర్ రైల్ కారిడార్‌ను అభివృద్ధి చేయాలని ప్రభుత్వం యోచిస్తున్నట్లు చెప్పారు. గరిష్ఠంగా గంటకు 350 కి.మీ వేగంతో రైలు ప్రయాణించేలా వాటి డిజైన్ ఉంటుందని తెలిపారు.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-1-12/45/1, P.H.C. Colony, Adilabad - 504001, Telangana. Editor : **SIRIKONDA AUGUSTIN . RNI No.: APTEL/2013/52694.** E-mail: voodayam2007@gmail.com, Cell : 9247698676, 7075458621. Telefax. No. 040-27678676.